www.navatelangana.com సంపుటి : 10 సంచిక : 207 | Published from Rangareddy, Hyderabad, Khammam, Karimnagar | 14 పేజీలు + వెబ్‌లో (సోపతి) వెల : 8.00

అనుదినం... జనస్వరం

ఆదివారం 15-09-2024

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక





విప్లవాంజలి

ఉద్వేగభరితంగా ఏచూరి అంతిమయాత్ర

- దేశ, విదేశీ నేతల ఘన నివాళి
- కడసారి చూపునకు కదిలిన ప్రజలు, పార్టీ శ్రేణులు
- తరలివచ్చిన విద్యార్థి, యువజన మేధోలోకం
- ఎయిమ్స్‌కు భౌతికకాయం అప్పగింత

విశిష్ఠ విప్లవానికో దిక్సూచి సీతారాం ఏచూరి. ఆయనో వర్గ, సైద్ధాంతిక, భావజాల వ్యాప్తి. అందుకే అజాతశత్రువు అంతిమయాత్రలో అందరూ భాగస్వాములయ్యారు. దేశ, అంతర్జాతీయ స్థాయిలో అన్ని పార్టీల నేతలు కమ్యూనిస్టు యోధుడికి అంతిమ వీడ్కోలు పలికారు. వారితో పాటు సీపీఐ(ఎం) శ్రేణులు, విద్యార్థులు, మేధావులు, మహిళలు, వృద్ధులు, సహచరులు, శ్రేయోభిలాషులు, సామాన్యులు, కుటుంబసభ్యులు కన్నీటితో నిండిన కనురెప్పలతో ఏచూరి స్ఫూర్తిని గుర్తుచేసుకొని, లాల్‌సలాం కామ్రేడ్ అంటూ కంఠాలతో గళమెత్తి, కన్నీళ్లను గొంతులోకి జార్చేశారు. నీ ఆశయాలు మాకెప్పుడూ మార్గదర్శకాలే అంటూ అంతిమయాత్రలో భాగస్వాములు అయ్యారు. కనుచూపు మేరలో అంతా జన ప్రభంజనమే. అక్కడకు వచ్చినవారు సీతారాంతో తమకున్న అనుభవాలను జ్ఞాపకాలుగా నెమరేసుకుంటూ భావోద్వేగాలకు గురయ్యారు. కామ్రేడ్...మీరు భౌతికంగా లేకున్నా, మీ విప్లవ మార్గాన్ని మేం కొనసాగిస్తామంటూ జేఎన్‌యూ విద్యార్థులు నినదించారు. నిద్రిస్తున్నట్టే...చిరునవ్వు చెరగకుండా కనురెప్పలు మూసి, మార్క్స్, లెనిన్ సిద్ధాంతాలను నెమరేసుకుంటున్నట్టే ప్రశాంతంగా ఉన్న ఆయన భౌతికదేహాన్ని ఢిల్లీ ఎయిమ్స్ అనాటమీ విభాగానికి అప్పగించేసి, సైన్స్ అనే అంతిమ గమ్యాన్ని ఆశ్రయించారు. మీరే మాకు స్ఫూర్తి కామ్రేడ్.. లాల్‌సలాం అంటూ పార్టీ శ్రేణులు నివాళ్లు అర్పించాయి.

వివరాలు 12లో



ఏచూరికి సీపీఐ(ఎం) అగ్రనేతల అరుణాంజలి

విప్లవోద్యమం అజరామరం. లౌకిక, సామ్యవాదమే అంతిమ లక్ష్యం. దానికోసం తుదివరకు పోరాడటమే ముందున్న మార్గం

\- సీతారాం ఏచూరి



ఏచూరికి నివాళి అర్పిస్తున్న సోనియా గాంధీ



సెల్యూట్ చేస్తున్న సీపీఐ(ఎం) తెలంగాణ నేతలు



అంజలి ఘటిస్తున్న సీపీఐ కార్యదర్శి డి.రాజా



Happy Engineers Day

MAHATMA GANDHI INSTITUTE OF TECHNOLOGY (Autonomous)

Kokapet(Village), Gandipet, Hyderabad, Telangana – 500075. www.mgit.ac.in

UGC Autonomous | Affiliated to | AICTE approved | Accredited by NAAC A++ NBA

MOTIVATE INNOVATE EMPOWER 27 YEARS

About MGIT: Mahatma Gandhi Institute of Technology (MGIT) was established by the Chaitanya Bharathi Educational Society (CBES) in a serene and tranquil atmosphere at Gandipet, Hyderabad and has grown rapidly since its inception in 1997. Mahatma Gandhi Institute of Technology is one of the premier Engineering Colleges in the self-financing category in the state of Telangana. MGIT is affiliated to Jawaharlal Nehru Technological University, Hyderabad.

Accreditations/ Highlights/ Pride of Honour:

- Accredited by NAAC with 'A++' Grade in second cycle with a CGPA of 3.59 for a period of five years with effect from 23.11.2023.
- Eight UG Programs are accredited by National Board of Accreditation, New Delhi for Three Years w.e.f. A.Y. 2022-23 to 2024-25.
- 11 UG Courses and 5 PG Courses are Approved by AICTE, New Delhi. 3 UG Courses and 3 PG Courses for working professionals are Approved by AICTE, New Delhi.
- Six UG Programs are accredited by NBA, New Delhi during the years 2009, 2014, 2018 and 2022.
- Recognized by University Grants Commission u/s 2(f) & 12(B).
- UGC Conferred Autonomous Status to the Institute w.e.f A.Y. 2021-22 for 10 Years.
- Mr. Shashi Kant Upadyaya, B.Tech III year (Information Technology) selected for Republic Day Parade, Prime Minister's Rally Contingent on the occasion of Republic Day-2020 in New Delhi.
- Mr. T. Lokesh Kumar, B.Tech. I year (CSE) represented Andhra Pradesh and Telangana Directorate in The Republic Day Parade Prime Minister s Rally Contingent and related events of National Cadet Corps on the occasion of Republic Day - 2019 in New Delhi.
- Alumna Lieutnant Aishwarya Boddapati felicitated by Prime Minister Shri Narendra Modi for successfully completing an adventurous sailing expedition in a boat named INSV.
- Institute regularly organizes professional events of IE(I), ISTE, CSI, IEEE and SAE and ASME.
- Alumni of MME have taken part in the success of Nation s Pride Project "Chandrayan-3".
- MGIT has collaboration with SATHI Project initiated by IIT, Hyderabad.

Courses Offered - Undergraduate (UG):

1. Mechatronics
2. Information Technology
3. Electrical and Electronics Engineering
4. Civil Engineering
5. Computer Science and Business System
6. Computer Science and Engineering (Artificial Intelligence & Machine Learning)
7. Metallurgical and Materials Engineering
8. Electronics and Communication Engineering
9. Mechanical Engineering
10. Computer Science and Engineering
11. Computer Science and Engineering (Data Science)

Courses Offered - Postgraduate (PG):

1. Mechatronics
2. Digital Electronics and Communication Engineering
3. Power Electronics and Electrical Drives
4. Computer Aided Structural Engineering
5. Artificial Intelligence

www.mgit.ac.in

సాఫ్ట్‌వేర్ కంపెనీతో ఉద్యోగావకాశాలు

- ఐటీ పరిశ్రమల శాఖమంత్రి శ్రీధర్ బాబు
- సెంటిలియన్ నెట్‌వర్క్ పీవీటీ సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రారంభం



నవతెలంగాణ-మంథని

మంథనిలో ఏర్పాటు చేసిన సాఫ్ట్‌వేర్ కంపెనీతో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో గోదావరిఖని రోడ్డున గల గిట్లస్ హబ్ వద్ద హైదరాబాద్‌కు చెందిన సెంటిలియన్ నెట్‌వర్క్ ప్రయివేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాఫ్ట్‌వేర్ నూతన బ్రాంచ్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంథని మారుమూల ప్రాంతంలో సాఫ్ట్‌వేర్ కంపెనీ స్థాపించడం చాలా సంతోషకరమన్నారు. రానున్న రోజుల్లో మంథని ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలు, కంపెనీలు వస్తాయని చెప్పారు. ఈ ప్రాంతం అభివృద్ధి పథంలో ముందుకెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో చుంది వెంకట్, డైరెక్టర్ రాధా కిషోర్, సిద్ధార్థ, వైస్ ప్రెసిడెంట్ సుధాకర్, హరిలు పాల్గొన్నారు.

వ్యవసాయ సలహాదారుగా పోచారం బాధ్యతలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారుగా మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టారు. శనివారం హైదరాబాద్, నాంపల్లి పబ్లిక్‌గార్డెన్ ఉద్యానవన కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయదారులు దేశానికి అన్నం పెట్టేవారనీ, ఆయన్ను సరిగ్గా చూసుకుంటే దేశ ప్రగతి సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. దేశానికి, రాష్ట్రానికి రైతే వెన్నుముక...అలాంటి రైతు కష్టాలను తీర్చేలా ప్రభుత్వం, అధికారులు కృషి చేయాలని కోరారు. ఆర్థిక పరిస్థితులు సరిగ్గా లేకపోయినా రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ, రైతు భరోసా పథకాలు, ప్రాజెక్టుల పూర్తి వంటి వాటికి సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రిగా పని చేసిన అనుభవంతో సలహాలు ఇస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

చిన్నారులపై వీధి కుక్కల దాడి

- ఇద్దరికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-మంథని

పెద్దపల్లి జిల్లా మంథని మండలం స్వర్ణపల్లి గ్రామంలో ఇద్దరు చిన్నారులపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. శనివారం ఉదయం ఇంటి ముందు ఆడుకుంటున్న చిన్నారులు నల్లబోతుల మానసశ్రీ(5) కోరవేన వేదన్స్(3)పై కుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి. దాంతో తీవ్రంగా గాయపడిన వారిని మంథని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వెంకటపూర్‌లోనూ ఓ చిన్నారి, యువకుడిపై వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచాయి.

ప్రజా గాయకుడు సన్యాసిరావు కన్నుమూత

- భౌతికకాయాన్ని పరిశోధనల నిమిత్తం కేజీహెచ్‌కు అప్పగింత



విశాఖపట్నం: ప్రజా గాయకుడు, కవి, రచయిత, ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు గంగిరెడ్డి సన్యాసిరావు (74) శనివారం కన్నుమూశారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గాజువాకలోని తన చిన్న కుమారుడు సుందరయ్య ఇంటి వద్ద మరణించారు. 1949లో మల్కాపురంలో సన్యాసిరావు జన్మించారు. విశాఖలో డిప్లొమో పూర్తి చేశారు. బిహెచ్‌పివిలో ఉద్యోగం చేస్తూనే నిరంతరం ప్రజా ఉద్యమాలకు తన పాటల ద్వారా ఉత్సాహాన్ని, ఊపునిచ్చేవారు. తనకు కంటి చూపులేదని ఎన్నడూ తన వృత్తికి, ఉద్యమాలకు దూరం కాలేదు. మల్కాపురం మెయిన్ రోడ్డులో ఆయన నివాసం ఉండేది. ప్రతిరోజూ ఉదయం తన ఇంటికి ఎవరైనా వస్తే 'ప్రజాశక్తి' దినపత్రిక ఇచ్చి చదివించుకునేవారు. పార్టీ ఇచ్చిన పిలుపుల్లో తన కంజర పట్టుకొని ముందుండేవారు. ఆయన గాయకుడేగాక రచయిత కూడా. ప్రభుత్వాలు ప్రజలపై భారాలు మోపుతే వాటిని పాట, నాటిక రూపంలో మలిచి ప్రజలను చైతన్యం చేయడంలో ఆయనకు ఆయనే సాటి. రెండు వేల వరకూ పాటలు రాసి పాడారు. ఆయన మరణానంతరం భౌతికకాయాన్ని ప్రజలకు ఉపయోగపడేలా వైద్య విద్యార్థుల పరిశోధనకు అందజేయాలన్న కోరిక మేరకు వారి కుటుంబ సభ్యులైన ఆయన భార్య నాగేంద్ర రాజ్యలక్ష్మి, కుమారుడు స్టాలిన్, సుందరయ్య, కుమార్తె చైతన్య అల్లుడు కృష్ణలు జ్యోతిబసు దేహదాన ప్రోత్సాహక సంస్థ ద్వారా విశాఖ కెజిహెచ్‌లోని అనాటమీ డిపార్టుమెంటుకు అప్పగించారు.

పార్టీకి తీరనిలోటు : లోకనాథం

సన్యాసిరావు మృతి సీపీఐ(ఎ)ంకు, ప్రజానాట్యమండలికి తీరనిలోటని సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం అన్నారు. సన్యాసిరావు సంతాప సభ గాజువాకలోని ఆయన కుమారుని ఇంటి వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ విశాఖలో సీపీఐ(ఎం), పిఎన్ఎం కార్యక్రమాలు, ఉద్యమాలు ఎక్కడ జరిగినా అక్కడ కచ్చితంగా సన్యాసిరావు ఉండేవారన్నారు. సన్యాసిరావుకు నివాళ్లర్పించిన వారిలో పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కెఎం.శ్రీనివాసరావు, డాక్టర్ బి.గంగారావు, గాజువాక, స్టీల్ జోన్ కార్యదర్శులు ఎం.రాంబాబు, శ్రీనివాసరాజు, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఎం.చంటి తదితరులు ఉన్నారు.

పౌర హక్కుల సంఘం నేతల అరెస్ట్

- ఎన్‌కౌంటర్‌పై నిజనిర్ధారణకు వెళ్తుండగా..
- వేర్వేరు చోట్ల అదుపులోకి తీసుకున్న పోలీసులు



నవతెలంగాణ-అశ్వాపురం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలో ఈ నెల 5వ తేదీన జరిగిన ఎన్‌కౌంటర్‌పై నిజ నిర్ధారణకు వెళ్తున్న పౌర హక్కుల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ లక్ష్మణ్, కార్యదర్శి నారాయణతో పాటు మరో 14 మందిని శనివారం ఉదయం మణుగూరు, అశ్వాపురం పోలీసులు వేర్వేరు చోట్ల అరెస్టు చేశారు. మణుగూరు బస్టాండ్, రైల్వే స్టేషన్‌తోపాటు అశ్వాపురంలో అదుపులోకి తీసుకున్న వారిని అశ్వాపురం పీఎస్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌కు గేట్లు వేసి భారీ భద్రతా ఏర్పాటు చేశారు. మీడియాతో పాటు ఎవరికీ లోపలికి అనుమతి నిరాకరించారు. ఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం నేతలు మాట్లాడుతూ.. పౌర హక్కుల సంఘం నేతలను అరెస్టు చేసి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం దారణమన్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వమని చెప్పిన ప్రభుత్వం.. ఎన్‌కౌంటర్ వాస్తవాలు తెలుసుకునేందుకు వెళ్తుంటే తమను అక్రమంగా నిర్బంధించడం దారుణమని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవి అన్నారు. అయితే, పౌర హక్కుల సంఘం నేతలను విచారించిన అనంతరం ప్రయివేట్ బస్సులో మరో ప్రాంతానికి తరలించారు. వారిని ఎక్కడికి తరలించారు అనే విషయాన్ని పోలీసులు గోప్యంగా ఉంచారు.

లక్ష్మీదేవమ్మ మరణం ఉద్యమాలకు తీరని లోటు

ఆమె ఆశయాల అమలు కోసం ఉద్యమిద్దాం

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి
- సీపీఐ(ఎం) మహబూబ్‌నగర్ కార్యాలయంలో సంతాప సభ
- భౌతికకాయంపై పుష్పగుచ్ఛాలుంచి నివాళులర్పించిన నేతలు
- కుటుంబ సభ్యుల సమక్షంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అప్పగింత



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

లక్ష్మీదేవమ్మ మరణం మహిళా ఉద్యమాలతో పాటు కమ్యూనిస్టు పార్టీకి, ఆమె కుటుంబానికి తీరని లోటని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. ఐద్వా సీనియర్ నాయకురాలు లక్ష్మీదేవమ్మ శుక్రవారం హైదరాబాద్‌లో సొంతింట్లో కన్నుమూసిన విషయం విదితమే. శనివారం సీపీఐ(ఎం) నాయకులు, ప్రజాసంఘాల నేతలు నివాళి అర్పించిన అనంతరం.. మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి భౌతికకాయాన్ని మహబూబ్‌నగర్‌కు తీసుకొచ్చారు. 2టౌన్ నుంచి సీపీఐ(ఎం) కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రజల సందర్శనార్థం భౌతికకాయాన్ని పార్టీ కార్యాలయంలో కొద్దిసేపు ఉంచారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, ప్రజాసంఘాల నేతలు, ఇతర పార్టీల నాయకులు, ఎమ్మెల్యే నివాళులర్పించారు. అక్కడే సంతాప సభ నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఐదు గంటలకు లక్ష్మీదేవమ్మ భౌతికకాయాన్ని కుమారులు అర్జున్, డాక్టర్ ఉదయ్‌కుమార్, కుటుంబీకుల సమక్షంలో మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అప్పగించారు.

సంతాప సభలో మల్లు లక్ష్మి మాట్లాడుతూ.. ఆమె ఒక కమ్యూనిస్టు కార్యకర్తగా, మహిళా ఉద్యమ నాయకురాలిగా, ఒక మంచి కుటుంబాన్ని తయారు చేయడంలో ఆమె పాత్ర పోషించారన్నారు. జిల్లా నుంచి పట్టణం వచ్చిన తర్వాత.. పట్టణ ప్రజల బతుకుల గురించి ఆలోచన చేసేవారని చెప్పారు. తాను మల్లు స్వరాజ్యం, లక్ష్మీదేవమ్మతో కలిసి మాట్లాడిన సందర్భాల్లో అనేక విషయాలు తెలుసుకునేదాన్నని గుర్తు చేసుకున్నారు. మహిళా ఉద్యమాలు నడుపుతూనే పాలమూరులో 16 అంబలి కేంద్రాలు నిర్వహించారని అన్నారు. ఆమె మహిళా దళాలు ఏర్పాటు చేసి అంబలి కేంద్రాలకు సహకరించారని చెప్పారు. మహిళలకు ఆస్తిలో వాటా, తక్కువ వేతనాలపై పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఎన్నో జంటలకు కౌన్సెలింగ్ ఇచ్చి వారిని ఒక్కటి చేసిన ఘటనలున్నాయన్నారు. మహిళలపై దాడులు, లైంగికదాడులు జరిగిన సందర్భాల్లో చేపట్టిన పోరాటాల్లో ఆమె ముందు వరుసలో ఉండేవారన్నారు. సమాజంలో మహిళలు, పేదలు, కార్మికులు, విద్యార్థులు, ఉద్యోగుల హక్కుల కోసం పోరాటాలు చేయడమే ఆమెకు మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు.

కార్యక్రమంలో ప్రజాశక్తి దినపత్రిక బోర్డు సభ్యులు గడ్డెన్న, ఏపీ ఐద్వా నాయకురాలు సుధ, యూటీఎఫ్ నాయకులు మోత్కూరి నరహరి, కృష్ణమూర్తి, స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనారిటీ కార్పొరేషన్ చైర్మెన్ ఉబేదుల్లా కొత్వాల్, కాంగ్రెస్ నాయకులు ఎంపీ వెంకటేష్, పుట్ట అంజనేయులు, నాగిరెడ్డి, ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణజ్యోతి, ఉపాధ్యక్షులు ఆశాలత, సీపీఐ(ఎం) ఉమ్మడి జిల్లా కార్యదర్శులు ఏ.రాములు, పర్వతాలు, వెంకట్రామారెడ్డి, నాయకులు రిజ్వాన్, విశాలక్ష్మి, రామ్‌దాస్, పుట్ట ఆంజనేయులు, కిల్లె గోపాల్, కురుమూర్తి, ఆర్.రామ్‌రెడ్డి, ఆర్.శ్రీనివాసులు, కందికొండ గీత, నాగిరెడ్డి, గోపాల్, కందికొండ మోహన్, చంద్రకాంత్, రాజకుమార్, వెంకటస్వామి, భరత్, ప్రశాంత్, ఎం.ఆంజనేయులు ప్రముఖ అడ్వకేట్ పి.బేక్యం జనార్ధన్, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సంజీవ్ ముదిరాజ్, సీపీఐ నాయకులు విల్సన్, ప్రముఖ విద్యావేత్త లక్ష్మణ్‌గౌడ్ తదితరులు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.



వృత్తికి వన్నె తెచ్చేలా ఇంజినీర్లు పనిచేయాలి

సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధం

- నాణ్యత విషయంలో కాంట్రాక్టర్లతో కఠినంగా వ్యవహరించండి
- పంచాయతీరాజ్ డిప్లమా ఇంజినీర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో మంత్రి సీతక్క



నవతెలంగాణ- పెద్దఅంబర్‌పేట్

దేశ ప్రగతిలో ఇంజినీర్ల పాత్ర చాలా గొప్పదని, వారి వృత్తికి వన్నె తెచ్చేలా పని చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ సీతక్క(ధనసరి అనసూయ) అన్నారు. ఆనకట్టలు, రహదారులు, వంతెనలు నిర్మించి దేశ ప్రగతిని పరుగులు పెట్టించారని తెలిపారు. ఇంజినీర్లకు వాహన సదుపాయం, పెండింగ్‌లో ఉన్న డీఏ పీఆర్సీ, పదోన్నతులు వంటి అంశాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పకుండా పరిష్కరిస్తుందని తెలిపారు. రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్‌పేట్‌లో శనివారం జరిగిన పంచాయతీరాజ్ డిప్లమా ఇంజినీర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో మంత్రి ప్రసంగించారు. దేశ మొట్టమొదటి సివిల్ ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్ఫూర్తిగా ఇంజినీర్లు పనిచేయాలని సూచించారు. దేశ అభివృద్ధిలో ఇంజినీర్లు పోషించిన పాత్రను వివరించారు. ఎన్నో ఆనకట్టలకు కూలీలతోపాటు ఇంజినీర్లు కూడా రాళ్లెత్తారని, వారి కృషి ఫలితంగానే ఆహార సంక్షోభం వంటి ఎన్నో సంక్షోభాలను దేశం అధిగమించగలిగిందని చెప్పారు. మరీ ముఖ్యంగా సివిల్ ఇంజినీర్లు లేకపోతే దేశంలో ఈ అభివృద్ధి జరిగేది కాదన్నారు. నాణ్యత ప్రమాణాలను పెంచేలా ఇంజినీర్లు పనిచేయాలని సూచించారు. ఒకప్పుడు 20 ఏండ్లపాటు భద్రంగా ఉండే సిసి రోడ్లు, ఇప్పుడు చిన్నపాటి వర్షానికే దెబ్బ తినటం ఆందోళనకరమన్నారు. రోడ్ల నిర్మాణం, నిర్వహణలో సివిల్ ఇంజినీర్లు కాంట్రాక్టర్లతో కఠినంగా వ్యవహరించాలని కోరారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని చెప్పారు. వర్షాలు, వరదల నేపథ్యంలో దెబ్బతిన్న రహదారులను మెరుగుపరిచే విషయంలో ఇంజినీర్లంతా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. అవసరం అయితే అధిక సమయాన్ని కేటాయించేందుకు కూడా సిద్ధపడాలని సూచించారు. ప్రతి గ్రామానికీ రోడ్డు కనెక్టివిటీ ఉండాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్ని గ్రామాల్లో రహదారి, రవాణా సదుపాయాలను మెరుగుపరిచే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. వృత్తికి వన్నె తెచ్చేవారినే చరిత్ర గుర్తు పెట్టుకుంటుందని, అందుకే మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని ఇంజినీర్స్ డేగా సెలబ్రేట్ చేసుకుంటున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఈఎన్సీ కనక రత్నం, ఇతర ఉన్నతాధికారులు, పంచాయతీ శాఖ ఇంజినీర్లు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ట్రాలీల దొంగలు అరెస్ట్

- నలుగురు నిందితుల రిమాండ్
- 19 ట్రాలీలు, బైక్, స్వరాజ్ ఇంజిన్ స్వాధీనం : వివరాలు వెల్లడించిన ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్



నవతెలంగాణ-సూర్యాపేట

గ్రామాల్లో పొలాల వద్ద, రోడ్ల పక్కన రైతులు పెట్టిన ట్రాక్టర్ల ట్రాలీలను చోరీ చేస్తున్న నలుగురిని అరెస్టు చేసినట్టు ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ మీడియాకు వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి.. నల్లగొండ జిల్లాకు చెందిన సంపంగి మహేశ్, సంపంగి సత్యం, ఒర్సు వెంకన్న, అలకుంట్ల మహేశ్ కలిసి.. గ్రామాల్లో పొలాల వద్ద, రోడ్ల పక్కన రైతులు పెట్టిన ట్రాక్టర్ ట్రక్కులను గుర్తించి దొంగిలిస్తున్నారు. వాటిని తక్కువ ధరకు ఇతర రైతులకు అమ్ముతున్నారు. ఈ క్రమంలో వీరు పల్సర్ బైక్‌పై ఇద్దరు, స్వరాజ్ ట్రాక్టర్ ఇంజిన్‌పై ఇద్దరు కుంటపల్లి వైపు నుంచి మద్దిరాల వస్తుండగా మద్దిరాల ఎస్ఐ తన సిబ్బందితో కలిసి నలుగుర్ని అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో వారు ట్రాక్టర్ ట్రాలీలను చోరీ చేస్తున్నట్టు తేలింది. 2023 అక్టోబర్‌లో పోలుమళ్ల గ్రామం నుంచి చిల్పకుంట్ల గ్రామానికి వెళ్లే మార్గంలో పొలాల్లో ఉంచిన 2 ట్రాక్టర్ ట్రాలీలను చోరీ చేశారు. దీనిపై పోలుమళ్ల గ్రామానికి చెందిన ఎల్లు జగన్, రామారెడ్డి గతంలో మద్దిరాల పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. నిందితులు మునగాల, పెన్‌పహాడ్, మిర్యాలగూడ రూరల్, నాగారం, మద్దిరాల, గుర్రంపోడు, నూతనకల్, మోతె, గరిడేపల్లి, శాలిగౌరారం, సూర్యాపేట రూరల్, కేతెపల్లి పరిధిలో మొత్తం 19 ట్రాక్టర్ల ట్రాలీలు చోరీ చేశారు. 19 ట్రాక్టర్ ట్రాలీలు, ఒక ఇంజిన్, బైక్‌ను స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్‌కు తరలించారు. వీటి విలువ రూ.20లక్షలకుపైగా ఉంటుంది. వీటిని నల్లగొండ జిల్లా హాలియా మండలం మారేపల్లి గ్రామంలో నిందితుడు సంపంగి మహేష్ ఇంటి వద్ద స్వాధీనం చేసుకున్నారు. సూర్యాపేట జిల్లాలో 11 దొంగతనాలు, నల్లగొండ జిల్లాలో 7 దొంగతనాలకు పాల్పడ్డారు. ఈ 18 కేసులు కాకుండా నిందితులు సంపంగి మహేశ్, సంపంగి సత్యం, ఒర్సు వెంకన్న గతంలో 12 కేసుల్లో నేర చరిత్ర కలిగి ఉన్నారు.

మహేష్, వెంకన్నను రాచకొండ కమిషనరేట్ ఆదిభట్ల పోలీసు స్టేషన్ వారు ట్రాక్టర్ ట్రాలీ కేసులో జైలుకు పంపారు. కేసు ఛేదించడంలో కృషి చేసిన సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శివ కుమార్, తుంగతుర్తి సీఐ శ్రీను, సీసీఎస్ ఎస్ఐ శ్రీకాంత్, మద్దిరాల ఎస్ఐ వీరన్న, పర్యవేక్షణ చేసిన డీఎస్పీ రవి, సీసీఎస్ సిబ్బంది వెంకన్న, శ్రీనివాస్, గురు స్వామి, మల్లేష్, ఆనంద్, శివ, సతీష్, ప్రభాకర్‌ను ఎస్పీ అభినందించి రివార్డు అందజేశారు. ఈ సమావేశంలో ఏఆర్ అదనపు ఎస్పీ జానార్ధన్ రెడ్డి, సూర్యాపేట డీఎస్పీ రవి, తుంగతుర్తి సీఐ శ్రీను, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శివ కుమార్, ఎస్ఐలు శ్రీకాంత్, వీరన్న, సీసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

అక్టోబర్ 2న ఏఐడీఈఎఫ్ ప్రతిజ్ఞ

- సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 2న గాంధీ విగ్రహం ముందు ప్రతిజ్ఞ చేయాలని ఆల్ ఇండియా డిఫెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ఎన్ పాథక్, సి.శ్రీకుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. "ఉద్యోగుల మూలవేతనం, డీఏల నుంచి ప్రతి నెలా కట్‌చేసిన 10 శాతానికి, మరో 10 శాతం కలిపి ప్రభుత్వం బ్యాంకులో జమ చేస్తుంది. రిటైర్ అయిన తర్వాత ఈ మొత్తం నుంచి 60 శాతం ఉద్యోగికి చెల్లిస్తారు. మిగతా 40 శాతం సొమ్మును స్టాక్ మార్కెట్‌లో కొనసాగిస్తూ లాభనష్టాలతో కలిపి ఎంతోకొంత పెన్షన్ రూపంలో చెల్లిస్తారు. షేర్లు నష్టాల్లో కొనసాగితే పెన్షన్ మొత్తం మైనస్‌లోకి పోతుంది. స్టాక్ మార్కెట్ ఒడిదొడుకులు, షేర్ల పెట్టుబడుల్లో ఉద్యోగులకు ఎలాంటి హక్కులు లేకపోవడంతో రిటైర్ అయిన ఉద్యోగులు తీవ్రంగా నష్ట పోతున్నారు" అని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం అనుసరిస్తున్న ఈ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గాంధీ జయంతి రోజు చేస్తున్న కార్యక్రమానికి ఉద్యోగులందరూ హాజరు కావాలని కోరారు.

వరద నష్టాన్ని పూడ్చేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు

- 773 చెరువులు, కాలువలకు గండ్లు
- కాలువలు, చెరువుల పునరుద్ధరణకు నిధుల మంజూరు
- తాత్కాలిక మరమ్మతులకు రూ.75 కోట్లు, శాశ్వత చర్యలకు రూ.483 కోట్లు ఇవ్వండి
- కేంద్ర ప్రభుత్వానికి నీటిపారుదల శాఖ నివేదిక
- నేడు హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో పర్యటించనున్న మంత్రి ఉత్తమ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వరద నష్టాన్ని పూడ్చేందుకు నీటిపారుదల శాఖ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టేందుకు సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా 773 చెరువులు, కాలువలకు గండ్లు పడ్డాయని నిర్ధారణకు వచ్చింది. వాటి పునరుద్ధరణకు నిధులను మంజూరు చేయాలని నిర్ణయించింది. అందుకోసం కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని కోరుతూ నివేదికను తయారు చేసింది. తాత్కాలిక మరమ్మతులకు రూ.75 కోట్లు, శాశ్వత చర్యలకు రూ.483 కోట్లు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు నీటిపారుదల శాఖ శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా దెబ్బతిన్న కాలువలు, చెరువులు, పంప్‌హౌజ్‌లతోపాటు చెక్‌డ్యామ్‌ల మరమ్మతులకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టనున్నట్టు తెలిపింది. ఖరీఫ్ పంటలను కాపాడటంతోపాటు నీటి సరఫరా పునరుద్ధరణ లక్ష్యంగా చర్యలు చేపట్టాలని భావిస్తున్నట్టు పేర్కొంది. భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ఆదివారం హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్వయంగా పర్యటించి పునరుద్ధరణ పనులను పరిశీలిస్తారని తెలిపింది. రాష్ట్రంలో గతనెల 31 నుంచి ఈనెల మొదటి వారం వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలతో ఏర్పడిన విపత్తు నుంచి బయట పడేందుకు నీటిపారుదల శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొంది. పాలేరు రిజర్వాయర్ బ్యాక్ వాటర్‌తోనే సాగర్ ఎడమ కాలువకు గండ్లు పడ్డాయని నిర్ధారణకు వచ్చినట్టు తెలిపింది. దానికి కొనసాగింపుగానే కోదాడ నియోజకవర్గ పరిధిలోని నడిగూడెం మండలం కాగితం రామచంద్రాపురం వద్ద సాగర్ ఎడమ కాలువకు గండి పడడటంతో, ఆ ప్రభావం అటు కోదాడ ఇటు హుజూర్‌నగర్ నియోజకవర్గాలపై పడిందని వివరిం చింది. రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు సంభవిస్తాయంటూ వాతావరణ శాఖ హెచ్చరికలతో అప్రమత్తమైన నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎప్పటికప్పుడు ఇటు అధికార యంత్రాంగంతోపాటు అటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమీక్షిస్తూ పరిస్థితులను వివరించారని తెలిపింది.

EDUCATION
* B.TECH, AG. BSC (ICAR), BVSC, BAMS, BHMS, BPT LOW FEE
Ph: 9154097528

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం.క్యూ2, అరుం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవి ముంబయి-400710.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"గా పేరుగలది, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనమై తరువాత, ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ తేది.13.11.2022 ఆధారంగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) యొక్క అధీకృత అధికారిగా, ఇండియన్ కంపెనీస్ చట్టం, 1956 క్రింద కంపెనీగా ఇన్‌కార్పొరేట్ అయిన & కార్పొరేట్ బాడీ రిజిస్టరై మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌గా చేయుటకు రిజిస్టరైనది దీని రిజిస్టర్డు ఆఫీసు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు చిరునామా: 6వ అంతస్తు, (లెవెల్2), భవనం నెం.క్యూ2, అరంక్యూ పార్క్, జనరల్ 4/1,టిటిసి, థానెబేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవీ ముంబయి-400 710 వద్దకలిగిన ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002(సదరు రూల్స్)లోని రూల్ 3తో చదువబడే సదరుచట్టంలోని సెక్షన్13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరాలు ఏవైతే దిగువ పట్టికలో పేర్కొన్న మొత్తాలను తిరిగిచెల్లించవలసిందిగా కోరుతూ రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేసి, సదరు డిమాండ్ నోటీసుల్లో పేర్కొన్న మొత్తాలను తిరిగిచెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీతలు మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందినందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరించిన ఆస్తిని 12 సెప్టెంబర్, 2024 తేదీన లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1) భూపాల్ రెడ్డి దోకూరి, తండ్రి దోకూరి రామ్ రెడ్డి, వయస్సు: 37 సం॥లు, వృత్తి: స్వయం ఉపాధి, నివాసం: ఇ.నెం.3-26, ఐనోల్ (గ్రా) గ్రామపంచాయత్ దగ్గర, పటాన్చెరు(మం), మెదక్ (జిల్లా)-502319, "బి/ఓ: మెసర్స్ ఓం సాయి క్రేన్ సర్వీసెస్ & ఎర్త్ మూవర్స్" యజమాని, నెం.8-49/2, ఇస్నాపూర్ 'x' రోడ్, ఎన్‌హెచ్-65, ముత్తంగి (గ్రా), పటాన్‌చెరు (మం), మెదక్ జిల్లా-502319, 2) దోకూరి ధన లక్ష్మి, భర్త భూపాల్ రెడ్డి దోకూరి, వయస్సు: 37 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: ఇ.నెం.3-26, ఐనోల్ (గ్రా) గ్రామపంచాయత్ దగ్గర, పటాన్‌చెరు (మం), ఐనోల్, మెదక్-502319, 3) పుల్లయ్యగారి ప్రభాకర్ రెడ్డి, తండ్రి: కిష్టారెడ్డి పుల్లయ్యగారి, వయసు: 54సం॥లు, వృత్తి: స్వయం ఉపాధి, నివాసం: ఇ.నెం:1-95, ముత్తంగి గ్రామం, మెదక్-502319, బి/ఓ: కన్‌స్ట్రక్షన్ బిజినెస్", 4) పుష్పిరెడ్డి సుధాకర్ రెడ్డి, తండ్రి పుష్పిరెడ్డి మల్లా రెడ్డి, వయస్సు: 38 సం॥లు, వృత్తి: స్వయం ఉపాధి, నివాసం: ఇ.నెం.3-46, ఐనోల్, హనుమాన్ టెంపుల్ దగ్గర, పటాన్‌చేరు మండలం, ఐనోల్, ఇంద్రేశం, మెదక్-502319, బి/ఓ: 'ఎంఎస్ఎం రైస్ హోల్ సేల్ & రిటైల్ షాప్ యజమాని, నెం.3-46, ఐనోల్ (గ్రా), పటాన్‌చెరు (మం), మెదక్ జిల్లా. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/చట్టపరమైన వారసులు	రూ. 54,34,212/- (రూపాయలు యాభై నాలుగు లక్షల ముప్పైనాలుగు వేల రెండువందల పన్నెండు మాత్రమే)

LBNGRTF2208270002- స్థిరాస్తి యొక్క వివరణ: (సబ్-రిజిస్ట్రార్ మెదక్, సంగారెడ్డివారి కార్యాలయంఫైల్‌లో పత్రం నెం.30113/2022గా రిజిస్టరైన ఆస్తిదారు పేరు: శ్రీ.భూపాల్ రెడ్డి, మోర్టిగేజ్ డీడ్ తేది.27.08.2022): ముత్తంగి గ్రామం, పటాన్‌చెరు మండలం, సంగారెడ్డి జిల్లా, ముత్తంగి గ్రామపంచాయతీ పరిధిలోని సర్వేనెం.లు 522 మరియు 528 లోని 376.66 చ.గ.లు లేదా 314.88 చ.మీ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం.291 మొత్తం భాగం మరియు సరిహద్దులు ఈ క్రింది విధంగా: తూర్పు వైపు: 40'-0" వెడల్పాటి రోడ్డు, పడమర వైపు: ఇతరుల స్థలం, ఉత్తరం వైపు: ప్లాట్ నంబర్లు 127 & 128, దక్షిణం వైపు: ప్లాట్ నెం.32 మరియు ఇతరులు స్థలం.

ఇందుమూలంగా ప్రకటన ద్వారా సర్వజనులను హెచ్చరించడమేమనగా, ఎస్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి, ఇందు పై పేర్కొన్న స్థిరాస్తిని చట్టబద్ధంగా లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు మరియు రుణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి ఈ నోటీసు స్వీకరించిన తరువాత ఎస్ఎఫ్ఎల్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా, ఈ ప్రకటనలో పేర్కొన్న పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా లావాదేవీలు జరుపుటకు బదలాయింపు చేయలేరని గమనించగలరు.

ప్రదేశం: పటాన్‌చెరు
తేది: 12-09-2024
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం.క్యూ2, అరుం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవి ముంబయి-400710.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన


ఏదైతే, క్రింది సంతకందారు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"గా పేరుగలది, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనమై తరువాత, ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ తేది.13.11.2022 ఆధారంగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) యొక్క అధీకృత అధికారిగా, ఇండియన్ కంపెనీస్ చట్టం, 1956 క్రింద కంపెనీగా ఇన్‌కార్పొరేట్ అయిన & కార్పొరేట్ బాడీ రిజిస్టరై మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌గా చేయుటకు రిజిస్టరైనది దీని రిజిస్టర్డు ఆఫీసు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు చిరునామా: 6వ అంతస్తు, (లెవెల్2), భవనం నెం.క్యూ2, అరంక్యూ పార్క్, జనరల్ 4/1.టిటిసి, థానెబేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవీ ముంబయి-400 710 వద్దకలిగిన ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002(సదరు రూల్స్)లోని రూల్ 3తో చదువబడే సదరుచట్టంలోని సెక్షన్13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరాలు ఏవైతే దిగువ పట్టికలో పేర్కొన్న మొత్తాలను తిరిగిచెల్లించవలసిందిగా కోరుతూ రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేసి, సదరు డిమాండ్ నోటీసుల్లో పేర్కొన్న మొత్తాలను తిరిగిచెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీతలు మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందినందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరించిన ఆస్తిని 12 సెప్టెంబర్, 2024 తేదీన లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1) వై బి ఎం కృష్ణ @ అలియాస్ ఎల్లమిల్లి బాల మురళీ కృష్ణ, తండ్రి శ్రీనివాసరావు యల్లమిల్లి, వయస్సు: 65 సం॥లు, వృత్తి: స్వయం ఉపాధి, చిరునామా-1: నివాసం: ఇ.నెం.హెచ్ఐజి-56, ఫేజ్-1, బిహెచ్ఇఎల్, అశోక్‌నగర్ బస్టాప్ దగ్గర, రామచంద్రపురం, పటాన్‌చెరువు, సంగారెడ్డి-502032, చిరునామా-2: నెం.25-17, కాకతీయ నగర్, రామచంద్రపురం, పటాన్‌చెరువు, సంగారెడ్డి (జిల్లా), బి/ఓ: ప్రొప్రైటర్ ఆఫ్ "టర్న్ మ్యాక్స్ ఇంజనీర్స్ అండ్ అల్లాయ్స్ ప్రైవేట్ లిమిటెడ్", 25-17, ఎన్‌హెచ్-9, కాకతీయ నగర్, పటాన్‌చెరువు, సంగారెడ్డి-502032 2) కెవిఎన్ఎస్ఎల్ రావు, తండ్రి ఈశ్వర రావు కోన, వయస్సు: 51 సం॥లు, వృత్తి: స్వయం ఉపాధి, నివాసం: ఇ.నెం.బి-1/జి27, సాయి ధామం రెసిడెన్సీ, షిరిడి సాయి కాలనీ, అమీన్‌పూర్, పటాన్‌చెరు, సంగారెడ్డి (జిల్లా), బి/ఓ: "మణి శ్రీ ఇంజనీరింగ్ వర్క్స్"యజమాని, 3) ఎం.ప్రసాదరావు, తండ్రి చంద్రరావు, వయస్సు: 56 సం॥లు, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగి, నివాసం:ఇ.నెం.13-258/19, బ్లాక్ నెం:9-1 నుండి9-70 వరకు, బీరంగూడ, పటాన్‌చెరువు, సంగారెడ్డి (జిల్లా)- 502032, ఓ/ఓ:"భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వశాఖ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ", "జూనియర్ వర్క్స్ మేనేజర్‌గా(టి)గా పని చేస్తున్నారు, ఎంప్లాయి పర్సనల్ నెం:9184236, సంగారెడ్డి, యెద్దుమైలారం-502205. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/చట్టపరమైన వారసులు	రూ. 6,20,07,434/- (రూపాయలు ఆరుకోట్ల ఇరవైలక్షల ఏడువేల నాలుగు వందల ముప్పై నాలుగు మాత్రమే)

DLSKNTF1206290006- స్థిరాస్తి యొక్క వివరణ: (సబ్-రిజిస్ట్రార్ మెదక్, సంగారెడ్డివారి కార్యాలయంఫైల్‌లో పత్రం నెం.8542/2012గా రిజిస్టరైన ఆస్తిదారు పేరు: శ్రీ బాల మురళీ క్రిష్ణ, మోర్టిగేజ్ డీడ్ తేది.22.06.2012): కాకతీయనగర్ కాలనీ,రామచంద్రపురం గ్రామం మరియు మండలం, సంగారెడ్డి (జిల్లా), ఎస్ఆర్ఓ సంగారెడ్డి పరిధిలోని ఏసిసితో కవరుచేసిన 1800చ.అ.ల రూఫ్ యొక్క నిర్మితమైన ఏరియాతో 350 చ.గ.లు లేదా 293 చ.మీ.ల విస్తీర్ణంతో సర్వే నెం.196లోని ప్లాట్ నెం.2పై నిర్మించిన ఇంటి నెం.25-17 మొత్తం భాగం మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులు: తూర్పు వైపు: లేట్ సి.కృష్ణకు చెందిన ప్లాట్ నెం.3, పడమర వైపు: ప్లాట్ నెం.1, ఉత్తరం వైపు: ప్లాట్ నెం.5 & 6, దక్షిణం వైపు: ఎన్‌హెచ్ 9 రోడ్.

ఇందుమూలంగా ప్రకటన ద్వారా సర్వజనులను హెచ్చరించడమేమనగా, ఎస్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి, ఇందు పై పేర్కొన్న స్థిరాస్తిని చట్టబద్ధంగా లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు మరియు రుణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి ఈ నోటీసు స్వీకరించిన తరువాత ఎస్ఎఫ్ఎల్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా, ఈ ప్రకటనలో పేర్కొన్న పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా లావాదేవీలు జరుపుటకు బదలాయింపు చేయలేరని గమనించగలరు.

ప్రదేశం: రామచంద్రాపురం
తేది: 12-09-2024
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



పేదల తరపున మాట్లాడేవారి సంఖ్య తగ్గిపోతోంది








'ప్రాఫెట్ ఫర్ ద వరల్డ్' పుస్తకావిష్కరణలో సీఎం రేవంత్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

లపార్లమెంటులో పేదల తరపున మాట్లాడేవారి సంఖ్య క్రమక్రమంగా తగ్గిపోతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. దేశాన్ని రక్షించుకునే బాధ్యత మనందరిపైనా ఉందని ఆయన చెప్పారు. అందుకోసం ఒక మంచి మార్గంలో ముందుకు సాగాల్సిన అవసరముందని సూచించారు. మౌలానా ఖలీద్ సైఫుల్లా రహమాని రచించిన 'ప్రాఫెట్ ఆఫ్ ద వరల్డ్' పుస్తకావిష్కరణ సభను శనివారం రాత్రి హైదరాబాద్‌లోని ఆరాంఘర్‌లో నిర్వహించారు. ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒక మంచి పుస్తకాన్ని ఆవిష్కరించే అవకాశం తనకు లభించిందని అన్నారు. భగవద్గీత, బైబిల్, ఖురాన్... ఇలా మతగ్రంథాలన్నింటి సారాశం ప్రపంచశాంతి మాత్రమేనని వ్యాఖ్యానించారు. అందరూ కలిసి దేశాన్ని అభివృద్ధి చేసుకోవాలంటూ అవి సూచిస్తున్నాయని తెలిపారు. ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు మన ప్రాంతానికి చెందినవాడు కావటం గర్వకారణమని అన్నారు. గతంలో హైదరాబాద్‌కు ఒకవైపు అసదుద్దీన్ ఓవైసీ, మరోవైపు తానూ ఎంపీలుగా ఉన్నామని గుర్తు చేశారు. అసదుద్దీన్ గతంలో కొన్ని సార్లు కాంగ్రెస్‌పై కూడా విమర్శలు గుప్పించారంటూ చమత్కరించారు. మంచి ప్రభుత్వాన్ని నడపాలంటే.. అదే రీతిలో మంచి ప్రతిపక్షం కూడా ఉండాలని బీఆర్ఎస్‌నుద్దేశించి ఎద్దేవా చేశారు. ఎన్నికల వరకే రాజకీయాలు మాట్లాడాలనీ, ఆ తర్వాత నాలుగు నోట్ల రాష్ట్ర ప్రజల గురించి పార్టీలకతీతంగా పని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆ క్రమంలో మజ్లిస్ పార్టీ ఇచ్చే సూచనలు, సలహాలను తమ ప్రభుత్వం స్వీకరిస్తోందని తెలిపారు. మూసీ ప్రక్షాళన కోసం ఆ పార్టీ సహకారాన్ని తీసుకుంటున్నామని చెప్పారు. ఈ ప్రక్రియలో నిర్వాసితులయ్యే పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించి ఇస్తామని హామీనిచ్చారు. గతంలో చంద్రబాబు, వైఎస్, కేసీఆర్‌లకు ప్రజలు రెండు దఫాలు పరిపాలించే అవకాశమిచ్చారని రేవంత్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదే తరహాలో కాంగ్రెస్‌కు కూడా రెండోసారి అవకాశమిస్తారనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. తద్వారా పదేండ్లపాటు పేదల సంక్షేమం కోసం పాటుపడే అదృష్టాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు.








గల్ఫ్ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు

- ప్రజావాణిలో గల్ఫ్ బాధితుల కోసం ప్రత్యేక కౌంటర్
- మరణించిన కార్మికుల కుటుంబానికి రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా
- వారి పిల్లలకు గురుకులాల్లో సీట్లు : మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి






నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

గల్ఫ్ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణిలో గల్ఫ్ బాధితుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. వివిధ కారణాలతో గల్ఫ్‌లో మరణించిన కార్మికుల కుటుంబానికి రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి, వారి పిల్లలకు గురుకులాల్లో సీట్లు కేటాయిస్తామని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన శనివారం గల్ఫ్ కార్మికులు అధికంగా ఉండే నియోజకవర్గ ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ నాయకులు వినోద్‌ల ఆధ్వర్యంలో ఐదు అంశాలపై సమావేశంలో చర్చించారు. ప్రధానంగా గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై అధ్యయనం చేయడానికి ప్రభుత్వం ఒక సలహా కమిటీని ఏర్పాటు చేయాలనీ, దానిలో గల్ఫ్ ప్రభావిత ప్రాంత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు సభ్యులుగా ఉండేలా ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేయాలని సూచించారు. అలాగే హైదరాబాద్ ప్రజాభవన్‌లో ప్రతి మంగళవారం , శుక్రవారం జరిగే ప్రజావాణిలో గల్ఫ్ కార్మికుల కోసం 'ప్రవాసి ప్రజావాణి' నిర్వహిస్తే బాగుంటుందని సూచించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ప్రజావాణిలో ఈనెల 20వ తేది నుంచి గల్ఫ్ బాధితుల కోసం ప్రత్యేక కౌంటర్ ప్రారంభిస్తామన్నారు. గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో గల్ఫ్ కార్మికుల పిల్లలకు వంద శాతం అడ్మిషన్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. గతంలో చనిపోయిన వారి కుటుంబాలకు మానవతా దృక్పథంతో రూ. లక్ష ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని సూచించారు. రైతు బీమా తరహాలో గల్ఫ్ బీమా ఉండాలని కోరారు.








ఆదర్శనేత ఏచూరి


- బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా సంతాపం


నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అజాత శత్రువు, ఆదర్శనేత అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఆయన మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మార్క్సిస్టు మేధావి, నిరంతర అధ్యయనశీలి, ఉత్తమ పార్లమెంటేరియన్ అయిన ఏచూరి లేనిలోటు పూడ్చలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు. సమకాలీన రాజకీయాల్లో ఒక ధృవతార రాలిపోయిందని పల్లా నివాళులర్పించారు.













సంపాదకీయం

రీల్స్



రీల్స్.. రీల్స్.. రీల్స్...ఇపుడెక్కడ యువతను చూసినా చేతుల్లో ఫోన్లు. వాటిలో రీల్స్ వీడియోల వీక్షణం. తన్మయత్వంలో ఊగిపోవటం. పరిసరాలను, మనుషుల అలికిడినీ పట్టించుకోని ఏకాగ్రత వాటిపైనే. సెల్లు ఇప్పుడొక హస్తభూషణంగా మారింది. కాదు అది లేకుండా జీవితం క్షణం కూడా గడవని ప్రాణాంతక స్థితిలోకి వచ్చేశాం. యువత మరింతగానూ. కొన్ని అవసరాలు, ప్రయో జనాలూ ఉపయోగాలూ ఉన్నప్పటికీ అంతకు మించిన నష్టాలూ దానితో కొన్ని కొని తెచ్చుకుంటున్నా మనేది నిష్టుర సత్యం. ఇన్‌స్టాగ్రాం, యూట్యూబ్, ఫేస్‌బుక్‌లలో ఎవరికి వాళ్లు రీల్స్ చేస్తూ పెడు తుంటారు. సరదా కోసమని, సంచలనాల కోసమనీ లేదా పేరు కోసం, రేటింగ్ కోసం, ప్రసిద్ధి చెందాలనీ ఈ రీల్స్ చేస్తూ ఎన్నో ప్రమాదాలకు గురవుతున్న ఘటనలూ, కొందరైతే ప్రాణాలకే ముప్పుతెచ్చు కుంటున్న ఘటనలు చూస్తుంటే బాధ కలుగుతుంది. దాని తీవ్రత ఎంత పెరిగిందో అనే దానికి ఇవన్నీ ఉదాహరణగా నిలుస్తాయి.

ఈ మధ్య హైద్రాబాద్‌లోని హయత్‌నగర్ విజయవాడ హైవే రోడ్డుపై యువకుడు వర్షంలో మోటార్‌బైక్‌తో విన్యాసాలు రీల్స్‌కోసం చేస్తుండగా ఒకరు చనిపోయారు. మరొకరికి తీవ్రగాయాల య్యాయి. చనిపోయిన యువకుని తల్లిదండ్రులు పడుతున్న క్షోభ, దు:ఖం భరించలేనిది. మొన్నామధ్య ఉత్తరభారతంలో పిల్లలు ఆడుకుంటూ ఉరివేసుకుంటున్నట్లు రీల్స్ చేయడానికి పూనుకున్నారు. ఒక పిల్లోడు ఉరివేసుకునే వీడియోను తీస్తున్నాడు. పాపం ఉరివేసుకునే పిల్లోడికి పొరపాటున నిజంగానే ఉరిబిగిసుకుని కాళ్లు కొట్టుకుంటుంటే, అది నటన అనుకుని చుట్టూ పిల్లలు చూస్తూ ఊరుకున్నారు. నిజంగానే పిల్లోడు చనిపోయాడు. ఎంత విషాదం అది. అంటే రీల్స్ పిచ్చి ఎంత తలకెక్కింది! ఈ రీల్స్ మోజులోనే సంచలనంకోసం ఉత్తరప్రదేశ్‌లో రైలు పట్టాలపై రీల్స్ చేస్తున్న వ్యక్తి నిర్లక్ష్యానికి అతని భార్య, మూడేండ్ల కుమారుడు దుర్మరణం పాలయ్యారు.

ఇలా ఈ మధ్య కాలంలో జరిగిన సంఘటనలు పెరిగిపోతున్నాయి. ఈ పిచ్చిలోకి మహిళలూ వచ్చి చేరుతున్నారు. జూలలో జంతువులతో దిగే ఫొటోలు, వాటర్‌ఫాల్స్, కొండలపై నుండి, సాహ సాలు చేస్తూ చేస్తున్న రీల్స్ మనుషులనే మింగేస్తున్నది. ఇంకా ఘోరమేమంటే, మనుషులు ప్రమాదంలో చిక్కుకున్నపుడు, వరదల్లో సహాయంకోసం అర్థిస్తున్న వాళ్లను వీడియోతీసి ఫేస్ బుక్కుల్లో పెడు తున్నారు తప్ప రక్షించడానికి పూనుకోవడంలేదు. సరదాగా, తమ నైపుణ్యాలను ప్రదర్శించడం, కళను ప్రదర్శించడానికి ఎవరూ వ్యతిరేకం కాదు. కానీ సాహసాల పేరుతో, సంచలనాల పేరుతో యువత పెడతోవ పట్టటం, ప్రాణాలనే కోల్పోవటం ఆందోళన కలిగించే విషయం.

చిన్నలు పెద్దలు ముఖ్యంగా యువత ఈ రీల్స్ చూడటానికే వాళ్ల సమయాలను కేటాయి స్తున్నారు. రోడ్ల మీదా, ప్రయాణాలలో, నడుస్తూనే తిలకిస్తూ తమలో తామే తన్మయత్వంలో నవ్వు కుంటూ ఉండటం మనం గమనించవచ్చు. ఇక ఈ రీల్స్‌లో హాస్యం వెర్రితలలు వేస్తోంది. చాలా అసభ్య కరమైన సంభాషణలతో, జుగుప్సాకరంగానూ తీస్తున్నారు. మహిళల అంగాంగ ప్రదర్శనలు, వివాహేతర సంబంధాలు, సెక్స్ అంశాలూ విపరీతంగా రీల్స్‌లలో చేరుతున్నాయి. బూతులు మాట్లాడటం, దాని కోసమే సంభాషణ, ఇంటర్వ్యూలు, చర్చలు పెరిగిపోయాయి. ఇవి యువత మెదళ్లపై మత్తు పదార్థాలు, మందులకంటే తీవ్ర ప్రభావాన్ని కలిగిస్తున్నాయి. పిల్లలు ఈ సెల్లు అలవాటులోపడి శారీరక మానసిక రోగులుగా మారుతున్నారు. తల్లిదండ్రులూ పిల్లలను చూసు కోవడం, వారి ఆటాపాటల్లో పాల్గొనడం, వారితో గడపడం చాలా అరుదైపోయింది. పిల్లలు ఏ మాత్రం విసిగించినా, తినక మారాం చేసినా సెల్లు అలవాటు చేస్తున్నారు. ఆటల్లేవు, స్నేహితులతో సంబంధాలూ తగ్గుతున్నాయి. అందుకనే ఆస్ట్రేలియాలో చిన్న పిల్లలు సోషల్‌మీడియా వాడకుండా పూర్తిగా నిషేధం విధించాలని యోచిస్తున్నట్టు ఆ దేశ ప్రధాని వెల్లడించారు. మనం కూడా ఆ ఆలోచన చేస్తే బాగుంటుంది.

ఇక రీల్స్‌లో, యూట్యూబ్‌లలో వచ్చేవి, చెప్పేవే నిజమనుకుని నమ్మేయటమూ, బాధల పాలవ డమూ జరుగుతోంది. మొన్న బీహార్‌లో ఓ నకిలీ వైద్యుడు యూట్యూబ్‌లో చూస్తూ పిల్లోడికి ఆపరేషన్ చేసి బాలుడి ప్రాణాలను బలిగొన్నాడు. మనుషుల అభిరుచులను, ఆసక్తులను, ఆలోచనలను కాలుష్య మయం చేస్తున్న ఇటువంటి రీల్స్, యూట్యూబ్ వీడియోలు, వాట్సప్ కార్యక్రమాల పట్ల జాగ్రత్తగా ఉండటం చాలా అవసరం. ముఖ్యంగా సంచలనాలకోసం రీల్స్ చేయటాన్ని అరికట్టాలి.


పిల్లలు ఈ సెల్లు అలవాటులోపడి శారీరక మానసిక రోగులుగా మారుతున్నారు. తల్లిదండ్రులూ పిల్లలను చూసుకోవడం, వారి ఆటాపాటల్లో పాల్గొనడం, వారితో గడపడం చాలా అరుదైపోయింది. పిల్లలు ఏ మాత్రం విసిగించినా, తినక మారాం చేసినా సెల్లు అలవాటు చేస్తున్నారు. ఆటల్లేవు, స్నేహితులతో సంబంధాలూ తగ్గుతున్నాయి. అందుకనే ఆస్ట్రేలియాలో చిన్న పిల్లలు సోషల్‌మీడియా వాడకుండా పూర్తిగా నిషేధం విధించాలని యోచిస్తున్నట్టు ఆ దేశ ప్రధాని వెల్లడించారు. మనం కూడా ఆ ఆలోచన చేస్తే బాగుంటుంది.

సాయుధులైన సామాన్య మహిళలు



ఎస్.కె సలీమా
9490099083

తెలంగాణ సాయుధ పోరాటం... రైతులు లిఖించుకున్న చరిత్ర. భూమికై.. భుక్తికై... వెట్టి చాకిరి విముక్తికై... కమ్యూనిస్టులు చేసిన త్యాగాలకు నిలువెత్తు నిదర్శనం. దోపిడీపై సాగించిన ప్రజాయుద్ధం. ఆ యుద్ధక్షేత్రంలో 'ఆకాశంలోని సగమూ' పాల్గొంది. తమవంతు పాత్ర మహిళాలోకం పోషించింది. సామాజికంగా అణగారిన స్త్రీలలో దాగున్న పోరాట పటిమకు ఈ పోరాటం ఓ తార్కాణం. 'బాంచన్ దొర నీ కాల్మొక్తా' అన్న నోటితోనే 'నీ గోరి కడతా కొడకా' అంటూ సివంగుల్లా విరుచుకుపడ్డారు. ఎర్రజెండా చేతబూని పోరుబాటలో కదం తొక్కారు. సంప్రదాయ సంకెళ్లను తెంచుకుని శత్రువులను తరిమికొట్టారు. కాకులు దూరని కారడవిలో, చీమలు దూరని చిట్టడివిలో ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ, చలికి వణుకుతూ పురుషులకు ధీటుగా నిలబడ్డారు. ఆ భీకరపోరులో తుపాకి పట్టి కిరాతక సైన్యంపై పోరాడిన వీరవనితలు కొందరైతే... పరోక్షంగా అండగా నిలబడ్డ ధీరలు కోకొల్లలు.



'తమ ఆత్మగౌరవాన్ని కాపాడుకు నేందుకు ఆ కిరాతక సైనికుల దౌర్జన్యంపై స్త్రీలు చూపిన దీక్ష ప్రతిఘటన, పోరాట పటిమ మనలను ఉత్తేజపరుస్తాయి. అవన్నీ తలచుకుంటే ఆర్థికంగా, సామాజికంగా అణగారిన మన స్త్రీ జాతిలో ఎంతటి విప్లవదీక్ష, శక్తి ఇమిడి ఉన్నాయోనని ఆశ్చర్యానం దాలు కలుగుతాయి. వారిని సాంప్రదాయ సంకెళ్ల నుండి విడిపించి, నిద్రాణమైన ఆ శక్తిని రగుల్కొల్పేందుకు కొంచెం శ్రమ తీసుకోవాలే గానీ, ఎంతటి శక్తివంతమైన తిరుగుబాటునైనా తీసుకురాగలం' అంటారు పుచ్చలపల్లి సుందరయ్య

ఆనాడు నైజాం ముష్కరులు, రజాకార్లు, నెహ్రూ సైన్యం జరిపిన అమానుష చిత్రహింసలకు ఎక్కువగా బలైంది స్త్రీలే. కమ్యూనిస్టుల జాడ చెప్పమంటూ చింతబరిగెలతో ఒళ్లు చిట్లిపోయేలా కొట్టారు. చెప్పుకోలేని మాటలతో అవమానించారు. వారి కండ్ల ఎదుటే కన్న పిల్లలను, భర్తలను, అన్నదమ్ములను చిత్ర హింసలు పెట్టారు. లైంగికంగా హింసించారు. అన్నింటినీ పంటి బిగువన భరిస్తూ లక్ష్యం కోసం నిలబడ్డారు. అదురూ బెదురూ లేక చేతికి చిక్కిన వాటినే ఆయుధాలుగా చేసుకున్నారు. అన్యాయంపై తిరగబడ్డారు. తమ కోసం త్యాగాలు చేస్తున్న కమ్యూనిస్టులను కడుపులో పెట్టి కాపాడుకున్నారు. అంతటి గొప్ప చరిత్ర ఆ ధీర వనితలది.

వినూత్న చైతన్యంతో...

శత్రువుల దుర్మార్గాల నుండి తప్పించుకునేందుకో, దళాల్లో చేరేందుకో, రహస్య జీవితం గడిపేందుకో ఇండ్లను వదిలి తమ మగవారు వెళ్లిపోతే అన్నింటినీ కాపాడుకునే బాధ్యత ఆనాడు స్త్రీలపైనే పడింది. అంతే కాదు అడవుల్లో నుంచి, చిన్న చిన్న గూడేల నుంచి కోయ, చెంచు మొదలైన వారందరినీ తరిమివేసే 'బ్రిగ్స్'పథకానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో పురుషులతో సమానంగా పాల్గొన్నారు. నాటివరకు చూపని వినూత్న చైతన్యంతో, సరికొత్త మార్పుతో ఉద్యమబాట పట్టారు.

దళ కమాండర్లుగా...

నైజాం, రజాకారులకు వ్యతిరేకంగా జరిగిన ఈ సుదీర్ఘపోరాటంలో మహిళలు సైతం దళాల్లో చేరారు. ఎంతటి కష్టమొచ్చినా వెన్ను చూపక కొరియర్లుగా, రాజకీయ ఆందోళనకారులుగా బాధ్యతలు నిర్వర్తించారు. రహస్య జీవితాన్ని అనుభవించారు. అలాంటి వారిలో మనకు బాగా సుపరిచితమైన వారు మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవితో పాటు మరెందరో. వారిలో రంగక్క(కె.సత్యవతి) ఒకరు. పోరాటాల పురిటిగడ్డ నల్లగొండ జిల్లాలోని చివ్వెంల ప్రాంతంలో పుట్టారు. దళ కమాండర్‌గా తెలంగాణ సాయుధ పోరాటంలో మహబూబ్‌నగర్ జిల్లాను వణికించారు. ఈమె పోరాటం గురించి స్వయంగా అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు అసెంబ్లీలో ప్రస్తావించాల్సి వచ్చిందంటే ఆమె పోరాట పటిమ ఎలాంటిదో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.

ప్రచార కార్యకర్తలుగా...

ప్రత్యక్షంగా దళంలో పాల్గొనకపోయినా పరోక్షంగా పోరాటం కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన వారు ఎందరో. వారిలో నల్గొండ జిల్లాలో తుంగతుర్తి నియోజవర్గానికి చెందిన ప్రియంవద ఒకరు. సాయుధ పోరాటంపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. ఊరుగుట్టపై నిలబడి సెంట్రీగా పనిచేశారు. మూడేండ్లు జైలు జీవితం గడిపారు. అలాగే భువనగిరి తాలూకాలోని శరభనాపురం గ్రామానికి చెందిన కట్కూరు సుశీలాదేవిది మరో చరిత్ర. చదువుతున్న రోజుల్లోనే సాయుధ పోరాటానికి ఆకర్షితురాలయ్యారు. గర్భవతిగా ఉండి జైలు జీవితం అనుభవించారు. నల్గొండ జిల్లాలోని సిరసనగండ్లకు చెందిన కట్టబోయిన జానకమ్మ దళాల మధ్య కొరియర్‌గా పని చేశారు. పోరాట విరమణ తర్వాత ఉద్యమంలోనే కొనసాగుతూ మిర్యాలగూడ మున్సిపల్ కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. ఐద్వా డివిజన్ అధ్యక్షురాలిగా పదేండ్లు పనిచేశారు. సూర్యాపేట తాలుకా కొత్తపల్లి గ్రామానికి చెందిన లలితమ్మ మెట్టినింట అడుగుపెట్టడంతోనే సాయుధ పోరాటంలో అడుగుపెట్టారు. జైలుకెళ్లినా అక్కడ సైతం నిరాహారదీక్ష చేసి పోరాటాన్ని కొనసాగించారు.

భూమిని కాపాడుకునేందుకు...

విసునూరు దేశ్‌ముఖ్ దురాక్రమణకు గురికాకుండా తన భూమిని నిలబెట్టుకునేందుకు ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టు పార్టీల సహకారంతో మొదట తీవ్రంగా పోరాడింది చిట్యాల ఐలమ్మ. అలాగే మిర్యాలగూడెం, ముకుందా పురంలో ఓ షావుకారు కుమ్మరి మట్టయ్యను భూమి స్వాధీనం చేయమని బెదిరించాడు. అతను అంగీకరించకపోవడంతో చిత్రహింసలు పెట్టి చంపేశాడు. అప్పుడు అతని భార్య గ్రామస్తుల సహకారంతో పోరాటం చేసి భూమిని దక్కించుకుంది. వాడపల్లి, కొండ్రపోలులోనూ ఇలాంటి ఘటనలు జరిగాయి. వీరారం గ్రామంలో ఓ గిరిజన రైతు, అతని భార్య కలిసి భూస్వామి గుండాలను, పోలీసులను ఎదిరించగా పోలీసులు గర్భిణిగా ఉన్న ఆమె పొట్టపై కాలేసి తొక్కి చంపేశారు.

కూలి పెంపునకు...

కొండపల్లి పరిసర ప్రాంతాల్లో కూలి రోజుకు రెండు లేక మూడు శేర్ల ధాన్యం ఇచ్చేవారు. దాన్ని నాలుగు శేర్లకు పెంచాలని కూలీలు సమ్మె చేశారు. స్త్రీలు కూడా ఇందులో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భూస్వాములు లొంగి ఆ కూలికి ఒప్పుకునే వరకు అవిశ్రాంతంగా పోరాడారు. పిండిప్రోలు, ఇల్లందు పరిసర ప్రాంతాల్లో 90 గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సమ్మెలు జరిగాయి. ఈ గ్రామాల్లో జరిగిన పోరాటాల్లో స్త్రీలే ముందున్నారు. అనేక ప్రాంతాలపై సైన్యం దాడి చేసినప్పుడు వారిని వడిశెలతో ప్రతిఘటిస్తున్న పురుషులకు పక్కనే నిలబడి రాళ్లందించారు. ఆ సమయంలో మల్లారెడ్డిగూడెంలో ఓ స్త్రీ బలైపోయింది. ఇలాంటి పోరాటంలోనే గాజులలంకలో వియ్యమ్మ అనే మరో మహిళ చనిపోయింది. గోదావరి అడవుల్లో గుండాల కోయగూడెంలో పోలీసులు మగవాళ్లను పట్టుకెళుతున్నారని తెలిసి పది గూడాలలోని మహిళలు వారిని అడ్డుకుంటారు. కాల్పులు ప్రారంభిస్తే భయపడి పారిపోకుండా చెట్ల చాటున నిలబడి పోలీసులపై రాళ్లు రువ్వుతారు. వారి పోరాట పటిమకు భయపడి పోలీసులే పారిపోతారు.

గెరిల్లా దళాలకు అండగా...

గెరిల్లా దళాలు, పార్టీ నాయకులు తమ ఇండ్లల్లో తలదాచుకుంటుంటే స్త్రీలు విషయం బయటకు పొక్క నీయకుండా వుండేందుకు ఎన్నో జాగ్రత్తలు తీసుకునేవారు. దళాలు ఎంత రాత్రి వేళ వచ్చినా ఆప్యాయంగా భోజన సదుపాయాలు చూసేవారు. వారు నిద్రిస్తుంటే రాత్రంతా కావలా కాసేవారు. అడవుల్లో, గుట్టల్లో ఉండే దళాలకు ఆహారం అందించేవారు. ఒకవేళ పోలీసులకు చిక్కితే చిత్రహింసలు అనుభవించేవారే తప్ప దళాల జాడచెప్పేవారు కాదు. అలాంటి వారిలో వృద్ధ విప్లవ నారి దూడల సాలమ్మ ఒకరు. దళ నాయకుల జాడచెప్పమంటూ మైసూరు పోలీసులు ఈమెను నిర్బంధించి చిత్రహింసలు పెట్టారు. అలాగే రాజారాం కేంద్రంలో గిరిజన దంపతులు దళాలకు సహకరిస్తున్నారని చిత్రవధ చేశారు. కానీ వారి నుండి ఒక్క నిజాన్ని కూడా రాబట్టలేకపోయారు. నేరేడు గ్రామంలోని డెబ్బయి మంది మహిళలను పట్టుకొని చింతబరిగెలతో రక్తం కారేలా కొడతారు. అంతటితో ఆగక వారికి పైజమాలు తొడిగించి పాదాల వద్ద గట్టిగా కట్టి తొండలను వదిలారు. గాయాలపై కారం చల్లారు. బెండపాడు గ్రామంలో రాజ మ్మ అనే రైతు రొమ్ములు, మెడ, చేతులపై వాతలు పెట్టారు. స్త్రీలను నిర్బంధించి పిల్లలకు పాలివ్వకుండా చేశారు. లచ్చమ్మ, జైనాబీ, హేము-మంగలీ, మల్లికాంబ, ఎర్రమ్మ, రాంబాయమ్మ, వెంకమ్మ, ఇలా ఎందరో వీరవనితలు. పోరాటంలో భర్తలను పోగొట్టుకున్న భార్యలు, బిడ్డలను పోగొట్టుకున్న తల్లులెందరో. వెట్టిచాకిరి విముక్తికై అన్నీ భరించారు. దళాలకు అండగా నిలిచారు. అమ్మలుగా అక్కున చేర్చుకొని ఆకలి తీర్చారు.

నవాబుల కాలం చెల్లింది. రజాకార్లు కనుమరు గయ్యారు. బ్రిటీషోళ్లు పారిపోయారు. కానీ మహిళలపై హింస, దోపిడీ కొనసాగుతూనే ఉంది. ఇక సమానత్వం, సాధికారత కంటికి కానరానంత దూరంలో ఉంది. మొన్నటికి మొన్న కోల్‌కతాలో మహిళా డాక్టర్‌పై జరిగిన అమానుష ఘటన దీనికి తాజా ఉదాహరణ. మహిళల భద్రత నేడు కూడా సవాలుగా మారింది. చోద్యం చూస్తున్న ప్రభుత్వాలను నిలదీయాల్సిన సమయమిది. రైతాంగ పోరాటంలో ఆ వీర వనితల తెగువ మనకు స్ఫూర్తి కావాలి. హింసకు వ్యతిరేకంగా పోరాడే చైతన్యం పొందాలి. అదే వారి త్యాగాలకు మనమిచ్చే నిజమైన నివాళి.

ఆశయపతాకమై... ఆఖరిదాకా!



తెలకపల్లి రవి

సీతారాం ఏచూరి సీపీఐ(ఎం)లో అత్యున్నత నాయకుడు అని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో జోహార్లర్పించింది. వామపక్ష ఉద్యమ కాంతి అని ప్రధాని నరేంద్రమోడీ అభివర్ణించారు. ఏచూరితో సంప్రదింపుల ప్రక్రియను తాను పోగొట్టుకున్నానని ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ నివాళు లర్పించారు. స్నేహశీలి, ప్రతిభాశాలి అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రత్యేకంగా వ్యాసం రాశారు.భారత రాజకీయాలలో ఏచూరిది గౌరవ ప్రదమైన స్థానమనీ, ఇతర పార్టీలకూ అందుబాటులో వుండే ప్రజ్ఞావంతుడైన నాయకుడనీ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. ప్రొఫెసర్లు సిపి చంద్రశేఖర్,ప్రబీర్ పురకాయస్త, బదిరీ రైనా వంటి సమకాలీనులు జెఎన్‌యు కాలంలోనూ, సీపీఐ(ఎం) అగ్రనేతగానూ ఆయన మానవీయ వైఖరిని ఆర్ద్రంగా ప్రస్తావించారు. డజన్ల మంది సంపాదకులు, పాత్రికేయులు ఆయన ఎంతగా తమతో కలిసిపోయే వారో, రాజకీయ గీత దాట కుండానే చెప్పవలసింది చెప్పేవారో అనుభవాలతో రాశారు. పుస్తక ప్రియుడుగా, పాటల ప్రేమికుడుగా, మీడియా సినీ ప్రపంచంలో మార్పులను గమనించే జిజ్ఞాసిగా ఆయన తీరును రచయితలు, కళాకారులు నెమరేసుకున్నారు.అదే సమయంలో ఏచూరిని ఆచరణ వాది అనీ,అన్ని పార్టీలకూ కామ్రేడ్ అనీ చాలామంది వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌కు సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి అని కొందరు విపరీత చమత్కారాలు చేశారు. ఆయన పదవీకాలం ఎదురీతగా నడిచిందన్నట్టు, ఈ పదిహేనేళ్లలో క్రమేణా మరింత క్షీణించిపోయిం దన్నట్టు తెలుగులోనూ కొన్ని సంపాదకీయాలే వెలువడ్డాయి. సీపీఐ(ఎం) విధాన రూపకల్పనలో అంతర్గత చర్చను వ్యక్తి గతంగా నాయకుల మధ్య తేడాగా చూపే రాతలూ, మాటలు సరేసరి. ఓ ఇంగ్లీషు పత్రిక మరింత ముందుకు వెళ్లి 2009 తర్వాత ఏచూరి పతాక శీర్షికలలో రావడం బాగా తగ్గిపోయిందని పేర్కొంది. వ్యక్తిగతంగా ఆయ నకు సంతాపం తెలుపుతూ ఆయన జీవితాంతం పోరాడిన మౌలిక సిద్ధాంతాలను తక్కువ చేసే ఒక ధోరణి ఇది.



ఉద్యమ నిబద్ధత

అటూ ఇటూ ఐఏఎస్‌లు, ఇంజినీర్లు, న్యాయమూర్తుల కుటుంబంలో అత్యంత ప్రతిభావంతమైన విద్యార్థిగా ప్రారంభమైన ఏచూరి అర్థశాస్త్ర అధ్యయనం తర్వాత ప్రజాఉద్యమానికి అంకితం కావాలని నిర్ణయించుకోవడం, ప్రకాశ్ కరత్ వంటివారు అందుకు తోడు కావడం అత్యంత సహజం. అగ్రశ్రేణి ప్రజ్ఞాశాలులు వామపక్ష భావాలను స్వీకరించి ప్రజల కోసం పనిచేయడం ప్రపంచ వ్యాపితంగా జరిగింది. 'ఒక దాహార్తుడు మంచినీటి కోసం వచ్చినట్టు తాను ప్రతిఏటా కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వాన్ని పునరుద్ధరించుకోవడానికి వస్తానని' ప్రసిద్ధ చిత్రకారుడు ప్లాబో పికాసో అనేవారని ఏచూరి ఎప్పుడూ గుర్తుచేసేవారు. ఆ కోవలోనే ఆయన సార్థక జీవితం గడిపారు. ఐసీయు నుంచి పంపిన ఆఖరి సందేశం కూడా పాలస్తీనా విముక్తి పోరాటం గురించి అవడం యాదృచ్ఛికం కాదు. 'మీరు ఓడిపోతే ఎవరితో కలుస్తారు' అని ఒక ఇంటర్వ్యూలో బర్కాదత్ అడిగితే 'నేను విజయం సాధించగలననే నమ్మకంతో పోరాడుతున్నాను. ఓడిపోతే ఏం చేస్తావని మీరడిగితే ఎందుకు జవాబు చెప్పాలి?' అని ఎదురు ప్రశ్న వేశాడు. జెఎన్‌యు విద్యార్థి నాయకుడుగా ఇందిరాగాంధీతో రాజీనామా చేయించడం ఆయన మొదటి విజయమైతే, మతతత్వ రాజకీయాలపై పోరాటంలో విశాల ఐక్యతను పెంపొందించి బీజేపీకి మెజార్టీ రాకుండా చేయడంలో ఫలప్రదం కావడం ఆయన ఆఖరి కీలక చొరవ.

విజయపరంపరలు సాధిస్తున్నప్పుడు రాజకీయాలు నడపడం పెద్ద సమస్య కాదు. పరిస్థితులు ప్రతికూలంగా మారినప్పుడు సిద్ధాంతస్ఫూర్తిని నిలబెట్టడం పెద్ద సవాలు. 90వ దశకం ప్రారంభం నుంచి మతతత్వ రాజకీయాలు పెరగడం, పాలకపార్టీల అవకాశవాద రాజకీయాలు లౌకిక ప్రజాస్వామ్యానికి పెనుసవాలు విసిరాయి. అంతర్జాతీయంగా సోషలిస్టు శిబిరం ఎదురుదెబ్బ తినడం అశనిపాతమైంది. దాన్ని వెంటనంటి దేశంలోనూ సరళీకరణ విధానాలు, ద్రవ్య పెట్టుబడి విజృంభన రాజకీయాల స్వరూపమే మార్చివేశాయి. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో సైద్ధాంతికంగానూ దిశానిర్దేశం చేయడంలో ఏచూరి వంటివారి పాత్ర చాలా ప్రధానమైంది.సోవియట్ విచ్ఛిన్నం తర్వాత వెనువెంటనే మద్రాసులో జరిగిన 14వ మహాసభలో సైద్ధాంతిక సమస్యలపై తీర్మానం ప్రవేశపెట్టే బాధ్యత ఏచూరికి అప్పగించడమే ఇందుకు నిదర్శనమైంది.

నాలుగు దశాబ్దాల నడక

'నిర్దిష్ట పరిస్థితులకు నిర్దిష్ట అన్వయం' అనే మార్క్సిస్టు మూలసూత్రం పాటించడం, అధ్యయనాలు, ఘన విజయాలతో పాటు ఎదురుదెబ్బలూ, ప్రతికూలతలూ అధిగమిస్తూ ముందుకు పోవడం ఏచూరి రాజకీయ జీవిత గమనంలో కీలకాంశమని వ్యాఖ్యాతలు గుర్తించవలసి వుంటుంది.మోడీ కాలానికే పరిమితమై పాఠాలు తీస్తే కుదరదు. 1977లో ప్రజలు తిరస్కరించిన ఇందిరాగాంధీ 1980లో తిరిగి అధికారానికి వచ్చారు. 1984లో ఆమె హత్య ప్రభావంతో రాజీవ్‌గాంధీ 400పైగా స్థానాలతో ప్రధాని అయ్యారు. 1985లో ప్రకాశ్ కరత్, సీతారాం ఏచూరి వంటివారు సీపీఐ(ఎం) నూతన తరం నాయకులుగా బాధ్యతల్లో తొలిఅడుగు వేసినప్పటి పరిస్థితి అది.రాజీవ్‌గాంధీ తర్వాతి ఎన్నికలలోనే ఓటమిపాలై నేషనల్ ఫ్రంట్ అనే లౌకిక కూటమి అధికారంలోకి వచ్చింది.విపిసింగ్ ప్రభుత్వంలో బీజేపీ చేరకుండా ఆపగలగడం,రథయాత్రను షరతుగా ఆ పార్టీ మెడమీద కత్తిపెడితే అడ్డుకుని అధికారాన్ని వదులుకోవడం వెనక వామపక్షాల పాత్ర చాలా వుంది. జాతీయ రాజకీయాలలో అప్పటి సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి హరికిషన్ సింగ్ సూర్జిత్, జ్యోతిబసుతోపాటు ఏచూరి ప్రవేశించడం వేగం పుంజుకుంది. ఇంత సుదీర్ఘకాలం పాటు జాతీయ రాజకీయ రంగంలో లౌకిక కూటముల ఏర్పాటు, వ్యూ హ ప్రతివ్యూహాలలో ప్రత్యక్ష పాత్ర వహిస్తూ వస్తున్న వారు బహుశా ఎంతోమంది వుం డరు. విధాన స్పష్టతతో పాటు వ్యక్తిగత స్నేహసంబంధాలు, పట్టు విడుపులతో వ్యవహ రించే ఏచూరి స్వభావం అందుకు గొప్పగా దోహదపడింది. వృద్ధ నాయకులతో పాటు యువతరంతోనూ సులభంగా కలసిపోవడమే ఆయన్ను మరింత జనప్రియుణ్ని చేసింది.

కీలక విధాన పత్రాలు

విజయపరంపరలు సాధిస్తున్నప్పుడు రాజకీయాలు నడపడం పెద్ద సమస్య కాదు. పరిస్థితులు ప్రతికూలంగా మారినప్పుడు సిద్ధాంతస్ఫూర్తిని నిలబెట్టడం పెద్ద సవాలు. 90వ దశకం ప్రారంభం నుంచి మతతత్వ రాజకీయాలు పెరగడం, పాలకపార్టీల అవకాశవాద రాజకీయాలు లౌకిక ప్రజాస్వామ్యానికి పెనుసవాలు విసిరాయి. అంతర్జాతీయంగా సోషలిస్టు శిబిరం ఎదురుదెబ్బ తినడం అశనిపాతమైంది. దాన్ని వెంటనంటి దేశంలోనూ సరళీకరణ విధానాలు, ద్రవ్య పెట్టుబడి విజృంభన రాజకీయాల స్వరూపమే మార్చివేశాయి. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో సైద్ధాంతికంగానూ దిశానిర్దేశం చేయడంలో ఏచూరి వంటివారి పాత్ర చాలా ప్రధానమైంది.సోవియట్ విచ్ఛిన్నం తర్వాత వెనువెంటనే మద్రాసులో జరిగిన 14వ మహాసభలో సైద్ధాంతిక సమస్యలపై తీర్మానం ప్రవేశపెట్టే బాధ్యత ఏచూరికి అప్పగించడమే ఇందుకు నిదర్శనమైంది. అప్పటికి మాకినేని బసవపున్నయ్య, జ్యోతిబసు,ఇంఎంఎస్,సూర్జిత్ వంటి హేమాహేమీలు వున్నారని గుర్తుంచుకోవాలి. 2012లో మారిన పరిస్థి తులకు తగినట్టు తాజాపర్చిన సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని సమర్పించే పని కూడా ఆయనే నిర్వహించారు. అంతర్జాతీయ విభాగం బాధ్యుడుగా, దేశ దేశాల కమ్యూనిస్టు ఉద్యమాలు, ప్రగతిశీల శక్తులతో సంబంధాలు ఆయనకు అపారమైన అవగాహన, సమగ్ర సమాచారం చేరుతుండేది. ఆ విధంగా ఆయన విశ్వ విప్లవ నరుడు!

పదునైన ప్రచారం

1992-93 తర్వాత ముదిరిన మతశక్తులపై ప్రత్యేక అధ్యయనం చేసి హిందూరాష్ట్ర సిద్ధాంతం, దేశ సాంస్కృతిక వైవిధ్యంపై దాడి వంటి అంశాలను ఆయన ప్రతిభావంతంగా ముందుకు తెచ్చారు. గాట్, పేటెంట్ల పెత్తనం వంటి ఆర్థికాంశాలనూ విడమర్చి చెప్పగలిగారు. ఆ ఇరవయ్యేళ్లలో ఆయన పీపుల్స్ డెమోక్రసీ సంపాదకుడు గానూ అనేక విధాల ప్రయోజనకరమైన సమాచారాన్ని అందుబాటులోకి తెచ్చారు. బయటి పత్రికల్లోనూ రాస్తూ వచ్చారు. ఛానళ్ల విషయానికి వస్తే ఆయన తొలినుంచి పరిచితమైన వ్యాఖ్యాత. దేశ రాజధానిలోని మేధాబృందాలు, కళాకారులతో ప్రత్యేక సంబంధాలు పాటిస్తూ భిన్న స్రవంతుల స్పందనలను గమనించడంలో ఆయన చాలా శ్రద్ధ పెట్టేవారు. బాబ్రీ విధ్వంసం తర్వాత ఇలాంటి వారెవరో ఎదురుపడి అడిగితే సరదాగా 'వినిర్మాణం' అంటూ ఆధునికానం తరవాదంలో వాడే పదాన్ని ప్రయోగించా రట. అదో చర్చ అయింది. మామూలూ భాషలో మాట్లాడుతూనే రాజ్యాంగ కోణాలు, సామాజిక వైరుధ్యాలు, అభివృద్ధి నిరోధక సవాళ్లు, ప్రపంచీకరణ ప్రభావాలు కళ్లకు కట్టినట్టు చెప్పడానికి ఆయన మేధస్సు కారణమైంది, మనోభావాల పేరిట ఈ పదాలను అడ్డుపెట్టుకుని రాజకీయం నడిపేవారిని నిలదీయడానికి ఇదే దారితీసింది. సామాజిక న్యాయంకోసం పోరాటం అవసరాన్ని ఎప్పుడూ గుర్తించడమేగాక అంబేద్కర్ మాటలను ఉటంకిస్తుండే వారు. 1993లో నేను విజయవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడుగా 'మీట్ ద ప్రెస్'కు పిలిస్తే ఆయన తాను చిన్నప్పుడు సంధ్యావందనంతో మొదలెట్టానని చెప్పడం, ఈనాడు మిత్రులు ప్రముఖంగా రాయడం అందరినీ ఆకర్షించింది. మనువాదంపై పోరాటం గురించి చెప్పడానికే ఈ ప్రస్తావన తెచ్చారు. 2017లో ఇదే రాజ్యసభలోనూ ప్రస్తావించి తన భార్య ఆమె తలిదండ్రులు వేర్వేరు మతాలు, రాష్ట్రాలకూ చెందిన వారనీ, ఇప్పుడు తన కొడుకును భారతీయుడుగా తప్ప మరేమని పిలవగలమని ప్రశ్నిస్తే చప్పట్లు మోగాయి. ఈ విధంగా భారత దేశం అనే భావన చర్చ తీసుకురావడం లోనూ చాలా సృజనాత్మకత కనిపిస్తుంది. ఇప్పుడు పాలకపార్టీలు అవకాశవాదం కొంతైనా తగ్గించుకుని మత రాజ కీయాలను విమర్శిస్తూ మాట్లాడుతున్నారంటే అది ఇలాంటి కృషి ఫలితమేనన్నది నిర్వివాదాం శం.తనను నాయకుడిని చేసిన జెఎన్‌యుపై మోడీ సర్కారు ఉక్కుపాదం మోపినపుడు జరిగిన రాజ్యసభ చర్చలో షేక్స్‌పియర్ భాషలో నాటి మంత్రి స్మృతిఇరానీకి జవాబిచ్చిన తీరు ఎవరూ మర్చిపోరు. ఏపీ విభజన హడావుడిగా ఆమోదించవద్దని, సావధానంగా చర్చించాలని నాడు ఆయన పట్టుపట్టిన తీరు ఎంత అర్థవంతమో ఇప్పటికీ అపరిష్కృ తంగా వున్న విభజన సమస్యలను చూస్తే తెలుస్తుంది. కొన్నేళ్ల కిందట సీపీఐ(ఎం)లో విభేదాల గురించి, తన బాధ్యతల గురించి మీడియాలో అదేపనిగా ఊహాగానాలు సాగుతున్నప్పుడు కూడా సూటిగానూ, సున్నితంగానూ సమాధానమిచ్చి ముగించిన ఏచూరి చివరకు- ప్రధాన కార్యదర్శిగానే జీవితం ముగించిన తొలినేత అయ్యారు.

తెలుగింటి బిడ్డగా...

బెంగాలీ, తమిళం,మరాఠీ, హిందీతో సహా బహుభాషా కోవిదుడైన ఏచూరి తెలుగు బిడ్డ కావడం ప్రత్యేకంగా గర్వకారణమైన విషయం.దేశభాషలందు తెలుగు లెస్స అన్న పద్యం మూలాలను గురించి చర్చించిన సందర్భం కూడా నాకింకా గుర్తుంది. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత కేతు విశ్వనాథరెడ్డి ప్రత్యేకించి తన పుస్తకానికి ఆయనతో ముందుమాట రాయించుకున్నారు. శాస్త్రీయ సంగీతంలో ముగ్గురు ప్రముఖులు దక్షిణాది వారే కావడంపై ఆ ముందుమాటలో ప్రస్తావించడం చాలా చర్చ అయింది. చెన్నై, కాకినాడ నుంచి హైదరాబాద్ వరకూ ఏచూరివే. ప్రతిసభలోనూ తాము ఢిల్లీలో వుండిపోవడం వల్ల సరైన తెలుగు మాట్లాడలే నంటూ మొదలు పెట్టినా అదో ఆకర్షణీయమైన భాషతో మాట్లాడేవారు. 'మన రక్తం ఎర్రగా వున్నంతవరకూ ఎర్రజెండా ఎగురుతూనే ఉంటుందని' ఆయన అనే మాటతో చప్ప ట్లు మోగిపోయేవి. బస్సులో మన డబ్బులు కొట్టేసిన దొంగే మళ్లీ టికెట్టు కొనిచ్చి సహాయం చేసినట్టు పోజు పెట్టడం కథ కూడా తప్పనిసరి, పాలకుల తీరుకు ఉదాహరణగా ఇది చెప్పే వారు. ఇలాంటి తమాషాలెన్నో. అసలు ఆయన ఎంట్రీయే ఏదో ఒక చలోక్తితో జరిగేది.

1980 నుంచీ..

1980లో ఏచూరి విజయవాడలో ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభలకు హాజరైన నాటి కవరేజి నుంచి వ్యక్తిగతంగానూ ప్రజాశక్తి పరంగానూ ఆయనతో ఎన్నో మంచి జ్ఞాపకాలున్నాయి. ప్రతి జాతీయ మహాసభల్లో ఆయనతో ఒక ఇంటర్వ్యూ తీసుకోవడం తప్పనిసరిగా వుండేది. అర్థశాస్త్రం పాఠాలకు పేరుపొందిన మా నాన్న పుస్తకం 2012 ఖమ్మం మహాసభలో ఏచూరితో ఆవిష్కరింపచేయాలని అడిగితే వెంటనే ఒప్పుకోవడమే గాక రాజకీయ అర్థశాస్త్రం ప్రాథమిక సూత్రాల ప్రాధాన్యత ఏంటో గొప్పగా వివరించారు. మా కుటుంబానికి సంబంధించిన ఒక ప్రత్యేక సహాయం అడిగితే వెనువెంటనే చేయటం ఎప్పటికీ మర్చిపోలేము. తన ప్రజ్ఞా పాటవాలనూ, శక్తియుక్తులనూ ప్రజల కోసం ఉద్యమాలకు అంకితం చేయడం తప్ప స్వంతానికి ఏమీ కోరుకోని ఏచూరి వంటివారి గురించి ఎన్ని, ఎంతరాసినా ఇంకా మిగిలే వుంటాయి. ఆయనకిదే నివాళి. ఆ అధ్యయనం, ఆచరణ, సమగ్ర మానవీయ కోణం సదా అనుసరణీయం. సవాళ్లను ఎదుర్కొవడానికీ అదే మార్గం.

చైతన్యపు మహోఝరీ!



విప్లవపథ శ్రామికుదా.. అరుణోద్యమ ప్రేమికుడా
సమసమాజ స్వాప్నికుడా సమరశీల నాయకుడా..
చైతన్యపు మహోఝరీ.. కామ్రేడా ఏచూరీ...
అందుకో జోహార్లు... ప్రియనేతా జోహార్లూ
బరువెక్కిన గుండెలతో, ఎర్రెర్రని దండాలూ!

నువ్వుంటే మాకెంతో బలముందని తలచేము
నీ మాటల శక్తులతో ఉత్సాహం పెరిగేనూ
శత్రువుకూ నువ్వంటే శస్త్రముగా కనిపించేవు
మిత్రుల హృదయాలలో, స్నేహమయి పూచేవూ-

చదువులోన మొనగాడివి సమూహాన చెలికాడివి
నిర్భయాల జతగాడివి నిజాయితీకి తోడువి
ఆలోచనల సముద్రానివి సైద్ధాంతిక మేధావీ
ఆచరణాచరణానివీ అలుపెరగని పోరువీ-

సుందరయ్య సూర్జిత్‌గారు, ఈఎమ్మెస్, మాకినేని
శిష్యులుగా ఎదిగిన మీరు శిఖరముగా నిలిచారు
వారి అడుగు జాడలలోన అనునిత్యం నడిచారు
ఎర్రజెండ మెరుపుల కళను రెపరెపలా ఎగిరేసారు-

మతత్వం విచ్ఛిన్నాలను మట్టుబెట్ట కదిలారు
కులతత్వం కుత్సితాలు మానవతకె మచ్చన్నారు
శ్రామికులా దోపిడి చేసే కుట్రగుట్టు విప్పారు
హక్కులనణిచే రాజ్యంపై నిప్పులనే కురిపించారు-

సహచరులకు ప్రేమను పంచిన సహృదయం నీదయ్యా
నిఖార్సయిన కమ్యూనిస్టుకు నిదర్శనం నీవయ్యా
జనవిముక్తి సమరంలో జీవితాన్ని అర్పించావు
మాగుండెల లయలో నీవు కదలాడుతుంటావూ

- కె. ఆనందాచారి

'పని ఒత్తిడికి గురవుతున్న ఉద్యోగులు '

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

నేడు యాంత్రికమయమైన జీవన విధానంలో ఉద్యోగులు పని ఒత్తిడికి గురవుతున్నారని తెలంగాణ సైకాలజిస్టుల అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి ఎస్. వనజ అన్నారు. ఆత్మహత్యల నివారణపై అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం పలు రంగాలకు చెందిన ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మోతుకూరి రాంచందర్ తో కలిసి ఆమె మాట్లాడారు. ఈ రోజుల్లో యాంత్రికమైన జీవన విధానంలో వ్యక్తి తనకు తానుగా సమస్యలను కొనితె చ్చుకుని ఎంతో ఒత్తిడికి లోనవుతున్నారని, ఒత్తిడిని అధిగమించడానికి జీవన విధానాన్ని మార్చుకోవాల్సిన అవసరముందన్నారు.ఒత్తిళ్ళతో జీవితాలను అర్ధంతరంగా ముగించికోవడం సరికాదని, నేడు అంతర్జాల మాయలో పడి మానవ సంబంధాలు కనుమరుగ య్యాయన్నారు. ఆత్మహత్యల వల్ల దేశం అత్యంత విలువైన మానవ వనరులను నష్టపోతుందని, సమాజంలో అశాంతి, అభద్రతా భావాలు పెరిగిపోయాయని, ఆత్మహత్యల వల్ల కుటుంబం, పిల్లలు అనాథలుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం మానసిక ఆరోగ్యాన్ని పరిరక్షించే కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-యాలాల

యాలాల మండలంలోని జుంటి పల్లి గ్రామానికి చెందిన మ్యాదరి ఆశప్ప మరణ వార్త తెలుసుకొని బాధిత కుటుంబాన్ని మాజీ ఎంపీపీ కరణం పురు షోత్తంరావు, మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ శనివారం పరామర్శిం చారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారి వెంట మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, రవికుమార్, హనుమంతరావు, గుల్ల రామచందర్, శాంతు, తదితరులు పాల్గొన్నారు.

గణనాథుని సేవలో స్పీకర్



నవతెలంగాణ-మర్పల్లి

మండల కేంద్రంలోని హనుమాన్ మందిర్, బీసీ కాలనీలోని వినాయక విగ్రహాల వద్ద స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మర్పల్లి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ల్యాబ్ టెక్నీషియన్ గట్టయ్యకు ఘన సన్మానం



నవతెలంగాణ-మర్పల్లి

ప్రభుత్వ ఆస్పత్రిలో 14 ఏండ్లుగా ల్యాబ్ టెక్నీషియన్‌గా విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న గట్టయ్యను శనివారం సన్మానించారు. శాలువా పూలమాలతో గట్టయ్యను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గట్టయ్య సేవలను పలువురు కొనియాడారు.



శివాలయంలో అన్నదానం



నవతెలంగాణ-మోమిన్‌పేట

మోమిన్‌పేట మండలంలోని మోరంగపల్లి గ్రామంలో శివాలయంలోని వినాయకుడికి శనివారం గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య దంపతులు, మాజీ సర్పంచులు మానయ్య, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సత్యాగ్రహ దీక్షకు మద్దతు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

బీసీ కులగణన చేయాలని సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు సత్యాగ్రహ నిరాహార దీక్ష చేశారు. ఈ నిరాహార దీక్షకు బీసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్‌యాదవ్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కులగణనను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ బీసీలకు అన్యాయం చేస్తోందన్నారు. స్థానిక సంస్థల ఎలక్షన్ కన్నా ముందు బీసీల రిజర్వేషన్ 42 శాతం ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎలక్షన్లు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీ ప్రెసిడెంట్ కిరణ్ తెలంగాణ రాష్ట్ర సాయి కిరణ్, ప్రెసిడెంట్ శివ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

వినాయక చవితి నవరా త్రుల సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో నిర్వహించిన గణనాథుని వద్ద శేరిలింగంపల్లి సీనియర్ నాయకుల, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ప్రత్యేక పూజలు నిర్వహించారు.



సీతారాం ఏచూరి మరణం

కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటు

- సీపీఐ(ఎం) నాయకులు
- శంషాబాద్‌లో కామ్రేడ్ సీతారం ఏచూరికి ఘన నివాళి




నవతెలంగాణ-శంషాబాద్

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు, లౌకిక ఉద్యమాలకు దేశానికి తీరని లోటని సీపీఐ(ఎం) నాయకులు అన్నారు. శనివారం మండల కమిటీ ఆధ్వర్యంలో శంషాబాద్ జాతీయ రహదారి అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి రెడ్ సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ నాయకులు నీరటి మల్లేష్, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేవై ప్రణయ్ మాట్లాడుతూ జేఎన్టీయూలో ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడిగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రాజీనామా చేసే వరకు ఆయన చేసిన పోరాటం చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయిందని తెలిపారు. అపర మేధావిగా ప్రపంచం మన్ననలు పొంది కమ్యూనిస్టు లౌకిక విలువల పట్ల తో విశ్వాసం కలిగి ఉన్న గొప్ప నేత అన్నారు. అణగారిన వర్గాల కోసం అనేక పోరాటాలు నడిపారని రాజ్యసభ సభ్యుడిగా దేశానికి విశేష సేవలు అందించారని కొనియాడారు. రచయితగా, మేధావిగా మతోన్మాదాన్ని ఎదిరించి లౌకిక కూటములను ఏకం చేసి దేశం ఎదుర్కొంటున్న అనేక సవాళ్లను తిప్పి కొట్టారన్నారు. ఆయన మరణం దేశానికి ప్రత్యేకంగా పార్టీ కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటన్నారు. ఆయన చూపిన బాటలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. శాస్త్రీయ విలువలకు నిలువెత్తు నిదర్శనం అయిన సీతారాం ఏచూరి తన మరణాంతరం తన భౌతికకాయాన్ని పరిశోధనల కోసం ఆస్పత్రికి బహుకరించడం గొప్ప విషయమన్నారు. ఆయన సూచించిన మార్గంలో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కొత్తపల్లి మల్లేష్, ఏపూరి పవన్‌కుమార్, ప్రమోద్, కె.భానుచందర్, తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితుల ప్లాట్ల పరిశీలన

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి



గ్రీన్ ఫార్మసిటీ భూ నిర్వాసితులకు కల్పించిన ప్లాట్ల లేఅవుట్లను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక పరిశీలించారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గం కందకూరు మండలం బెగరికంచలోని గ్రీన్ ఫార్మసిటీ భూ నిర్వాసితుల కోసం ఏర్పాటు చేసిన లేఅవుట్లను కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం ఆదేశాల మేరకు గ్రీన్ ఫార్మసిటీలో భూములు కోల్పోయిన రైతులను అభివృద్ధిలో భాగస్వామం చేయుటకు, ఆర్థికంగా అభివృద్ధి చేకుర్చేందుకు తగిన చర్యలు తీసుకునేందుకు చేపడుతున్న పనులను పరిశీలించినట్టు తెలిపారు. గ్రీన్ ఫార్మసిటీకి భూములు అందజేసిన లబ్దిదారులకు ఎకరానికి ఒక గుంట చొప్పున ప్లాట్లను ఏర్పాటు చేస్తా మన్నారు. బెగరికంచె గ్రామ పంచాయతీ ఆవరణలో 622 ఎకరాలలో అన్ని సదుపాయాలతో ఆధునిక హంగులతో అభివృద్ధి చేసిన ప్లాట్లు లబ్దిదా రులకు కేటాయిస్తామన్నారు. రోడ్లు, విద్యుత్, డ్రయినేజీ అలాగే మౌలిక సదుపాయాలు త్వరితగతిన పూర్తి చేసి లబ్దిదారులకు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. లబ్దిదారులకు డ్రా రూపంలో ప్లాట్లను కేటాయిస్తామన్నారు. అట్టి పనులను యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. ఈ పరిశీలనలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్‌రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, యాచారం, కందుకూరు మండలాల తహసీల్దార్లు, సంబంధింత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ది ప్రజా పాలన కాదు స్కామ్‌లా పాలన



- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకే ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటి పై దాడి
- ఆరు గ్యారంటీల పేరుతో మోసం
- ఇచ్చిన హామీలను తప్పించుకునేందుకే హైడ్రా డ్రామా
- కొడంగల్‌లో ఫార్మాసిటీ పెట్టడానికి మతాలభేమిటి..?
- మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

నవతెలంగాణ- కొడంగల్

కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజా పాలన కాదని స్కామ్‌ల పాలనని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆరోపించారు. శనివారం కొడంగల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పార్టీ ఫిరాయించడమే కాకుండా తమ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్యే ఇంటిపై దాడిని ఖండించిన హరీశ్‌రావును ఒక్కొక్క పోలీస్ స్టేషన్ తిప్పుతూ కేశంపేట్ పోలీస్ స్టేషన్ వరకు తీసుకెళ్లి రాత్రి ఒక్కటి గంటలకు వదిలారని, అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశానుసారమే ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై అరికెపూడి గాంధీ గుండాలతో కలిసి దాడి చేశారన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, మరో మారు ఇలాంటి చర్యలకు పాల్పడితే పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఆరు గ్యారెంటీలు హామీ ఇచ్చారని ఇప్పటికీ అమలు కాలేదన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేస్తామని చెప్పిన సీఎం 30శాతం కూడా రుణమాఫీ చేయలేదన్నారు. కొడంగల్ నియోజకవర్గంలోని 70 శాతం రైతులకు రు ణమాఫీ కాలేదన్నారు. రైతు భరోసా సమయం గడిచి పోతున్న ఇప్పటి వరకు రైతు భరోసా ఇవ్వలేదన్నారు. ఇచ్చిన హామీలను తప్పించుకునేందుకే హైడ్రా డ్రామా మొదలు పెట్టారని, 20 ఏండ్లుగా పేద ప్రజలు నివాస ముంటున్న ఇండ్లను తొలగించారన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో ప్రోటోకాల్ పాటించకుండా అధికార కార్యక్రమాలలో తిరుపతిరెడ్డి పాల్గొంటున్నారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన పనులకే శంకుస్థాపనలు చేస్తున్నారు తప్పా ఒక్క కొత్త పని కూడా మొదలు పెట్టలేదన్నారు. గ్రామపంచాయతీ భవనాలను 105 తీసుకు వస్తే కొన్ని మిగిలిపోయిన వాటిని వారి హయంలో జరిగినట్టు ప్రారంభిస్తున్నారన్నారు. కోస్గిలో గ్రంథాలయం నిర్మిస్తే మున్సిపల్ చైర్‌పర్సన్‌కు అవకాశం ఇవ్వకుండా వారిని పక్కనబెట్టి తిరుపతిరెడ్డి ప్రారంభించారన్నారు. ఫార్మాసిటీ ఇబ్రహీంపట్నం, మహేశ్వరంలో 13000 ఎకరాలు గత ప్రభుత్వం సేకరించిందే సిద్ధంగా ఉందని, అక్కడ కంపెనీ పెట్టకుండా కొడంగల్‌లోని 3వేల ఎకరాలలో పెట్టడంలో మతాలాబు ఏమిటో సీఎం చెప్పాలన్నారు. 13వేల ఎకరాలు ఎందుకు వాడుకుంటున్నారో చెప్పాలన్నారు. కొడంగల్‌లో పొల్యూషన్ వచ్చే కంపెనీలు ప్రజలు వ్యతిరేకించినా తీసుకురావడం ఏమిటన్నారు. ఫార్మా కంపెనీ అడ్డుకునేందుకు ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్, పీఏసీఎస్ చైర్మెన్ విష్ణువర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లను వేధిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

- అధిక చాలాన్ల పేరుతో వేధింపులు
- సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్



నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రవేశపెట్టడం వలన ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో డ్రైవర్లను చాలాన్ల పేర్లతో ట్రాఫిక్ పోలీసులు వేధిస్తున్నారని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆరాంఘర్ చౌరస్తాలో ఉన్న ఆటో డ్రైవర్లను చాలాన్ల పేర్లతో వేధిస్తున్న విషయం తెలుసుకుని ఆయన ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జాజాల రుద్రకుమార్‌తో కలిసి రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులకు ఆటో డ్రైవర్ల పై వేధింపులు ఆపాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రమోహన్, రుద్రకుమార్ మాట్లాడుతూ ఆరాంఘర్, మెహిదీపట్నం వెళ్లే చౌరస్తా వద్ద ఆటో డ్రైవర్లు ఏండ్లుగా అక్కడ అడ్డాగా చేసుకుని పని చేసుకుంటున్నారని తెలిపారు. అయితే గత నెల రోజుల నుంచి ట్రాఫిక్ పోలీసులు ఇక్కడ ఆటోలు నిలపవద్దని అధిక చాలాన్లు వేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏండ్లుగా ఆటోలు నడుపుతున్న ఆటో డ్రైవర్లకు ఇటీవల ట్రాఫిక్ పోలీసులు తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు ఈ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఆటో ట్రాన్స్‌పోర్టు కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ట్రాఫిక్ పోలీసులు మానవతావాదంతో ఆలోచించి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాటేదాన్ క్లస్టర్ కోశాధికారి భాస్కర్, ఇమ్రాన్, వినోద్, జాఫర్, నర్సింగ్, రాజు, శ్రీను, రమేష్, లక్ష్మణ్, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

దివంగత జైపాల్‌రెడ్డి స్మారక గ్రంథాలయం, వృత్తి విద్యా కేంద్రం ఏర్పాటు చేయాలి



- ఎమ్మెల్యే కసిరెడ్డికి వినతిపత్రం అందజేత

నవతెలంగాణ- మాడ్గుల

ఉత్తమ పార్లమెంటేరియన్, మాజీ కేంద్ర మంత్రి దివంగత సూదిని జైపాల్ రెడ్డి స్మారక గ్రంథాలయం, వృత్తి విద్యా కేంద్రంను మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని మండల నాయకులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో చదువుకుంటున్న విద్యార్థులకు గ్రంథాలయం ఏర్పాటు చేస్తే మేలు జరుగుతుందని, పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యే వారికి ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టు కిషన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొత్త పండుగౌడ్, పార్టీ సీనియర్ నాయకులు సూదిని కొండల్‌రెడ్డి, కొప్పుల జగన్, జ్ఞాన పథం ఆరగనైజేషన్ చైర్మెన్ మొగిళ్ళ చిన్నికిష్ణ, సామాజిక కార్యకర్త, పాటల శేఖర్ పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక
- యాచారం ఆరోగ్య కేంద్రం పరిశీలన



నవతెలంగాణ-యాచారం

ప్రజలకు అందించే వైద్యంపై డాక్టర్లు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ శశాంక హెచ్చరించారు. శనివారం అధికారులతో కలిసి యాచారం ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఆస్పత్రిలో ఉన్న సౌకర్యాలపై ఆరా తీసి సిబ్బందితో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త భవనం నిర్మించాలంటే నిధులు సమకూర్చుకోవాలని వస్తుందని అన్నారు. శిథిలావస్థలో ఉన్న భవనం గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, కొత్త భవనాన్ని త్వరలోనే నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా ప్రణాళిక తయారు చేసుకోవాలని తెలిపారు. శిథిలావస్థలో భవనాన్ని మరమ్మతులు చేసి కొంతకాలం వాడుకునే విధంగా చూడాలని పేర్కొన్నారు. ఈ ఆస్పత్రిలో ఇద్దరు స్పెషలిస్టులు, నలుగురు ఎంబీబీఎస్ డాక్టర్లు ఉన్నారని చెప్పారు. సరిపడా మందులు అందుబాటులో ఉన్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ రాజు, ఆర్డీవో అనంతరెడ్డి, తహసీల్దార్ అయ్యప్ప, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గణనాథుడి ఆశీస్సులు అందరికీ ఉండాలి

- రాఘవేంద్ర హార్డ్ వేర్ యజమాని మంచాన వీరన్న



నవతెలంగాణ-దోమ

మండల కేంద్రంలోని పంచాయతీ ఆవరణలో నెలకొల్పిన వినాయక విగ్రహనికి కుటుంబ సభ్యులతో కలిసి రాఘవేంద్ర హార్డ్ వేర్ యజమాని మంచాన వీరన్న ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులు అందరి పట్ల ఎల్లవేళలా ఉంటాయని అన్నారు .ప్రతి ఒక్కరూ శ్రద్ధ భావంతో భగవంతుని పూజలు పురస్కరించుకొని మంచి మానవత్వంతో వినాయకుని నిమజ్జనాలు పద్ధతిగా నిమర్జనాలు చేయాలని తెలిపారు.



అందరూ ఐకమత్యంతో ఒకటిగా ఉంటూ గణనాథుని భక్తి పట్ల బాధ్యత వహిస్తే ఆ సిద్ధి వినాయకుని ఆశీస్సులు ఎల్లవేళలా మన వెంటే ఉంటాయని తెలిపారు. ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్, స్టాఫ్ సిబ్బంది పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పీ గ్యాస్ డీలర్ విష్ణువర్ధన్‌రెడ్డి, అంజిబాబు, హరిశ్వర్, అర్చకులు కేతాకీ లింగం, మహిళలు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేసుకోవాలి

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో నిమజ్జనం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని పోలీసులకు సహకరిస్తూ ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం రాజేంద్ర నగర్ సర్కిల్ జీహెచ్‌ఎంసీ పరిధిలోని బుద్వేల్ రైల్వే స్టేషన్, పద్మశాలి పురం, నేతాజీనగర్, కాటేదాన్‌లోని గణేష్ మండపాలను సందర్శించి, ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యం చేసిన ప్రథమ పూజ విగ్నేశ్వరున్ని పూజిస్తామని.. అన్ని కార్యాలు నిర్విఘ్నంగా సాగాలని ప్రార్థిస్తామన్నారు. విగ్నేశ్వరుని అనుగ్రహంతో అందరూ సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుధాకర్‌గౌడ్, మాధవరెడ్డి, కుమార్‌యాదవ్, శశి, సత్తయ్య, రాజు, చిరంజీవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



పోచారంను కలిసిన ప్రకాశ్‌గౌడ్

నవతెలంగాణ-రాజేంద్రనగర్



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారు లుగా శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

అన్నదానం

నవతెలంగాణ-మోమిన్‌పేట



మండలంలోని మొరంగపల్లి గ్రామంలో జోడు స్తంభాల వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అందరూ బాగుండాలని వినాయకుడిని గ్రామస్తులు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు పి.బాబు, పి.నాగరాజు, ఈ. గణేష్, పి.నర్సింలు, జె.అశోక్ పాల్గొన్నారు.

నవతెలంగాణ

వికారాబాద్

ఆదివారం | సెప్టెంబర్ 15 2024 | www.navatelangana.com

ఆగిరాల నర్సింహా రెడ్డికి సన్మానం



నవతెలంగాణ-దోమ

నల్గొండ-రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తి దారులు సహకార సంఘం డైరెక్టర్‌గా మం డల పరిధిలోని గూడూరుకు చెందిన ఆగిరాల నర్సింహా రెడ్డి ఎన్నికయ్యారు. అదేవిధంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి డైరెక్టర్‌గా అత్యధిక మెజారిటీతో గెలిచినందుకు నరసిం హారెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్‌గా ఎన్నికైన ఆగిరాల నర్సింహ్మారెడ్డి మాట్లా డుతూ..తనకు సహకరించి అత్యధిక మెజారిటీతో గెలిపించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శన



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహించే వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం శ్రీసాయి చరణ్ బృందంతో కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. గణేష్ కౌత్వం, జతిస్వరం, బృందావన నిలయం, దశావతార శబ్దం, మండూక శబ్దం, రుక్మిణి ప్రవేశ దరువు, అష్టపది, రామాయణ శబ్దం, దుర్గ తరంగం, హిందోళ తిల్లాన మొదలైన అంశాలను సాయి చరణ్, చక్రవర్తి, కుమారి ఐశ్వర్య, కుమారి చందన, కుమారి తేజస్వి ప్రఖ్యా, కుమారి స్నేహ, కుమారి సౌందర్యలు చక్కని అభినయం, తాళలయ సమ్మేళనంతో ప్రదర్శన ఇచ్చారు. ఆద్యంతం సందర్శకులను అలరించారు.

ఎర్ర సూర్యుడు ఏచూరికి ఊరురా ఘన నివాళులు

- ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం ప్రకటించిన సీపీఐ(ఎం) శ్రేణులు
- మహోన్నతమైన నేతను కోల్పోయామని ఆందోళన
- కమ్యూనిస్టు దిగజం లేరన్న వార్తను జీర్ణించుకోలేకపోతున్నా కామ్రేడ్లు
- ఆయన అడుగుజాడల్లో నడుస్తామని స్పష్టీకరణ
- ఏచూరి ఆశ్రయ సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేసిన ఎర్రన్నలు





నవతెలంగాణ-యాచారం

సీపీఐ(ఎం) అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరికి ఊరూరా కామ్రేడ్లు శనివారం ఘనంగా నివాళు లర్పించారు. ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన మృతి పట్ల సీపీఐ(ఎం) నాయకులు సంతాపాన్ని ప్రకటించారు. మండల పరిధిలోని చిన్నతుండ్ల, మంతన్ గౌరెల్లి, కుర్మిద్ద, సింగారం తదితర గ్రామాల్లో కామ్రేడ్ ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశంలో మహోన్నతమైన నేతను కోల్పోయామని సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు ఆవేదనను వ్యక్తం చేశారు. కామ్రేడ్ సీతారాం లేరన్న వార్తను కామ్రేడ్లు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆయన అడుగుజాడల్లో నడిచి ఏచూరి ఆశయ సాధన కోసం తామంతా కంకణ బద్ధులై కృషి చేస్తామని స్పష్టం చేశారు. కామ్రేడ్ ఏచూరికి రెడ్ సెల్యూట్ అంటూ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యుడు పి అంజ య్య, పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యుడు చందునాయక్, మండల కమిటీ సభ్యుడు తావునాయక్, ఐద్వా మండల కార్యదర్శి మస్కుఅరుణ, అధ్యక్షురాలు పెరుమాండ్ల ఉమా, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు మస్కు చరణ్, వివిధ గ్రామాల సీపీఐ(ఎం) నాయకులు వినోద్, ఉపేందర్, సుధాకర్, సానుభూతి పరులు తదితరులు పాల్గొన్నారు.





చల్లా నరసింహారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షల వెల్లువలు



నవతెలంగాణ-కందుకూరు

డీఈఎఫ్ఈఐడీ చైర్మెన్ చల్లా నరసింహారెడ్డికి శనివారం మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు ఆయన నివాసంలో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి, మండల్ కో ఆర్డినేటర్ మొహ్మద్ అఫ్జల్ బేగ్, ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి సభావత్ లచ్యానాయక్, సూరసాని జైపాల్ రెడ్డి. మదన్‌పాల్‌రెడ్డి, అనేగౌని పాండుగౌడ్, ప్రశాంత్‌కుమార్, ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి, మహ్మద్ రహీమ్, తిమ్మాగాళ్ల మహేందర్ నాయకులు సయ్యద్ అజీజ్, గ్రామశాఖ అధ్యక్షులు గాదేకుమార్, గణేష్, రవి పాల్గొన్నారు.

కమ్యూనిస్టు ఉద్యమ నేత సీతారాం ఏచూరికి ఘన నివాళి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పగడాల యాదయ్య



నవతెలంగాణ-మంచాల

కమ్యూనిస్టు ఉద్యమనేత సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి భౌతికదేహానికి శనివారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారని రంగారెడ్డి జిల్లా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పగడాల యాదయ్య తెలిపారు. పార్టీ మండల కార్యదర్శి నాగిళ్ల శ్యామ్ సుందర్, జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి శ్రీనివాస్ రెడ్డి, దాత్‌పల్లి పార్టీ శాఖకార్యదర్శి శ్రీను తదితరులు ఉన్నారు.

అన్నదాన కార్యక్రమంలో చందుయాదవ్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

గణేష్ నవరాత్రుల్లో భాగంగా శనివారం ప్రేమ్‌నగర్ బిబ్లాక్ కన్న రావ్, బస్తిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద అన్నదానంలో ముఖ్యఅతిథులు గంగుల చంద్రశేఖర్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రసూల్, జి.సంతోష్. గణేష్‌యాదవ్. శ్రావణ్ కాలనీవాసులు. కర్ణాటక రాజు, రహీం, కృష్ణ యాదవ్ హర్షవర్ధన్‌రెడ్డి, సత్తిబాబు, రవి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గురువులను పూజించండి

- లయన్, డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మహేంద్రకుమార్ రెడ్డి



నవతెలంగాణ-కందుకూరు

గురువులను ప్రతి ఒక్కరూ పూజించాలని లయన్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ జి.మహేంద్ర కుమార్ రెడ్డి అన్నారు. లయన్స్ జిల్లా 320 ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన సందర్భంగా నిర్వహించే జిల్లా ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం నగరంలోని నాగోల్‌లోని పీబీఆర్.కన్వెన్షన్‌లో శనివారం జరిగింది. లయన్ గుర్రం పాండయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా గవర్నర్ డాడి కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా డాక్టర్ కసిరెడ్డి వెంకటరెడ్డి విశిష్టఅతిథిగా విచ్చేసి 180 మంది ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. లయన్ కందుకూర్ సహకారంతో రెండో ఎస్‌వీడీజీ సురేష్, యాదయ్యగౌడ్, క్లబ్ అధ్యక్షులు ఎస్ విఠల్‌రెడ్డి, కార్యదర్శి తీగల జగదీశ్వర్ రెడ్డి కోశాధికారి కే వెంకటేశ్వర్లు గుప్తా, పీఆర్‌టీఈ మండల బాధ్యులు బుచ్చయ్య గుప్తా ఉన్నారు.



జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మండలంలో నెంబర్ ప్లేట్ లేని వాహనాల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారని ఎస్ఐ ఆనంద్ కుమార్ తెలిపారు. నెంబర్ ప్లేట్ లేని సుమారు 30 టూ వీలర్, 3 వీలర్, 4 వీలర్ వాహనాలను సీజ్ చేసి జరిమానా విధించారన్నారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. విధిగా హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలను పాటించా లని సూచించారు.

నవతెలంగాణ-దోమ

మంచాల కేజీబీవీలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు నూతన భవనం నిర్మించాలి



- స్పెషల్ ఆఫీసర్ సి.శ్రీలత
- ఇంటర్మీడియట్‌లో స్టేట్‌లో టాప్ 10లో మంచాల కేజీబీవీ
- జిల్లాలో మొదటి ర్యాంకు

నవతెలంగాణ-మంచాల

మంచాల కేజీబీవీ ఇంటర్మీడియట్ విద్యార్థులకు నూతన భవనం నిర్మించాలని స్పెషల్ ఆఫీసర్ సి.శ్రీలత కోరారు. శనివారం అమె మాట్లాడుతూ..రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన స్పెషల్ ఆఫీసర్స్ మీటింగ్‌లో రంగారెడ్డి జిల్లాలోని మండల కేజీబీవీ ఇంటర్మీడియట్‌లో స్టేట్ టాప్ 10లో ఉందని జిల్లాలో 100 శాతం విద్యార్థులు పాస్ అయ్యారని ఆ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, కమిషనర్ ఎస్‌వి.నర్సింహరెడ్డి చేతుల మీదుగా తాను ప్రశంసాపత్రం అందుకున్నారని తెలిపారు. ఈ సంవత్సరం కూడా 100 శాతం విద్యార్థులు పాస్ అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. 6,7,8,9,10 విద్యార్థుల, ఇంటర్మీడియట్ విద్యార్థులకు భవనం సరిపోవడం లేదన్నారు. విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాఠశాలలో ఖాళీ స్థలం ఉందన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు నూతన భవనం నిర్మించాలని కోరారు.



ప్రశాంతంగా వినాయకుడి నిమజ్జనం జరుపుకోవాలి



- మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్
- ఎబ్బనూరు చెరువు దగ్గర నిమజ్జనం ఏర్పాట్లు పర్యవేక్షణ

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

ప్రశాంతంగా వినాయకుడి నిమజ్జనం జరుపుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. మంగళవారం జరగబోయే వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వికారాబాద్ పట్టణ ప్రజలందరూ సహకరించాలని మంగళవారం మధ్యాహ్నం 3 గంటల లోపే న్యూ గంజ్‌కు గణనాథులు వచ్చేలా చూడాలని శనివారం నిమజ్జనం రూట్ మ్యాప్‌ను పరిశీలిస్తూ.. పట్టణంలోని వివిధ వార్డులతో పాటు ఎబ్బనూరు చెరువు దగ్గర చేసిన నిమజ్జనం ఏర్పాట్లను చైర్ పర్సన్ ఉత్సవ కమిటీ నాయకులు, మున్సిపల్ అధికారులు, పోలీస్ అధికారులు, ఆర్అండ్‌బి, ఎలక్ట్రికల్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ నిమజ్జనం ఏర్పాట్లు పగడ్బందీగా నిర్వహించాలని ఎక్కడ ఎలాంటి ఆటంకమూ కలగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. రోడ్ల మరమ్మతు పనులు, విద్యుత్ వైర్లు కిందకి ఉండడం, షార్ట్ సర్క్యూట్ లాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని కోరారు. అలాగే ఎబ్బనూరు చెరువు దగ్గర గణనాథుల నిమజ్జనం కోసం మున్సిపల్ నిధులతో 2 క్రేన్లు, భారీ కెట్స్, లైటింగ్ ఏర్పాటు చేశారని చైర్ పర్సన్ తెలిపారు. నిమజ్జనం సమయంలో చెరువు దగ్గర ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి, ఉత్సవ కమిటీ కన్వీనర్ కృష్ణ పంతులు, ఉత్సవ కమిటీ నాయకులు కే.పి రాజు, వివేకానంద్ రెడ్డి, కమిషనర్ జాకీర్ అహ్మద్, డీఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి, సీఐ నాగరాజు, ఎలక్ట్రికల్ ఏఈ పూర్ణచంద్రావు, ఆర్అండ్‌బి వర్కింగ్ స్పెక్టర్ నర్సింలు, విశ్వహిందూ పరిషత్‌సభ్యులు సాగర్, ప్రభు, మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



అనుభవంతోనే వృత్తి నైపుణ్యం సాధ్యం



- వృత్తి పట్ల విశ్వాసం, నిర్వహణలో నిబద్ధత, అంకితభావం ఎదుగుదలకు దోహదపడతాయి
- ఐఐఆర్ఎం స్నాతకోత్సవంలో ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ టి.రబి శంకర్

నవతెలంగాణ-మియాపూర్

ఏ రంగంలోనైనా డిగ్రీలతోనే విద్యార్థులు నిపుణులు కాలేరని, తాము ఎంచుకున్న రంగంలోని విషయాలను అధ్యయనం చేయడం, పరస్పర చర్చలు, అనుభవంతోనే నైపుణ్యం సాధ్యమౌతుందని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బిఐ) డిప్యూటీ గవర్నర్ టి. రబిశంకర్ అన్నారు. ఇన్సూరెన్స్, రిస్క్ మేనేజ్‌మెంట్ అంత సులభమైన విషయాలు కావని, ఈ వృత్తి పట్లవిశ్వాసం నిర్వహణలో నిబద్ధత, అంకితభావం వారి ఎదుగుదలకు దోహదపడతాయన్నారు. ఐఆర్‌డీఏఐ, తెలంగాణ ప్రభుత్వం సంయుక్త సౌజన్యంతో కొనసాగుతున్న ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్సూరెన్స్ అండ్ రిస్క్ మేనేజ్ (ఐఐఆర్ఎం) స్నాతకోత్సవం అత్యంత ఘనంగా శనివారం గచ్చిబౌలిలో జరిగింది. సభలో ఐఐఆర్ఎం డైరెక్టర్ అటను కె.దాస్ స్వాగతోపన్యాసం చేయగా ఐఆర్ (ఫైనాన్స్, ఇన్‌వెస్ట్ మెంట్) సభ్యులు, ఐఐఆర్ఎం డైరెక్టర్ రజ్ కుమార్ సిన్హా, ఆర్‌బీఐ రీజినల్ డైరెక్టర్ కమల్ పట్నాయక్, ఐఆర్‌డీఏఐ శాశ్వతసభ్యులు బి.ఇసి.పట్నాయక్, ఐఆర్‌డీఏఐ సభ్యులు సత్యజిత్ త్రిపాఠి, ఎస్‌బిఐ లైఫ్ తెలంగాణ రీజినల్ డైరెక్టర్ అభిషేక్ ఖర్ మజుందార్ తదితరులు పాల్గొన్నారు. సంస్థలో 2022 2024 విద్యా సంసవత్సరంలో వివిధ కోర్సులలో గ్రాడ్యుయేషన్ పూర్తిన విద్యార్థులకు డిగ్రీలను, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలను రబి శంకర్ అందజేశారు. ఈ సందర్భంగా టి. రబి శంకర్ మాట్లాడుతూ జీవితంలో వృత్తిలో సమస్యలను ఎదుర్కొవడం కళాశాలలో పాఠ్యాంశాలను విని నేర్చుకున్నంత, పరీక్షలు రాసి ఉత్తీరుణలైనంత సులభం కాదని, ఎంత ఎక్కువ పనిచేస్తే అంత అనుభవాన్ని సాధించడానికి వీలవుతుందన్నారు. మార్కెట్ రైతులు పండించిన ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధర రాదని, అయినా వారు సాగు చేస్తూనే ఉంటారని, ఇంత క్లిష్టమైన సమస్యను అర్థం చేసుకోవడం ఎంతో ముఖ్యమని విద్యార్థులకు ఆయన ఉదహరించారు. బీమా రంగంలో పనిచేసే వారు కేవలం తమ లాభాల కోసమే కాకుండా వినియోగదారుల ప్రయోజనాలను కూడా దృష్టిలో ఉంచుకుని సరి కొత్త స్కీమ్స్ రూపొందించిడానికి ఆలోచనలు చేయాలని ఆయన విద్యార్థులకు ఉద్బోధించారు. తమకు పెద్ద హెూదా వచ్చిన అనంతరం కొత్త ఆలోచనలు చేయాలనుకోవడం కాకుండా వత్తి చేపట్టినప్పటి నుంచే ఇలాంటి సృజనాత్మక ఆలోచనలు చేయాలని, అప్పుడే వృత్తిలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. ఈ రంగంలో పనిచేసే వారు లీడర్లుగా ఎదగాలనుకుంటే తమతో పనిచేసే సహచరులను కూడా తమతో పాటు ఉన్నత స్థానాలకు తీసుకుపోవాలన్నారు. డైరెక్టర్ కె.దాస్ స్వాగతోపన్యాసం చేస్తూ బీమా రంగంలో 2030 నాటికి 25 వేల మంది నిపుణుల అవసరముంటుందని అంచనా వేశారన్నారు. ఈ అవసరాలకు, డిమాండ్‌కు అనుగునంగా తమ ఇనిస్టిట్యూట్ వచ్చే ఏడాది నుంచి కొత్త కోర్సులను ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించారు. సంస్థలో వందశాతం ఉద్యోగ వకాశాలు ఉన్నాయని, ఇటీవల అమెరికాలో ఐఐఆర్ఎంకు చెందిన నలుగురు విద్యార్థులు ఇన్సూరెన్స్, రిస్క్ మేనేజ్ మెంట్ వర్క్‌షాప్ విజేతలుగా నిలవడం గర్వకారణమన్నారు

చంద్రబాబు నాయుడిపై నిందలు మోపడం తగదు

- కొడాలి రవికుమార్

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

బీఆర్ఎస్‌లోని ఎమ్మెల్యేల మధ్య జరుగుతున్న వివాదం సందర్భంగా ప్రెస్‌మీట్‌లో కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ..టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును అసందర్భంగా తీసుకొచ్చి మాట్లాడిన మాటలను తెలంగాణ తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండి స్తున్నట్లు పార్టీ రాష్ట్ర నాయకులు కొడాలి రవికుమార్ తెలిపారు. బీఆర్ఎస్‌లో కౌశిక్ రెడ్డి, గాంధీల మధ్య జరుగుతున్న వివాదాల మధ్యలోకి చంద్రబాబు ప్రస్తావన తీసుకొచ్చి నిందలు మోపడం సిగ్గుచేటని, కౌశిక్‌రెడ్డి బుద్ధి హీనతతో, జ్ఞాన హీనతతో మాట్లాడుతున్నారని మండి పడ్డారు. బీఆర్ఎస్ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి చంద్రబాబు ప్రస్థావన తీసుకురావడం ఆ పార్టీకి అలవాటుగా మారిందన్నారు. చంద్రబాబుకు సంబంధం లేని విషయాల్లో చంద్రబాబు పై నిందలు మోపి చంద్రబాబు ప్రతిష్ఠను దెబ్బతీసి, తద్వారా తెలుగుదేశం పార్టీని దెబ్బతీయాలనే నీచ రాజకీయాలు చేసిన చరిత్ర బీఆర్ఎస్‌ది అన్నారు. నిన్నటి దాకా మీరు జగన్ మోహన్‌రెడ్డి డ్కెరెక్షన్‌లో పని చేశారా? వరదల వల్ల ఆంధ్రప్రదేశ్‌లో తీ వ్ర నష్టం జరిగి వారిని ఆదుకునే పనిలో తమ నాయకుడు శ్రమిస్తుంటే ఇటువంటి వివాదాలలోకి అయనను లాగడం ఎంత వరకు సబబో కౌశిక్ రెడ్డి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. హైదరాబాద్, సికింద్రా బాద్‌తోపాటు సైబరాబాద్‌ను అభివృద్ధి చేసి మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచ దిగ్గజ కంపెనీలను హైదరాబాద్‌కు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదే నన్నారు. మీ రాజకీయ వివాదాలలోకి అన వసరంగా తమ నాయకుడిని తీసుకొచ్చి మరోసారి మా ట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.



నియోజకవర్గం బాలాపూర్‌లో గణనాథుడిని మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మెన్ మది కరుణాకర్ రెడ్డి, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మెన్ మద్ది కరుణాకర్ రెడ్డి, శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ఘనస్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. వారు మాట్లాడుతూ.. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గణనాథుని వేడుకున్నట్టు తెలిపారు.

నవతెలంగాణ-మహేశ్వరం

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునికి సన్మానం



నవతెలంగాణ-యాచారం

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మెన్ చల్ల నరసింహారెడ్డి పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్‌లో ఉన్నతమైన పదవులు పొంది ప్రజలకు సేవలందించాలని వేడుకున్నారు. పేద, బలహీనవర్గాల ప్రజలకు సేవలందించే విధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు రాచర్ల వెంకటేశ్వర్లు, రామావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ నాయకులు అమృతసాగర్, జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
రంగారెడ్డి - వికారాబాద్
ఆదివారం | సెప్టెంబర్ 15 2024 | www.navatelangana.com

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం



నవతెలంగాణ-ఆమనగల్

లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో శనివారం పలు ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సమాజానికి మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులని కొనియాడారు. ఈ సందర్భంగా మురళీధర్ రెడ్డి, రహీం, సుదర్శన్ రెడ్డి, విష్ణుమూర్తి, అరుణ, కిరణ్మయి తదితరులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి, జిల్లా చైర్మెన్లు ఓంకారం, జూలూరి రమేష్, ఎం.అంజయ్య, కోశాధికారి గుజ్జరి నరసింహ, పీఆర్ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశం



నవతెలంగాణ-కొందుర్గు

కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడెం మండలాల సంబంధించి ధర్మసమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. కొందుర్గు మండల కన్వీనర్ దప్పు రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు, కార్యదర్శి, రీజినల్ ఇన్‌చార్జి దుర్గా ప్రసాద్ మహారాజ్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ విస్తరణ, గ్రామ కమిటీలు, పార్టీ ప్లీనరీ, సభ్యత్వాలు నమోదు చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధులై సిద్ధంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు భిక్షపతి, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ రాకేష్, కో-కన్వీనర్ మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పెంటయ్య, మీడియా ఇన్‌చార్జి నరేష్, శ్రీను, రెండు మండలాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు

- రూ.43 లక్షలతో ఫర్నిచర్ బోర్డులు గ్రీనరీ ఏర్పాటు
- రూ.35 లక్షలతో ఏడు శ్మశాన వాటికలు
- రూ.3 కోట్లతో పార్కుల అభివృద్ధి
- తాండూరు మున్సిపల్ డీఈ మణిపాల్



నవతెలంగాణ-తాండూరు

తాండూరు మున్సిపల్‌లో కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తాండూరు మున్సిపల్ నూతన డీఈ మణిపాల్ తెలియజేశారు. నవ తెలంగాణ ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్‌లో జరుగుతున్న పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. 14 ఫైనాన్స్ నిధులతో 28 రకాల పనులు 71 లక్ష 50 వేల రూపాయలతో కొనసాగుతున్నాయన్నారు. 35 లక్షల రూపాయలతో ఏడు శ్మశాన వాటికలను నిర్మిస్తున్నట్టు తెలిపారు. మూడు కోట్ల రూపాయలతో మున్సిపల్ పరిధిలోని ఏడు పార్కుల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అదే విధంగా 15 వ ఫైనాన్స్ నిధులతో కోటి 24 లక్షల రూపాయలతో 27 రకాల పనులు కొనసాగుతున్నాయన్నారు. ఇందులో సీసీరోడ్లు మురుగు కాలువలు ఉన్నాయని అన్నారు. 43 లక్షల రూపాయలతో మున్సిపల్‌లో కొత్త ఫర్నిచర్ బోర్డులు గ్రీనరీ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాయల్ కౌంటర్ దగ్గర 21 లక్షల రూపాయలతో మురుగు కాలువ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 50 లక్షల రూపాయలతో డీసీఎం ట్యాంకర్ ట్రాక్టర్‌ను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రెండు కోట్ల 76 లక్షల రూపాయలతో 55 రకాల పనులను సీసీరోడ్లు నిర్మించనున్నట్టు తెలిపారు. తాండూరులో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను త్వరలో పూర్తి చేస్తామన్నారు.

సదానందగౌడ్ కుటుంబ సభ్యులకు ఎంపీ పరామర్శ



నవతెలంగాణ-కొత్తూరు

కొత్తూరు మున్సిపాలిటీ పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు సదానంద్‌గౌడ్ సోదరుడు రఘునందంగౌడ్ కుమారుడు శ్రీధర్‌గౌడ్ ఇటీవల ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ శనివారం వారి నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. ఆమె వెంట బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్రవల్లి నాగరాజుచారి, రాజేందర్‌గౌడ్, మల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, ఇస్నాతి శ్రీనివాస్, మోహన్‌సింగ్, గోవర్ధన్‌గౌడ్, చేగు సుధాకర్, అత్తాపురం మహేందర్‌రెడ్డి, అరవింద్, రాఘవేందర్ గుప్త, వేణుగోపాల్ చారి, సురేందర్, రవి తదితరులున్నారు.

యెన్కెపల్లిలో ఆకర్షణీయమైన గణేష్ మండపాలు



నవతెలంగాణ-మొయినాబాద్

గణేష్ నవరాత్రులు వచ్చాయంటే వివిధ రకాల గణేష్ ప్రతిమలను మండపాల్లో ప్రతిష్ఠించడం చూస్తూ ఉంటాం. చూడగానే అబ్బుర పరిచే విధంగా గణ నాథులను రంగురంగుల అలంకారణలో తయారు చేస్తుంటారు. అటువంటిది మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో, యెన్కెపల్లి అనుబంధ గ్రామమైన జీవన్‌గూడ లో వివిధ బస్తీల్లో రకరకాల ఆకారంలో ఉన్న విఘ్నేశ్వరులను చూసి ఆశ్చర్య పోతున్నారు. గ్రామంలో రకరకాల ఆకారంలో తయారుచేసిన గణ పతు లను బాగుందని ప్రశంసిస్తున్నారు. ప్రతి గల్లీగల్లీలో వినాయక మండపాలు ఎన్ని ఉన్నా ఐక్యమత్యంగా ఉంటూ, ఒకే రోజూ నిమజ్జనం జరుపు కుంటారు. ఈ విషయంపై యెన్కెపల్లి గ్రామస్తుల ఐక్యతపై చుట్టుపక్కల ఉన్న గ్రామస్తులు అభినందిస్తున్నారు.

లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

- ఆమనగల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ కుమార్
- ఉప్పల రాములు యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-ఆమనగల్

లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ సేవలు ప్రశంసనీయమని ఆమనగల్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.ప్రమోద్ కుమార్ అన్నారు. లయన్స్ క్లబ్ సభ్యులు ఉప్పల రాములు యాదవ్ ఆధ్వర్యంలో తన తండ్రి జంగయ్య యాదవ్ జ్ఞాపకార్థం శనివారం ఆమనగల్ పట్టణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సీఐ ప్రమోద్ కుమార్ హాజరై మాట్లాడారు. తన తండ్రి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించిన రాములు యాదవ్‌ను సీఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జిల్లా చైర్మెన్లు యం.చంద్రశేఖర్, బి.యాదయ్య, పీఆర్ఓ పాషా, సభ్యులు కొండల్ రెడ్డి, పాండు రెడ్డి, కొరివి వెంకటయ్య, ఎంగలి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సారా రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుతాం

- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బద్యానాద్ చౌహాన్
- ఆమనగల్ ఎక్సైజ్ పరిధిలో సారా తయారీపై ఉక్కుపాదం
- నాటు సారా, బెల్ట్ షాపులు, అక్రమ మద్యం అమ్మకాలపై 394 కేసులు
- 1,248 సభ్యులతో 17 గీత కార్మికుల సంఘాలు
- ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో 26 కేసులు, 550 లీటర్ల లిక్కర్ ధ్వంసం





నవతెలంగాణ-ఆమనగల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గుడుంబా, గాంజ రహిత సమాజాన్ని తీర్చిదిద్దడంలో భాగంగా ఆమనగల్ ఎక్సైజ్ పరిధిలోని ఆమనగల్, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల ప్రాంతాన్ని సారా రహిత ప్రాంతంగా చేసేందుకు కృషి చేస్తున్నట్టు ఆమనగల్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాద్ చౌహాన్ అన్నారు. 2023 జులై 1న ఆమనగల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా విధుల్లో చేరిన తాను గత 14 నెలలుగా చేపట్టిన వివిధ కార్యక్రమాలు, నమోదు చేసిన కేసులు తదితర అంశాలను నవతెలంగాణతో పంచుకున్నారు.

-అక్రమ మద్యంపై 394 కేసులు..

ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఎక్సైజ్ పరిధిలోని ఆమనగల్ కడ్తాల్ తలకొండపల్లి మాడ్గుల మండలాల్లో విస్తృతంగా దాడులు నిర్వహించి నాటు సారా తయారీ, బెల్ట్ షాపుల నిర్వాహణ, అక్రమ మద్యం అమ్మకాలపై మొత్తం 394 కేసులు నమోదు చేసి పలువురిని స్థానిక తహసీల్దార్‌ల ఎదుట బైండోవర్ చేసినట్టు వివరించారు. దాడుల్లో భాగంగా వివిధ ప్రాంతాల్లో సారా తయారి కోసం నానపెట్టిన వేల లీటర్ల బెల్లం పానకాన్ని గుర్తించి ధ్వంసం చేశామన్నారు.

-ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో..

గతేడాది జరిగిన శాసనసభ ఎన్నికలతో పాటు ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికలు సజావుగా జరిగేందుకు కృషి చేశామన్నారు. సంబంధిత అధికారుల సలహాలను పాటిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాట్లతో వివిధ రూపాల్లో 26 అక్రమ మద్యం కేసులు నమోదు చేసి 550 లీటర్ల లిక్కర్లను ధ్వంసం చేసి ఎన్నికల సమయంలో మద్యం పంపకాలను నిలువరించినట్టు వెల్లడించారు.

-17 గీత కార్మికుల సంఘాలు..

ఆయా మండలాల పరిధిలో 1,248 సభ్యులతో కూడిన 17 గీత కార్మికుల సంఘాలకు లైసెన్సులు ఉండగా ప్రస్తుతం వారిలో వెయ్యి మందికి పైగా గీత వృత్తిని కొనసాగిస్తున్నట్టు వివరించారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న పలు సంఘాలకు లైసెన్సులు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. గీత కార్మికుల జీవనోపాధిని పెంపొందించడంలో భాగంగా ఇటీవల జరిగిన వన మహోత్సవం కార్యక్రమంలో ఎంపిక చేసిన గ్రామాల్లో 20,500 ఈత, ఖర్జూర మొక్కలు నాటినట్టు చెప్పారు.



-సారాను నిషేధించేందుకు అవగాహన..

నాటు సారా తయారీ, ఇప్పపువ్వు, పట్టిక, బెల్లం అమ్మకాలను నిలువరించేం దుకు మైసిగండితో పాటు ఎంపిక చేసిన పలు గ్రామాల్లో పెద్ద ఎత్తున అవగాహనా సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యం చేశారు. వర్తక సంఘం సభ్యులతో సమావేశాలు నిర్వహించి అన్ని కిరాణ షాపుల్లో ఎక్సైజ్ నిబంధనలు అమలు చేయాలని ఆదేశించారు. అనుమతులు లేకుండా ఫంక్షన్‌హాల్స్‌లో, ఫాంహౌస్‌ల్లో చట్టవిరుద్ధంగా మద్యం వాడకాన్ని వినియోగిస్తే కార్యక్రమ నిర్వాహకులతో పాటు ఫంక్షన్ హాల్స్ ఓనర్లపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ నేపథ్యంలో 14 కు పైగా ఈవెంట్ల నిర్వాహణకు చట్టబద్ధంగా అనుమతులు ఇచ్చామన్నారు. అక్రమంగా సారా, బెల్లం, మద్యం తరలిస్తున్న 17 ఆటో, మోటర్ సైకిల్ తదితర వాహనాలను సీజ్ చేశారు. అదేవిధంగా సంబంధిత అధికారుల ఆదేశాల మేరకు ఇటీవల 10 వాహనాలను వేలం వేయగా వచ్చిన రూ.2,11,810 లు ప్రభుత్వ ఖజానాలో జమ చేయడం జరిగింది. ప్రస్తుతం ఎక్సైజ్ స్టేషన్‌లో 27 సీజ్ చేసిన వాహనాలు ఉన్నాయని సీఐ బద్యానాద్ చౌహాన్ వివరించారు. సారా తయారీ, అమ్మకాలతో పాటు బెల్టు షాపులను అరికట్టడంలో ప్రజలు తమవంతు సహకారం అందించాలని ఆయన కోరారు. ఆమనగల్ ఎక్సైజ్ కార్యాలయం పరిధిలో తనతో పాటు ముగ్గురు ఎస్‌ఐలు, 12 మంది కానిస్టేబుళ్ల విధులు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.





పోరాట చరిత్రను వక్రీకరిస్తే సహించం

- తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ విధానాలను తిప్పి కొట్టండి
- తెలంగాణ సాయుధ పోరాటాన్ని పాఠ్య పుస్తకాల్లో పొందు పరిచాలి
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.బాలమల్లేష్



నవతెలంగాణ-తాండూరు

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ విధానాలను తిప్పికొట్టాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాలమల్లేష్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో సీపీఐ పార్టీ వికారాబాద్ జిల్లా, కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా తెలంగాణ ప్రాంత ప్రజలకు, స్వేచ్ఛ, స్వాతంత్రాలు అందించిన పోరాటాన్ని బీజేపీ అవమాన పరుస్తుందన్నారు. భూమి కోసం, భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం కొనసాగించిన పోరాటాన్ని , చరిత్రను తప్పుదోవ పట్టిస్తూ బీజేపీ విమోచన దినమని ఇది ముస్లిం రాజు హిందూ ప్రజలకు మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తూ కపట నాటకాన్ని చేస్తుందని దుయ్యబట్టారు. ఆ పోరాటానికి పిలుపునిచ్చిన మగ్దూం మొయినుద్దీన్ , రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి తమ పార్టీ నేతలనే విషయాన్ని బీజేపీ గుర్తుంచుకోవాలన్నారు. ఆ పోరాటం కమ్యూనిస్టు నాయకుల, కార్యకర్తల రక్త తర్ప ణంతో, వేల మంది ప్రాణత్యాగాలతో, తెలంగాణ రాచరిక పాలన నుంచి విముక్తి చేశారని, దీనిని వక్రీ కరిస్తే సహించబోమని హెచ్చరించారు. ఏ ప్రభు త్వాలైనా 17 సెప్టెంబర్ విషయమై కపట నాట కాలు ఆడుతున్నాయన్నారు .ఈ చరిత్రను మార్చడం ఈ ప్రభుత్వాలకు సాధ్యం కాదన్నారు. ఇప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఈ దినాన్ని అధికారికంగా, విలీన దినంగా గుర్తించాలన్నారు. జిల్లా కార్యదర్శి విజయ లక్ష్మి పండిత్ మాట్లాడుతూ.. పాఠ్య పుస్త కాలలో కూడా తెలంగాణ సాయుధ పోరాటాన్ని పొందు పరిచి తద్వారా ఈ ప్రాంత మన నేటి విద్యార్థులు భావితర పౌరులకు, ఒక స్ఫూర్తిని, నిజాయితీని, ధైర్యాన్ని నింపుతాయన్నారు. అంతే కాకుండా రాష్ట్రం కోసం, దేశం కోసం ప్రజల కోసం, తమ బాధ్యతను గుర్తింపజేస్తాయన్నారు. తాండూర్ పట్టణంలో కూడా 17 సెప్టెంబర్ ఘనంగా జరుపుతామని, జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి తాండూర్‌కి రావాలని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా సమస్యలపై పోరాటాలను నిర్మిద్దామని కౌన్సిల్ సమావేశంలో పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, బషీర్ అహ్మద్, జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి రవీందర్ , కార్యవర్గ సభ్యులు పీర్ మహ మ్మద్ వెంకటేష్, మునీర్ అహ్మద్, అనంతయ్య, అబ్దుల్లా, సురేష్, బిచ్చన్న, రాజు, శ్యామ్ జగదాంబ, నసీమా బేగం, పున్నెమ్మ తదితరులు పాల్గొన్నారు.



ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- నెంబర్ ప్లేట్లు లేని వాహనాలతో తిరిగితే కేసులు చేస్తాం
- పట్టణ సీఐ సంతోష్ కుమార్

నవతెలంగాణ-తాండూరు

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తాండూరు పట్టణ సీఐ సంతోష్ కుమార్ అన్నారు. శనివారం తాండూరు పట్టణ కేంద్రంలో వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదుట ప్రధాన చౌరస్తాలలో నెంబర్ ప్లేట్ లేని మోటార్ సైకిళ్లను తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. తాండూరు పట్టణ సిఐ సంతోష్ కుమార్ ఇన్‌స్పెక్టర్ తాండూర్ సిబ్బందితో వాహనాల తనిఖీ (స్పెషల్ డ్రైవ్) నిర్వహించారు.ఈ సందర్భంగా నెంబర్ ప్లేట్ లేని 16 మోటార్ సైకిళ్ళకు నెంబర్ ప్లేట్ వేయించి, కేసు నమోదు చేసి జరిమానా విధించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. నెంబర్ ప్లేట్ లేని వాహనాలతో తిరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా ద్విచక్ర వాహనంపై తిరిగే వారందరూ తప్పనిసరిగా హెల్మెట్లను ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

అన్నదానం మహాదానం

- బీఆర్ఎస్ యువనాయకులు నల్లవోలు నరేందర్‌రెడ్డి





నవతెలంగాణ-కొత్తూరు

అన్నం పరబ్రహ్మ స్వరూపం, అన్ని దానాల కెళ్ల అన్నదానం మహాదానమని బీఆర్ఎస్ యువ నాయకులు నల్లవోలు నరేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని సిద్దాపూర్‌లో భగత్‌సింగ్, స్వయం కృషి యువజన సంఘాల వినాయక మండపం వద్ద శనివారం ఆయన ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక మండప నిర్వాహకులు వారిని ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్థిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొజ్జ శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, మల్లేష్, టోనీ, జనార్ధన్ చారి, సురేష్, నరేష్, చెన్నయ్య, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్బిపల్లిలో గణేష్ నిమజ్జనోత్సవం..

- పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మే సత్యనారాయణ



నవతెలంగాణ-కొత్తూరు

మండలంలోని ఎస్బిపల్లి గ్రామంలోని 8వ వార్డులో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గణనాథుడు ఘనంగా పూజలు అందుకున్నాడు. ఎనిమిదోవ రోజు నిమజ్జనోత్సవం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ పాల్గొని పూజలు చేసి, నిమజ్జోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పంటలు సమృద్ధిగా పండి, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని వేడుకున్నట్టు తెలిపారు. గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో పీఎసీఎస్ డైరెక్టర్ ఎమ్మే అజయ్, జామకాయల కృష్ణయ్య, గజ్జల సత్తయ్య, జామకాయల నందు, శ్రీశైలం, మన్నే శివ, ఎమ్మె వినయ్ తదితరులు ఉన్నారు.

శంకర్‌పల్లిలో ఘనంగా వినాయక పూజలు





నవతెలంగాణ-శంకర్‌పల్లి

శంకర్‌పల్లి మున్సిపల్‌లోని మూడో వార్డులోని శ్రీనగర్ కాలనీలో ప్రతిష్ఠించిన వినాయకుని పూజా కార్యక్రమాలు శనివారం ఘనంగా నిర్వహించారు. పిల్లలు పెద్దలు ఎంతో భక్తితో ఉత్సాహంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం జయ చంద్ర, వడ్ల కృష్ణ, ప్రసాద్ రెడ్డి, రాజ్యలక్ష్మి (చిన్న)దొరోతి రమేష్, సంతోష్, శేఖర్ రెడ్డి, అనిల్‌లు కలసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మిప్రవీణ్ కుమార్, కౌన్సిలర్ వాణి ప్రకాష్ గుప్తా, చంద్రమౌళి, శ్రీపాల్ రెడ్డి, సంతోష్‌గౌడ్, మోహన్‌రెడ్డి, జయరాంరెడ్డి, అని శెట్టి సురేష్, సాయి కుమార్‌గౌడ్, శ్రీనివాస్ మహిళలు సునీత, సుశీల, సంధ్య, స్వప్న పింకీ, శారద, తదితరులు పాల్గొన్నారు.



సీఎంను కలిసిన ఆసిఫ్ అలీ

నవతెలంగాణ-ఆమనగల్

రేవంత్ రెడ్డి మిత్రమండలి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఆసిఫ్ అలీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిశారు. శనివారం హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించినట్టు ఆసిఫ్ అలీ తెలిపారు.

రాడికో సెక్యూరిటీ గార్డులపై దాడి చేసిన వారిపై కేసు నమోదు

నవతెలంగాణ-కొత్తూరు

కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ శివారులో ఉన్న రాడికో ఖైతన్ పరిశ్రమ సెక్యూరిటీగార్డులపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. శనివారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పరిశ్రమలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని సమాచారం రావడంతో బీఆర్ఎస్ నాయకులు దేవేందర్ యాదవ్, కౌన్సిలర్ శ్రీనివాస్, డ్రైవర్ లక్ష్మణ్‌లు శనివారం పరిశ్రమ వద్దకు వెళ్లారు. పరిశ్రమ గేట్ తెరువకపోవడంతో సెక్యూరిటీ గార్డు జైసింగ్, సూపర్‌వైజర్ భాస్కర్‌రావులపై దాడికి పాల్పడ్డారు. భాస్కర్‌రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

పెండింగ్ వేతనాలను చెల్లించాలి

- ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు టంగుటూరి నరసింహారెడ్డి



నవతెలంగాణ-షాద్‌నగర్

పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు టంగుటూరి నరసింహారెడ్డి అన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో షాద్‌నగర్ కమ్యూనిటీ ఆస్పత్రి ఎదుట మెడికల్ అండ్ ఔట్ సోర్సింగ్ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టంగుటూరి నరసింహారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని కమ్యూనిటీ ఆస్పత్రిలో 11 వేలు వేతనం ఇస్తే, షాద్‌నగర్ కమ్యూనిటీ ఆస్పత్రిలో కార్మికులకు రూ.10 వేలు మాత్రమే వేతనాలు ఇస్తున్నారని తెలిపారు. వేయి రూపాలు ఎందుకు కట్ చేస్తున్నారో అర్థం కావడం లేదని దానికి ఆస్పత్రి సూపరింటెండెంట్ సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. ఇప్పటికే రెండు నెలలుగా వారికి వేతనాలు రావడం లేదని ప్రతినెలా వేతనాలు వచ్చే టట్టు సూపరింటెండెంట్ చొరవ చూపాలని ఆయన కోరారు. పీఎఫ్, ఈఎస్ఐ ఇన్సూరెన్స్ హెల్త్ కార్డులు తదితర సౌకర్యాలని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు బాల్‌రాజ్, వేమారెడ్డి, మల్లేష్, పద్మ, సుజాత, కె.పద్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం





నవతెలంగాణ-షాద్‌నగర్

షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని గణేష్ మండపాలను మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి సందర్శించి గణపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ అగ్గనూర్ విశ్వం, పట్టణ అధ్యక్షులు కొంకళ్ళ చెన్నయ్య, అగ్గనూర్ బస్వం, కట్ట వెంక టేష్ గౌడ్,అందే మోహన్, రఘుమా రెడ్డి,యాదగిరి యాదవ్, చందులాల్, మురళీ మోహన్, అందే శ్రీకాంత్, శ్రీశైలం గౌడ్, సతీష్, రాజేష్‌గౌడ్, మార్గం రాజేష్, సాయికుమార్, నవీన్, తేజు, ప్రదీప్, వంశీ పాల్గొన్నారు.



కర్కల్ పహాడ్ వద్ద బస్సులు ఆపాలి

- స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని కర్కల్ పహాడ్ గేట్ వద్ద ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపేలా చూడాలన కోరుతూ శనివారం పలువురు స్థానిక నాయకులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంత కాలంగా కర్కల్ పహాడ్ వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపక పోవడం వల్ల ఎక్వాయిపల్లి, మద్రిపల్లి, ముద్విన్, చరికొండా, పల్లె చెలుకతండా, కర్కల్ పహాడ్ వాసుదేవ్ పూర్, కోనాపూర్ తదితర 10 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఎమ్మెల్యే ముందు వాపోయారు. ఈప్రాంతం నుంచి ఆమనగల్, కడ్తాల్ మండలాలకు వెళ్లాలనుకునే వారికి కర్కల్ పహాడ్ నుంచి వెళ్లాల్సి ఉంటుందని వారు వివరించారు. ఈ మేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి డిపో మేనేజర్‌తో ఫోన్ మాట్లాడారు. కర్కల్ పహాడ్ వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపాలని లిఖిత పూర్వకంగా ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన వారిలో ఎక్వాయిపల్లికి చెందిన పాలకుర్ల కరుణాకర్‌గౌడ్, ఏదుల రఘుపతి, ఎండి. మొమిన్, పాండు, కోనాపూర్ వెంకటేష్, జగన్, శేషు తదితరులు ఉన్నారు.

మహోన్నత శిఖరం కామ్రేడ్ సీతారాం ఏచూరి

- సీతారాం ఏచూరి ఆశయాలకు కంకణబద్ధులమవుతాం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు బుస చంద్రయ్య



నవతెలంగాణ-కొడంగల్

మహోన్నత వ్యక్తి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని ఆయన మరణం దేశ రాజకీయాలకే తీరనిలోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు బుస చంద్రయ్య ఎం.వెంకటయ్యలు అన్నారు. కొడంగల్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో సీతారాం ఏచూరి చిత్రపటానికి కోడంగల్ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏచూరి ఆశయాల సాధన కోసం కంకణ బద్ధులమవుతామని కామ్రేడ్ అదే తమ ఆశయ లక్ష్యమన్నారు. ఏచూరి మరణం సీపీఐ (ఎం) వామపక్షాలకే కాదు యావత్ దేశానికి తీరని లోటని ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశం ఒక్క రక్షకుని కోల్పోయిందని అన్నారు. గొప్ప సైదాంతిక, నిబద్ధతగల నేత మార్క్సిస్టు మేధావి ఉత్తమ పార్లమెంటేరియన్ సామాజిక ఆర్థిక రాజకీయాలపై అనర్గళంగా మాట్లాడగలిగిన ఏచూరి కన్ను మూయడం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నా మన్నారు. దేశం అత్యంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో ఆయన మరణంతో పెద్ద దిక్కును కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్యంతో ఢిల్లీలో కన్ను మూశారు ఏచూరి ఇక లేరు అన్న వార్తను జీర్ణించు కోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చెన్నైలో పుట్టి హైదరాబాద్‌లో పాఠశాల విద్యను అభ్యసించి ఢిల్లీలో జేఎన్‌యులో విద్యార్థి నేతగా ఎదిగిన ఆయన ఎమర్జెన్సీ సమయంలో ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీనే ప్రత్యక్షంగా ఎదుర్కొ న్నారని తెలిపారు. ఆ సమయంలో ఆయన జైలు జీవితం గడిపారని గుర్తు చేశారు. 1974లో ఎస్ఎఫ్ఐలో చేరిన ఏచూరి 50 ఏండ్ల తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలకు దశ దిశ నిర్దేశం చేశారని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమ సమయంలో పార్టీ సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు ఎప్పటికప్పుడు మార్గదర్శక చేస్తూ అండగా నిలిచారని గుర్తు చేశారు. అంతకుముందు విద్యుత్ పోరాటం, భూ పోరాటాల సందర్భంగా ఆయన విలువైన సూచనలు, సలహాలు ఇచ్చారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ చట్టం పోరాటం సందర్భంగా అండగా నిలబడ్డారని కొనియాడారు. ఏచూరి చూపిన బాటలో ప్రయాణించడం ద్వారా ఆయన ఆశయాల సాధనకు ప్రతినబూనాలని కోరారు. ఈ కార్య క్రమములో సీపీఐ(ఎం) నాయకులు అనంతయ్య, రాములు, సాయిలు, ఆంజనేయ, ప్రజా సంఘాల నాయకులు కొత్తూరు చంద్రయ్య, రమేష్ బాబు, బలరాం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



నవతెలంగాణ-కేశంపేట

సీఎం సహాయనిధి పేదల పాలిట ఒక గొప్ప వరం లాంటిదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామానికి చెందిన బాలుడు బండ కార్తీక్ చెవికి సంబంధించిన వైద్యం కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చెదురువెల్లి భాస్కర్‌గౌడ్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకువెళ్లాడు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి సీఎం సహాయ నిధి నుంచి రూ.3 లక్షల విలువజేసే ఎల్‌వోసిని మంజూరు చేయించి, శనివారం లబ్దిదారుని కుటుంబ సభ్యులకు అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ సర్కారు కృషి చేస్తున్నదని అన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎటువంటి కష్టమొచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం తానున్నానని భరోసాను ఇస్తున్నదన్నారు. ఆర్థిక స్థోమత లేక అనారోగ్యాల బారిన పడుతున్న పేదలకు కార్పొరేట్ వైద్యంతో స్వస్థత పొందేందుకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం ఎంతో తోడ్పాటు అందిస్తున్నదన్నారు. ఈ సందర్భంగా బాలుని వైద్యం కోసం సహకరించిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ గౌడ్‌కు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గూడ వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్, కాంగ్రెస్ నాయకులు వెంకటరెడ్డి, కొత్త శ్రీశైలం, దిద్దెల ముత్యాలు, బద్ధ మల్లయ్య, దిద్దెల జంగయ్య, ఆమీర్, ఆకుల రామకృష్ణ, సిలివేరి చంద్రయ్య, బద్ధ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



షుగర్, బీపీ పేషెంట్లకు క్రమం తప్పకుండా మందులు ఇవ్వాలి

- డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ వి.విజయలక్ష్మి

నవతెలంగాణ-షాద్‌నగర్

షుగర్, బీపీ పేషంట్లకు క్రమం తప్పకుండా మందులు ఇవ్వాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ వి.విజయలక్ష్మి అన్నారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చించోడులో ఉన్న కిషన్ నగర్ సబ్ సెంటర్‌ను ఆమె సందర్శించారు. వైద్యాధికారి జగదీష్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యమేళా ప్రోగ్రాంను డాక్టర్ విజయలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య మేళా ప్రోగ్రామ్‌కు వచ్చిన పేషెంట్లకు డాక్టర్ విజయలక్ష్మి స్వయంగా బీపీ పరీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిషన్ నగర్ గ్రామంలో ఉన్న బీపీ, షుగర్ పేషెంట్లకు నెలనెలా మందులు ఇవ్వాలని అక్కడి ఏఎన్ఎంలకు ఆదేశించారు. గ్రామంలో ఉన్న వారందరికీ కూడా ఆయుష్మాన్ భారత్ అబా కార్డులను క్రియేట్ చేసి ఇవ్వాలని వివరించారు. భారత ప్రభుత్వం అందజేస్తున్న ఆయుష్మాన్ భారత్ అబా కార్డు ఒక వ్యక్తికి ఒక సంవత్సరంలో ఐదు లక్షల రూపాయల వరకు ఫ్రీ ఇన్సూరెన్స్, ఆస్పత్రి ట్రీట్మెంట్‌కు ఉపయోగపడుతుందన్నారు. గ్రామంలో ఆధారు కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఆశాలతో అబా కార్డును క్రియేట్ చేయించుకోవాలని వివరించారు.అంతేకాకుండా సీజనల్ వ్యాధుల బారీన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, ఏఎన్ఎంలు సుగుణ,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



చరిత్రలో ఎర్రజెండా పోరాటం నిలుస్తుంది

- సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య
- చేవెళ్లలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాలు

నవతెలంగాణ-చేవెళ్ల

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాలు చరిత్రలో నిలిచి ఉంటాయని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. శనివారం చేవెళ్ల పట్టణంలో తెలంగాణ సాయుధ రహితంగా పోరాట 76వ వార్షికోత్సవ సభను సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నియోజకవర్గ ఇన్‌చార్జి కె. రామస్వామి అధ్యక్షతన స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పాల్గొని మాట్లాడుతూ...నాడు జరిగిన భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకే విముక్తి కోసం పోరాటం, గడీల పాలన నిజం దేశ్ ముఖ్‌ల నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించిన పోరాటం నేటికీ ప్రపంచ పోరాటాలకు స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వీరుల స్ఫూర్తితో ఉద్యమాలను కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. నిజాం, ముస్లిం కాబట్టి హిందువుల పోరాటమని చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ విలీన దినం జరపాలని డిమాండ్ చేయడం సిగ్గుమాలిన చర్య అని ఆయన మండిపడ్డారు. ఒక పార్టీ విలీన దినమని మరొక పార్టీ విద్రోహ దినమని తెలంగాణ సాయుధ పోరాటానికి సంబంధం లేని నాయకులు పార్టీలు జెండాలు ఇప్పుడు గొంతెత్తి మాట్లాడే నాయకులు ఆనాడు జరిగిన పోరాటంలో ఎక్కడ ఉన్నారని ఆయన నిలదీశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్నది కమ్యూనిస్టులని వారి ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ రైతంగా పోరాట స్ఫూర్తితో జిల్లాలో భవిష్యత్తులో మరెన్నో పోరాటాలు చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ప్రభులింగం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మండల కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి, సహాయ కార్యదర్శి ఎండి. మక్బూల్, శంకర్‌పల్లి మండల కార్యదర్శి ఎం. సుధీర్, సీనియర్ నాయకుడు గోపాల్‌రెడ్డి, గీత కార్మికుల సంఘం మండల కార్యదర్శి కృష్ణగౌడ్, ఏఐటీయూసీ నాయకులు యాదగిరి, జయమ్మ, లలిత, యాదమ్మ, వెంకటమ్మ, రమాదేవి, రఘు, నారాయణ, మధు పాల్గొన్నారు.

ఘనంగా చల్లా నరసింహ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కాంగ్రెస్ శ్రేణులు కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. నరసింహ రెడ్డి ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. అంతకు ముందు పలువురు నాయకులు హైదరాబాద్‌లోని తన నివాసానికి వెళ్లి, నరసింహ రెడ్డిని పూల మాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, మండల అధ్యక్షులు సబావత్ బిచ్యానాయక్, సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, కో-ఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, సీనియర్ నాయకులు జవాహర్‌లాల్ నాయక్, ఆమనగల్ తలకొండపల్లి మండలాల అధ్యక్షులు తెల్గమల్ల జగన్, డోకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, నాయకులు లక్పతి నాయక్, శ్రీకాంత్, యాదయ్య, లక్ష్మణ్ నాయక్, మంకీ శ్రీను, మహేష్, బాలరాజు, జహంగీర్ అలి పాల్గొన్నారు.



దళిత యువకుడిపై హత్యయత్నం చేసిన దుండగలను అరెస్టు చేయాలి

- దళిత బహుజన ఫ్రంట్ జిల్లా నేత సిద్ధిశ్వర్





నవతెలంగాణ-యాలాల

యాలాల మండలం ఎన్కేపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు నట్టల మనోహర్‌ను కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నం చేసిన దుండగులపైన ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేసి చేయాలని దళిత బహుజన ఫ్రంట్ వికారాబాద్ జిల్లా నేత సిద్ధిశ్వర్ డిమాండ్ చేశారు. శనివారం దాడి గురైన ఒక గంటలోనే వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీపీఎఫ్ నేత ఈశ్వర్ మాట్లాడుతూ దళిత యువకుడు మనోహర్‌ను అదే గ్రామానికి చెందిన బీసీలు హత్యాయత్నానికి పాల్పడిన దుండగలను తక్షణమే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించి, బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



నవతెలంగాణ-కొడంగల్

హైదరాబాద్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన నీటూరు పాఠశాల ఉపాధ్యాయులు చిమ్మ శరణ్, బోంరాస్ పేట్ పాఠశాల ఉపాధ్యాయులు కాశీపతి, కరణ్‌కోట్ పాఠశాల ఉపాధ్యాయులు వీరేశంలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, అవార్డులు ప్రదానం చేశారు.

లేబర్ కార్డులతో అనేక ప్రయోజనాలు

- ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మం



నవతెలంగాణ-శంకర్‌పల్లి

లేబర్ కార్డుల వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మం అన్నారు. శనివారం శంకర్‌పల్లి మండల మున్సిపల్ ప్రధాన చౌరస్తాలో ఐబీఎస్ లా కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో లేబర్ కార్మికులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐసీఎఫ్ఎఐ లా స్కూల్, ఐఎఫ్హెచ్ఈ, హైదరాబాద్‌ల లీగల్ ఎయిడ్ సొసైటీ శంకర్‌పల్లి మండలంలో అనార్గనైస్ కార్మికుల కోసం లీగల్ అసిస్టెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. లేబర్ కార్డుతో ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. వారికి అవసరమయ్యే విధంగా ఈ లేబర్ కార్డులు ఉన్నాయనీ వెల్లడించి, వాటి ప్రయోజనాలపై అవగాహన కల్పించినట్టు తెలిపారు. కార్మికులు తమకు లేబర్ కార్డు అవసరమని కోరుతూ దరఖాస్తులు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమం ఎన్జీవో సహకారంతో నిర్వహించబడుతుందని తెలిపారు. లేబర్ కార్డుల ప్రయోజనాలను విద్యార్థులు వారికి వివరించారు. విద్యార్థులు కార్మికులను సమన్వయ పరుస్తూ, వచ్చే వారం లేబర్ కార్డులు నమోదు చేయడానికి ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ఎస్.కన్నన్, లీగల్ ఎయిడ్ సభ్యులు నిర్వహించారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY
O.S.No. 1232 OF 2021

Between:
Sri. K.Viond And Others .....Plaintiffs
AND
Sri. Begari Lingam and another ...Defendants

NOTICE

To,
D-2
Sri.G.Simha Rao S/o Raghavendra Rao, Aged 42 years, Occ: Private Employee,R/o.H.No.5-12, Kukat pally Rangareddy District ......Defendant No.2

Whereas the Plaintiff filedabove suit for Partition and Separate Possession against the Defendant No.2. The above case is posted on 14-10-2024 at 10-30 am for your appearance is required. On the said date and in above said Court, you have to appear either in person or through Advocate if you are fail to appear before the above said court in any reasons the suit shall be on merits.

//BY ORDER OF THE COURT//
M. GOVARDHAN,
G. NAGISHETTY,
MD. ADIL
M.DEVI
K.VENKATESH
G. RAKESH,
Advocates,
Sangareddy.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE,RANGA REDDY DISTRICT, AT CHEVELLA
O.S.NO. 398 OF 2024

BETWEEN:
VADLA ASHOK CHARY AND OTHERS .... PLAINTIFFS
AND
THE TAHSILDHAR/M.R.O. CHEVELLA AND ANOTHER .. DEFENDANTS

NOTICE

To,
D1. The Tahsildhar/M.R.O. CHEVELLA, R.R. District,
D2. All Concerned

Please take notice that, the Plaintiffs herein have filed suit against the Defendants for Declaration to declare them as legal heirs of Vadla Naga Latha. The Hon'ble Court ordered to issue notice by way of paper publication for your appearance. The above suit is posted to 30.09.2024 for your appearance and therefore you are directed to appear before the Hon'ble Court on 30.09.2024 at 10:30 am in person or through counsel or otherwise the case will be proceeded further in due process of law.

//BY ORDER OF HON'BLE COURT//
K.YADAGIRI GOUD
G. NIRANJAN
Advocates
#Chevella,R.R.District.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టు హన్మకొండ
O.S.NO. 930/2023

బిట్వీన్ :
1. పింగిళి శోభ మరియు ఇతరులు ...వాదులు

మరియు

1. కమిషనర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్, వరంగల్
2. జిల్లా కలెక్టరు, హన్మకొండ
3. **కమిషనర్, మున్సిపల్ కార్పోరేషన్, రంగారెడ్డి జిల్లా (హైద్రాబాదు)**
4. జిల్లా కలెక్టరు, రంగారెడ్డి జిల్లా(హైద్రాబాదు)
5. ఎవరికి సంబంధించితే వారికి ...ప్రతివాదులు

నోటీసు

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్లు పింగిళి శోభ, పింగిళి శీతల్, పింగిళి మహేష్, పింగిళి రూపలు, పింగిళి శోభ గారి భర్త అయిన లేట్ పింగిళి జయప్రకాష్ రావు గారు తేది: 31-12-2022 నాడు మరణించినారు. కావున నా క్లయింట్లని అతని చట్టబద్ధమైన వారసులుగా ధృవీకరించమని " డిక్లరేషన్ ఆఫ్ లీగల్ హెయిర్" సూట్‌ను సదరు పైన తెల్పిన గౌరవ కోర్టు వారి యందు దావా వేయటమైనది. కోర్టు వారు అట్టి దావాను 26-09-2024 రోజున వాయిదా వేసినారు. కావున పైన తెల్పిన ప్రతివాది నెం.3 **కమిషనర్, మున్సిపల్ కార్పోరేషన్ రంగారెడ్డి జిల్లా (హైద్రాబాదు)** వారు 26-09-2024 రోజున ఉ॥ 10-30 గం॥లకు పైన తెల్పిన కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరు కాగలరు. లేని యెడల కేసు దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //

తేది:15.9.2024 | జె.స్వప్న,న్యాయవాది
స్థలం:హన్మకొండ | సెల్ : 9581290350

IN THE COURT OF THE HON'BLE XII ADDL. JUNIOR CIVIL JUDGE, AT: RAJENDRANAGAR.
O.S. No.438 of 2024

Between:
Kyama Annapurna & 2 others ..Plaintiffs No. 1 to 2
AND
The Mandal Revenue Officer. Shamshabad, R.R District ...Defendant

To,
All Concerned

Please take notice that the above named plaintiffs have filed the above suit for declaration to declare the plaintiffs as Legal Heirs of Late.Kyama Krishna who expired on 06.05.2011, seeking issuance of legal heir certificate in their favour being only legal heirs.
If any person(s) have any interest in the above matter and having any kind of objection in issuance of legal heir certificate may filed their objections before the above court on 24.09.2024 at 10.30 AM in person or through an advocate, if no objection is received by the court the matter will be decided as exparty.

// BY ORDER OF THE COURT //
Endiripati.Shiva Kumar
LL.B.LLM
Mohammed.Nawazuddin
MBA.LL.B
Advocates & Associates
R/o H-No.2-39, Thondupally(V) Shamshabad(M),R.R (Dist)-509325-T.S,
7659085385(M),8309350081

IN THE COURT OF THE HON'BLE PRICIPAL JUNIOR CIVIL JUDGE CUM XIV ADDITIONAL M M COURT RANGA REDDY DIST AT : HAYATHANAGAR
O.S.No. 670 OF 2024

Between:-
Smt.Hephzibah Devathala and others ...Plainitffs
And
All concerned and the Tahasildar Haythanagar Mandal. ...Defendants

Please take the notice that the plaintiffs herein have filed the above suit for declaration to declare them as the legal heirs and successors of the deceased Devathala Hannah W/o.LateKatta Vijay Vasanth Kumar , who died on 01-09-2022. The above suit is posted on 26-09-2024. If any person or persons having any objection/interest in respect of the claims made by the plaintiffs may appear before the said Hon'ble Court at 10.30 A.M on 26-09-2024 by person or through an Advocate, failing which the Hon'ble court may be constrained to decide the above suit as ex-parte.

SCHEDULE OF PROPERTY

All that Third floor Terrace Rights admeasuring 1100 SFT, i.e.,above Ground Floor bearing House No. 4-9-774/yrc/50 , Constructed on plot No.s. 50/Part and 51/Part, in Survey no.102,1/4 th undivided share of land admeasuring 50 Sq.Yards., out of admeasuring 200 Sq.Yards. or 167.2 Sq.Mts., situated at Yella Reddy Colony, Road no.05, BaghHayathnagar Village and Haythnagar Mandal, Rangareddy District,and bounded on the.North : Plot No.50/Part
South : Plot No.51/Part
East : 30 wide Road
West : Plot No.54 &55.

Fled by:-
Naveen Kumar Kothoju,
(Ts/1522/2016)
Advocate,
H.No.6-148/58/b, Ratna Colony, Road NO.6, Kuntloor,Hayathnagar, Abdullapurmet Mandal, Rangareddy District-501505.
Mobile: 9014433300.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
9
రంగారెడ్డి - వికారాబాద్
ఆదివారం | సెప్టెంబర్ 15 2024 | www.navatelangana.com

చల్లా నర్సింహా రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

మంచాల పీఏసీఎస్ చైర్మెన్ వేదిరే హనుమంత్ రెడ్డి



నవతెలంగాణ-మంచాల

డీసీసీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర అర్బన్ కార్పోరేషన్ చైర్మెన్ చల్లా నర్సింహ రెడ్డిని మంచాల పీఏసీఎస్ చైర్మెన్ వెదిరే హనుమంతు రెడ్డి శనివారం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండీ వాజీద్, కాంగ్రెస్ నాయకులు మొకిల్లా ఉపేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

పీసీసీ అధ్యక్షుడికి శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ-కోట్‌పల్లి

తాండూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ రాష్ట్ర నూతన పీసీసీ అధ్యక్షులు మహేష్‌గౌడ్, వ్యవసాయశాఖ సలహాదారు శ్రీనివాస్‌రావును మర్యాదపూర్వకంగా కలిసిన కోట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ అంజయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నారాయణ రెడ్డి, మాజీ మత్స్యశాఖ అధికారులు నక్కల బద్యయ్య, సీనియర్ నాయకులు మైపాల్ రెడ్డి, ఉప్పరి మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, విట్టల్ గౌడ్, రాం రెడ్డి, తదితరులు కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

పాము కాటుకు గురైన వ్యక్తిని కాపాడిన ఫార్మసీస్ట్



నవతెలంగాణ-బంట్వారం

మండల పరిధిలోని మద్వపూర్ గ్రామానికి చెందిన గోవింద్ రెడ్డి (44) పొలం పనులు చేస్తుండగా శనివారం పాము కాటు వేయగా వైద్యం కోసం హుటాహుటాన మండలంలోని ప్రభుత్వా స్పత్రికి చేరుకున్నారు. విధుల్లో ఉన్న ఫార్మసీస్ట్ అమరేందర్ ఆంటీ స్నెక్ వీనమ్ ఇచ్చారు. మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్స్‌కి సమాచారం అందించి తాండూర్ డిస్ట్రిక్ట్ హాస్పటల్‌కు పంపించారు. సమయానికి వైద్యం అందడంతో ప్రాణప్రాయం తప్పిందని వైద్యులు తెలిపారు. బాధితుడు సమాచారం మేరకు మద్వాపూర్ గ్రామస్తులు అమరేందర్ అభినందించారు.

త్వరలో లింక్ రోడ్డుకు మోక్షం

- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

త్వరలో లింక్ రోడ్డుకు మోక్షం కల్పిస్తామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. డివిజన్‌లోని పాపిరెడ్డి నగర్‌లో వర్షాకాలంలో సందయ్యనగర్, రాజీవ్ గృహకల్ప, పాపిరెడ్డి కాలనీ, సురభి కాలనీ, ఆరంభ టౌన్షిప్ చుట్టుపక్కల నివాసితులు బయటికి వెళ్లలేని పరిస్థితుల్లో ఇబ్బందిని ఎదుర్కొంటున్న పరిస్థితుల దృష్ట్యా శేరిలిం గంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సమస్య పరిష్కార దిశగా తక్షణమే రూ.50 లక్షలను మంజూరు చేయించారని తెలిపారు. లింకు రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలనే సంకల్పంతో ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసి, లింకు రోడ్డును ప్రారంభించేందుకు టెండరు వేయించి పనులను ప్రారం భిస్తామని తెలిపారు. జీహెచ్‌ఎం సీపీఈ భాస్కర్, వార్డ్ మెంబర్ రాంబాబు, రమేష్, వేణుగోపాల్ రెడ్డి, ప్రభాకర్, రమణయ్య, లింగారెడ్డి, జీహెచ్ ఎంసీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా కాటికాపర్ల శ్మశానవాటికల ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-కందుకూరు

తెలంగాణ రాష్ట్ర కాటికాపరులో శ్మశానవాటికల ఆవిర్భావ దినోత్స వం శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆ సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు బేగారి సత్తయ్య మాట్లాడుతూ.. ప్రభు టత్వం కాటి కాపరులకు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి నిధులు కేటాయించాలని కోరారు. ఈ సంఘం ఏర్పడి 23 ఏండ్లు పూర్తి అయిం దని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బేగరీ మల్లేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బేగారి రాదే కుమార్, మండల కమిటీ సభ్యులు బ్యా గరి లక్ష్మయ్య బ్యాగరి నరసింహ, బ్యాగరీ మహేష్ బ్యాగరి చెన్నయ్య బ్యా గరి ప్రశాంత్ బ్యాగరి దానయ్య ఆర్ అంజయ్య బ్యాగరి తిరగమల్ల నరసింహ పాల్గొన్నారు.

సాయినగర్‌లో అన్నదాన కార్యక్రమం



నవతెలంగాణ-చందానగర్

విఘ్నేశ్వరుడి నవరాత్రులు భాగంగా హఫీజ్‌పేట్ డివిజన్‌లోని సాయినగర్ కాలని ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద నిర్వహించిన మహా అన్నదానం కార్యక్రమం నిర్వహిం చారు. బీఎస్‌జీ యూత్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా హఫీజ్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కాలనీసభ్యులు సంజు, శ్రీధర్, రెడ్డి, బీఎస్‌జీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ మండల అధ్యక్షుడి తండ్రి జ్ఞాపకార్థం అన్నదానం



నవతెలంగాణ-శంషాబాద్

గణేష్ నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని మండలం నర్కూడలో శనివారం మల్లికార్జున యాదవ్ సంఘం వద్ద మండల కాంగ్రెస్ అధ్య క్షులు గడ్డం శేఖర్ యాదవ్, గడ్డం మల్లేష్ యాదవ్‌ల ఆధ్వర్యంలో వారి తండ్రి గడ్డం పోచయ్య జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముదిరాజ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్, టీపీసీసీ ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు జల్పల్లి నరేందర్, యాదవ సంఘం మండల అధ్యక్షులు నాన వాళకుమార్ యాదవ్, మెండే కుమార్‌యాదవ్ భిక్షపతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో నాయకులు సందనవెల్లి శ్రీనివాస్, హీరేకార్ శివాజీ, బూర్కుంట సంజీవ, కనకమామిడి కిట్టు, పర్వతం వినోద్, శివ ముదిరాజ్, దన్నాడ భిక్షపతి, మహేష్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్ రాజు యాదవ్ పాండు యాదవ్, మునగాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్న ప్రసాద కార్యక్రమం



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి అనుసంధానమైన ఎల్లారెడ్డిపల్లిలో శనివారం ఘనంగా అర్చకులు జోషీ గణేష్‌తో పూజలు నిర్వహిం చారు. అనం తరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు నమస్కరించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో అర్చకులు జోషి గణేష్, గ్రా మ పెద్దలు భీమయ్య, బల్లఅంజయ్య, బల్లబిచ్చయ్య, మాల రామచంద్రయ్య, నర్సింలు, యువకులు రాజు, శేఖర్, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాల వారధి సీతారాం ఏచూరి

- సీపీఐ కార్యదర్శి రామకృష్ణ



నవతెలంగాణ-మియాపూర్

ప్రజా పోరాటాల వారధి సీతారాం ఏచూరి అని శేరిలింగంపల్లి మండలం సీపీఐ కార్యదర్శి రామకృష్ణ అన్నారు. మాదాపూర్ డివిజన్ ఖనామెట్‌లోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ.. సీతారం ఏచూరి విద్యార్థి దశ నుండే పేద ప్రజల హక్కుల కోసం ఉద్యమాల వైపు ఆసక్తి చూపారని తెలిపారు. సీపీఐ(ఎ) విద్యార్థి విభాగం నుండి. కేంద్ర కమిటీ సభ్యులు కేంద్ర కార్యదర్శిగా మహా నాయకుడని అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో చదువును పక్కనపెట్టి పూర్తిగా ఉద్యమాల వైపు వచ్చిన మహనీయుడని సీతారాం ఎన్నో ఉద్యమాలు నడిపిన అనుభవమున్న నాయకుడని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా సీపీఐ సభ్యులు చందు యాదవ్, కాశీం దళిత హక్కుల పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షు, ఎం వెంకటేష్ ఇజ్జత్ నగర్ కార్యదర్శి, ఎస్ కొండలయ్య డీహెచ్‌పీఎస్ మండల కార్యదర్శి ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కేశవ కుమార్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి అధ్యక్షులు ధర్మ తేజ, నితీష్ మహిళా సమాఖ్య అధ్యక్షులు టి వరలక్ష్మి, ఎం తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరుకున్న తాగునీటి వాటర్ ట్యాంక్



నవతెలంగాణ-మహేశ్వరం

మండల పరిధిలో కల్వకోల్ గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ఉన్న తాగునీటి వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరుకుంది. కొన్నేండ్ల కిందట గ్రామంలో తాగునీటి సరఫరా కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి నిర్మించారు. అయితే ప్రస్తుతం ఈ వాటర్ ట్యాంక్, శిథిలావస్థకు చేరుకుంది. ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ఈ వాటర్ ట్యాంక్ ఉంది. ఆ పరిసర ప్రాంతంలోనే విద్యార్థులు తిరుగుతుంటారని శిథిలావస్థకు వాటర్ ట్యాంక్ ఎప్పుడు ఎక్కడ కూలుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. విద్యార్థులకు, గ్రామస్తులకు ఎలాంటి ప్రమాదమూ జరగకముందే అధికారులు స్పందించి తగుచర్యలు తీసుకోవాలని స్థానికులు చెబుతున్నారు.

వివిధ వినాయక మండపాల వద్ద ఉదయ్ కిరణ్ పూజలు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

వినాయక నవరాత్రుల సందర్భంగా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్‌తో కలిసి డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీ స్ట్రీట్ నంబర్ 3లో సాయి యూత్ అసోసియేషన్, గణేష్ ఉత్సవ కమిటీ, శివాజీ యూత్ అసోసియేషన్, వినాయక మార్కెట్ ఉత్సవ కమిటీ, బంజారా యూత్, గణేష్ ఉత్సవ కమిటీ, ఎఫ్‌సిఐ కాలనీ, మస్తానా మెన్సెన్ అపార్ట్‌మెంట్ లక్ష్మినగర్‌లలో నిర్వాహకుల ఆహ్వానం మేరకు గణేష్ పూజా అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. మియాపూర్ ఎంఎనగర్ యూత్, గణేష్ ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు గణేష్ పూజా అన్నదానం కార్యక్రమంలో అఫ్రోజ్ ఖాన్, పార్టీ కార్యకర్తలు, యువకులతో పాల్గొన్నారు.

వీడియో కాలనీలో....

మియాపూర్ విడియా కాలనీ కృష్ణసాయి అపార్ట్‌మెం ట్‌లో గణేష్ ఉత్సవ కమిటీ అండ్ అసోసియేషన, హెచ్ ఎంటీ స్వర్ణపూరి కాలనీ నవీన్, గణేష్ ఉత్సవ కమిటీ, జెపీనగర్ ఎలైట్ ఇన్ ఫ్రా, వెంకట్ రెడ్డి, టి. ఎస్.నగర్ అవిజ్ఞ యూత్ ఉత్సవ కమిటీల ఆహ్వానం మేరకు గణేష్ పూజా కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్, మియాపూర్ జనరల్ సెక్రటరీ యల మంచి ఉదయ్ కిరణ్, వీరేందర్ గౌడ్, మన్నెపల్లి సాంబశి వరావు, అఫ్రోజ్‌ఖాన్, పద్మిని, అమర్, తిరుపతి, తాండ్ర రామచందర్, శ్రీకాంత్, రవి కుమార్, సరస్వతి, రవి, శరత్, వినయ్, వంశీ, ప్రవీణ్, శేఖర్, సాయి, తులసి, వాసు, వినోద్, నాని, చిరంజీవి, బాబ్జి, శ్రీనివాస్, విజయ్, సుదర్శన్, సత్యనారాయణ, ప్రసాద్, అనిల్, లోకేష్, రాంబాబు, సురేష్, నవీన్, అపార్ట్‌మెంట్ వాసులు బాలమురళి, శ్రీనివాస్, చిరంజీవి, నవీన్, శశి పార్టీ కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

'ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్సవాలు జరుపుకోవాలి'



నవతెలంగాణ-చేవెళ్ల

వినాయక ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా చేవెళ్ల మండల పరిధిలో డీజే సౌండ్స్ పెడుతూ, వాయిస్ పొల్యూషన్ కు కారణమైన డీజే నిర్వాహకులు, పామెన గ్రామ వాస్తవ్యులు రాజ్ కుమార్, పాడ్ బ్యాండ్ ఏట్ల ఎర్రవల్లి గ్రామ వాస్తవ్యులు మామిడిపల్లి రాజు, డీజే సంబంధించిన స్టూడియో మాస్టర్ మిక్సర్, చేవెళ్ల గ్రామ వాస్తవ్యులు బేగరి విష్ణులకు సంబంధించిన డీజేలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీఐ మాట్లాడు తూ.. గణేష్ ఉత్సవాలను డీజే సౌండ్స్ పొల్యూషన్ లేకుండా ప్రశాంతంగా నిర్వ హించుకోవాలన్నారు. డీజేలతో సౌండ్ పొల్యూషన్‌కు పాల్పడితే డీజే నిర్వాహకులను ఉపేక్షించబోమన్నారు. ధ్వని కాలుష్యానికి పాల్పడితే చట్ట రీత్యా చర్య తీసుకుంటామని సౌండ్ యజమాని నిర్వాహకులను హెచ్చరించారు.

టీపీసీసీ అధ్యక్షులును కలిసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



నవతెలంగాణ-తాండూరు

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నూతనంగా నియామకమైన మహేష్ కుమార్‌గౌడ్‌ని శనివారం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి, శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావుని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, మేయర్ విజయలక్ష్మీతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులుగా ప్రమాణస్వీకారం చేసిన బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డిని కే. కేశవరావును కూడా మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ వైస్ చైర్మెన్ రవిగౌడ్, తాండూరు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహనా సదస్సు



నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గంలోని జినుగుర్తిలో ప్రభుత్వ హాస్టల్లో, బాలికల హాస్టల్‌లో, చినుకుర్తి కేజీబీవీ బాలికల హాస్టల్‌లో, వినుగుర్తి మైనార్టీ బాయ్స్ హాస్టల్‌లో సాధన సంస్థ ఆధ్వర్యంలో శనివారం బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహనా సదస్సు కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహ విముక్తి భారత్ పేరుతో బాల్య వివాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. హాస్టల్ ప్రిన్సిపాల్ కరణ్‌కోట్ ఎస్ఐ. విట్టల్‌రెడ్డి, సాధన కార్యనిర్వాహకులు చిక్కు రాహుల్ సాధన సంస్థ సిబ్బంది జ్యోతి, ఎం.అబ్దుల్ కరీం, ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

శంకర్‌పల్లి మండలంలోని గోకు లం గ్రామంలో వినాయక పూజలో మాజీ సర్పంచ్ పొడు గు శ్రీనివాస్ పాల్గొన్నారు.



నవతెలంగాణ-శంకర్‌పల్లి

శంకర్‌పల్లి మున్సిపల్ మున్సిపల్ పరిధిలో వినాయకుని పూజలో చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి భీంభరత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు



నవతెలంగాణ-శంకర్‌పల్లి

గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి



- మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి

నవతెలంగాణ-మంచాల

గణేష్ నవరాత్రుల ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని ఎల్లమ్మ తండా గ్రామం 1వ వార్డులో ఏర్పాటు చేసిన గణేష్ మండపం దగ్గర పూజలో ఆమె పాల్గొన్నారు. ఎలాంటి గొడవలూ జరుగకుండా గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇబ్రహీం ఏసీపీ రాజు, మంచాల సీఐ బాబ్యనాయక్, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు,



మాజీ ఎంపీపీ గుండెమోనీ జయమ్మ మల్లేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు శివరాజ్, చిన్ననాయక్, జగదీష్, జయంత్, వంశి, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఉత్సవం జరుపుకోవాలి



- కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ప్రశాంతవాతావరణంలో ఉత్సవం జరుపుకోవాలని కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా కాలనీలో మన నల్లగండ్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి శనివారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నల్లగండ్ల హుడాకాలనీ ప్రజలు సుఖసంతోషాలతో ఐకమత్యంతో జీవించాలన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. లడ్డు వేలం పాటలో పాల్గొని మొదటి లడ్డును రూ. 32,500 కైవసం చేసుకున్న నల్లగండ్ల హుడాకాలనీ వాసి ప్రకాశ్ రావు, రెండు లడ్డును రూ.73 వేలకు కైవసం చేసుకున్న నల్లగండ్ల హుడా కాలనీవాసి నవీన్ సాయిలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, నల్లగండ్ల హుడా కాలనీ అధ్యక్షులు జలేందర్ రెడ్డి, నల్లగండ్ల హుడా కాలనీ ఉపాధ్యక్షులు రంజిత్ పూరి, ప్రధాన కార్యదర్శి భరత్, సంయుక్త కార్యదర్శి కృష్ణ మూర్తి, కోశాధికారి దొర బాబు, సీనియర్ నాయకులు రాజు నాయక్, శ్రీరాములు, ఆకాశ్ పూరీ,గోవర్ధన్, స్థానిక నేతలు, మహిళలు, పిల్లలు, కాలనీ వాసులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

'కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించాలి'



నవతెలంగాణ-చందానగర్

కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించాలి కార్పొరేటర్ జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. చందానగర్ డివిజన్ మదినగూడలోని లక్ష్మీ హుందాయి షోరూంలో డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో కలసి ఆయన బోల్డ్ న్యూ హ్యుందాయ్ అల్కజర్ కార్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లక్ష్మి హుందాయి షోరూం వారికి శుభాకాంక్షలు తెలుపుతూ కస్టమర్లకు నమ్మకంగా అనుగుణంగా మంచి సేవలను అందజేస్తూ వ్యాపార రంగంలో ముందుకు వెళ్ళాలని సూచించారు. కస్టమర్ల ఆదరణ అభిమానం పొందిన ప్రతి వ్యాపారస్తుడు అగ్రస్థానంలో వుంటారని అన్నారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సేల్స్ సాయి గోపాల్, నవీన్, సాయికుమార్, స్థానిక నాయకులు, అవినాష్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, బావని చౌదరి, మమత, సంతోష్ ముదిరాజ్, అబ్రహం,శివ ముదిరాజ్, అవినాష్, వెను, రహిమతుల్ల, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు



నవతెలంగాణ-ఆమనగల్

వినాయక చవితి సందర్భంగా ఆమనగల్, కడ్తాల్ మండలాల్లో ఏర్పాటు గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో పెద్ద వినాయకుని ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద శనివారం టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ పద్మశ్రీ దంపతుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం మండపం ఆవరణలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో కడ్తాల్ సీఐ శివప్రసాద్, ఆయి ళ్ల లక్ష్మమ్మ, జవాహర్ లాల్ నాయక్, కేతావత్ హీరాసింగ్ నాయక్, లక్ష్మణ్, అమ్రు, అమర్ సింగ్, కిషన్, బోని శంకర్, ప్రవీణ్, రమేష్, యాదయ్య గౌడ్, పల్లేష్ గౌడ్, సు గంద్ గౌడ్, దశరథ్, వెంకటేష్, మధు, తులసిరామ్ పాల్గొన్నారు.

గణనాథుడి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ మున్సిపల్‌లోని మార్కెట్ యార్డులో వినాయక మండపంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. మండపం వద్దకు చేరుకున్న గణేష్ విగ్రహ కమిటీ ప్రతినిధులు ఘనస్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్. మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్. పీఏసీఎస్ చైర్మెన్ విష్ణువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాఘవేందర్ రెడ్డి,నవాజ్ పాల్గొన్నారు.

ఐఫోన్ 16 ఇమాజిన్ ప్రత్యేకమైన ఆఫర్‌లతో విడుదల



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

యాపిల్ ప్రీమియం పార్ట్నర్, భారతదేశపు అత్యంత విశ్వసనీయమైన యాపిల్ నిపుణుడు, ఇమాజిన్ బై యాంపుల్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐఫోన్ 16 ఆవిష్కరణ కోసం ఉత్తేజకరమైన కొత్త ఆఫర్‌లను ప్రకటిం చినందుకు సంతోషంగా ఉంది. 'మోర్ విత్ ఇమాజిన్' క్యాంపెయిన్ కింద, కస్టమర్‌లు సెప్టెంబర్ 13 నుండి 19వ తేదీ వరకు ఐఫోన్ 16ని కేవలం రూ. 5, 000తో ప్రీ-బుక్ చేసుకోవచ్చు అసిక్స్, బోస్, మింత్రా స్విగ్గి వంటి బ్రాండ్‌ల నుండి అద్భుతమైన వోచర్‌లు, రివార్డ్‌ల శ్రేణిని ఆస్వాదించవచ్చు. ఈ ప్రత్యేక ప్రచారంలో భాగంగా, ఐఫోన్ ప్రేమికులకు తాజా సాంకేతికత కంటే ఎక్కువ ఇమాజిన్ అందిస్తుంది. ఇమాజిన్ ఎల్లప్పుడూ సాంకేతికత కంటే ఎక్కువ, మరపురాని అనుభవాలను అందించడానికి కట్టుబడి ఉంది. "ఐఫోన్ 16 ఆవిష్కరణ సందర్భంగా, 'మోర్ విత్ ఇమాజిన్ ప్రచారం గురించి మేము సంతోషిస్తున్నామని, ఇమాజిన్ వద్ద రిటైల్, సీబీఓ, పార్థ సారథి భట్టాచార్య అన్నారు. ఎలా పాల్గొనాలనే వివరా లతో సహా "మోర్ విత్ ఇమాజిన్ " ప్రమోషన్ గురించి మరింత సమాచారం కోసం, సందర్శించండి లేదా 080 46999888లో మా కస్టమర్ సేవా బృందాన్ని సంప్రదించండి లేదా оupport @ample.co .in¿i ఇమెయిల్ ద్వారా పంపండని కోరారు.

ఏచూరికి తెలంగాణ సాహితి నివాళి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వామపక్ష ఉద్యమనేత, సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం అభ్యుదయ సాహిత్య, కళారంగాలకు తీరనిలోటని తెలంగాణ సాహితి రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్దన, ప్రధాన కార్యదర్శి కె ఆనందాచారి అన్నారు. ఏచూరి అనేక కళా సాహిత్య రంగాలపై లోతైన అవగాహన కలిగి ఉన్నారనీ, విమర్శలు, సామాజిక, రాజకీయ విషయాలపై అనేక రచనలు చేశారని చెప్పారు. ఏచూరి చిత్రపటానికి శనివారం హైదరాబాద్‌లో సాహితి రాష్ట్ర నాయకులు తంగిరాల చక్రవర్తి, సలీమ, అనంతోజు మోహన్‌కృష్ణ పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మరణం పట్ల సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తెలంగాణ సాహితి హైదరాబాద్ నగర కమిటీ అధ్యక్షులు ఏబూషి నర్సింహ, సహాయ కార్యదర్శి శరత్ సుదర్శి సంతాపం ప్రకటించారు.


వక్ఫ్ బిల్లుపై జేపీసీ భేటీ

- 18 నుంచి సమావేశాలు
- సంబంధిత వర్గాలతో మూడు రోజుల పాటు చర్చలు
- అధికారిక వర్గాల వెల్లడి

న్యూఢిల్లీ : వక్ఫ్(సవరణ) బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) ఈనెల 18 నుంచి సంబంధిత వ్యక్తులు, సంస్థలు, వర్గాలతో సమావేశం కానున్నది. ఇది మూడు రోజుల పాటు కొనసాగనున్నది. ఈ విషయాన్ని అధికారిక వర్గాలు తెలిపాయి. మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారులు ఈనెల 18న కమిటీ ముందు ఓరల్ ఎవిడెన్స్‌ను సమర్పించనున్నారు. తర్వాతి రోజు, జేపీసీ వివిధ వర్గాలు, నిపుణుల నుంచి అభిప్రాయాలు, ప్రతిపాదనలను వింటుంది. కమిటీకి అభిప్రాయాలు చేసేవారిలో పాట్నాలోని చాణక్య నేషనల్ లా యూనివర్సిటీ ఉప సంచాలకులు ప్రొఫెసర్ ఫైజాన్ ముస్తాఫా, పసమంద ముస్లిం మహాజ్, ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్‌లు ఉన్నాయి. 20న ఆలిండియా సజ్జదానశిన్ కౌన్సిల్(అజ్మీర్), ముస్లిం రాష్ట్రీయ మంచ్(ఢిల్లీ), భారత్ ఫస్ట్(ఢిల్లీ) ల నుంచి ఇన్‌పుట్‌లను కమిటీ కోరనున్నదని అధికారిక వర్గాలు తెలిపాయి.

ఈ ఏడాది ఆగస్టు 8న వక్ఫ్(సవరణ) బిల్లు, 2024, ముసల్‌మాన్ వక్ఫ్ (రద్దు) బిల్లు, 2024 లను లోక్‌సభలో మోడీ సర్కారు ప్రవేశపెట్టింది. దీనిపై జేపీసీ ఏర్పాటైనప్పటి నుంచి కమిటీ సమావేశాలు జరుపుతున్నది. బిల్లును పరిశీలించటం కోసం ఈనెల 6న కమిటీ తన నాలుగో సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) సీనియర్ అధికారులు జేపీసీ ముందు తమ ప్రజెంటేషన్‌ను వినిపించారు. అలాగే, ఝకాత్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా, తెలంగాణ వక్ఫ్ బోర్డ్ లు సైతం తమ అభిప్రాయాలు, సూచనలు, ఓరల్ ఎవిడెన్స్‌ను సమర్పించాయి.

పువర్తి బేస్ క్యాంపుపై మావోయిస్టుల మెరుపు దాడి



- ప్రతి దాడి చేసిన పోలీస్ బలగాలు
- మరోచోట కాల్పుల్లో మావోయిస్టు మృతి

నవతెలంగాణ-చర్ల

సరిహద్దు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుకుమా జిల్లా జేగురుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో గల పువర్తి బేస్ క్యాంపుపై శుక్రవారం అర్ధరాత్రి మావోయిస్టులు దేసవాలి రాకెట్ లాంచర్ల బీజీఎల్‌తో మెరుపు దాడి చేశారు. ఇందుకు సంబంధించి సుకుమా ఎస్పీ కిరణ్ చౌహాన్ తెలిపిన వివరాల ప్రకారం.. మావోయిస్టు పార్టీ మోస్ట్ వాంటెడ్, పీఎల్‌జీఏ బెటాలియన్ కమాండర్ హిడ్మా స్వగ్రామమైన పువర్తిలో నిర్మించిన బేస్ క్యాంపుపై పొదల మాటు నుంచి మావోయిస్టులు ఒక్కసారిగా మెరుపు దాడి చేశారు. బీజీఎల్‌తో 15 నుంచి 20 రౌండ్లు దాడి చేయడంతో ఆత్మరక్షణ కోసం పోలీసులు సైతం దీటుగా కాల్పులు జరిపారు. అయితే, దాడిలో కొంతమంది మావోయిస్టులు గాయపడటమే కాక.. మృతిచెంది ఉండొచ్చు. ఈ ఘటనలో భద్రతా బలగాలకు ఎటువంటి హానీ జరగలేదు. బేస్ క్యాంపు పాక్షికంగా ధ్వంసమైంది. అయితే, ఈ క్యాంపు నిర్మాణం జరిగేటప్పుడే ఆ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురయ్యారు. హిడ్మా స్కెచ్ వేసి ఎన్నోమార్లు పోలీసులను మట్టుపెట్టిన ఘటనలు ఉన్నాయని ఎస్పీ తెలిపారు. తన సొంత గ్రామంలో పోలీస్ బేస్ క్యాంపు నిర్మించడంతో సుమారు 7 నెలల పాటు మౌనంగా ఉన్న హిడ్మా ప్రణాళిక సిద్ధం చేసి కవ్వింపు చర్యగా రాకెట్ రాంచర్లతో మెరుపు దాడి చేశారని అన్నారు. ఈ క్రమంలో పోలీసులు బయటకు వస్తారు, వారందరినీ మట్టుబెట్టొచ్చని వ్యూహం పన్నారన్నారు. కానీ, పోలీసులు ఎంతో వ్యూహాత్మకంగా, సమయస్ఫూర్తితో మావోయిస్టుల దాడిని తిప్పి కొట్టినట్టు చెప్పారు. హిడ్మా గెస్ట్‌హౌస్, అతని తల్లి, చెల్లి, బంధు వర్గాన్ని అంతా పోలీసులు అదుపులోకి తీసుకోన్నారని చెప్పారు. దీనిని జీర్ణించుకోని హిడ్మాతో ఎప్పటికైనా పువర్తి బేస్ క్యాంపునకు ప్రమాదం పొంచి ఉన్నట్టు స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

చింతగుప్పా అడవుల్లో ఎదురు కాల్పులు

అలాగే, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం చింతగుప్పా పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమల్పాడ్ గ్రామం అడవి-కొండలో పోలీసులు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో మావోయిస్టు మృతిచెందాడు. కొంట ఏరియా కమిటీ, మావోయిస్టు పీఎల్‌జీఏ బెటాలియన్ సభ్యులు ఉన్నారనే సమాచారంతో పోలీసులు చింతగుప్పా పోలీస్ స్టేషన్ పరిధిలోని క్యాంప్ కరిగూడెం నుంచి ఆపరేషన్ కోసం బయలుదేరారు. శనివారం ఉదయం 08:30 గంటలకు తుమల్పాడ్ గ్రామంలోని జంగిల్ పహారిలో పోలీసులను చూసిన మావోయిస్టులు కాల్పులు జరిపారు. దాంతో పోలీసులు ఎదురు కాల్పులు జరిపారు. ఈ క్రమంలో హోరాహోరీ ఎదురుకాల్పులు జరిగాయి. భద్రతా బలగాల ఒత్తిడి పెరగడంతో మావోయిస్టులు అడవి, కొండల ముసుగులో పారిపోయారు. కాల్పుల అనంతరం ఘటనా ప్రదేశంలో మావోయిస్టు మృత దేహంతో పాటు, 3 లైవ్ రౌండ్లతో కూడిన పిస్టల్, బయోఫెమ్ వైర్‌లెస్ సెట్, బ్లాక్ కిట్టు, ఇందులో టిఫిన్ బాంబు, గ్రెనేడ్, 2 సంఖ్యల బిజీఎల్, 4 జెలటిన్ రాడ్, 4 ఎలక్ట్రిక్ డిటోనేటర్, కెమెరా ఫ్లాష్, బంచ్ ఎలక్ట్రిసిటీ వైర్, మీటర్ బ్లూ కలర్డ్ నాటెడ్ కార్డెక్స్ వైర్, ఇతర రోజువారీ వస్తువులను స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. సుక్మాలో జిల్లాలో సీనియర్ అధికారుల ఆధ్వర్యంలో మావోయిస్టుల ఏరివేత కార్యక్రమం జరుగుతోందని, అదే క్రమంలో చింతగుప్పా పరిధిలోని ఛోటేకెడ్వాల్, బడేకెడ్వాల్, సింఘన్‌మడ్గు, తుమల్పాడ్, పరిసర ప్రాంతాల్లో కొంటా ఏరియా కమిటీ, పీఎల్‌జీఎల్ బెటాలియన్‌కు చెందిన మావోయిస్టులు హతమవుతున్నారని పోలీసులు తెలిపారు.

పోలీసు ఎన్‌కౌంటర్లపై నిజాలు తెలుసుకునే స్వేచ్ఛను కాపాడాలి

- నిర్బంధ వేదిక కన్వీనర్ ప్రొఫెసర్ జి. హరగోపాల్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పోలీసు ఎన్‌కౌంటర్లపై నిజాలు తెలుసుకునే స్వేచ్ఛను కాపాడాలని నిర్బంధ వేదిక కన్వీనర్ ప్రొఫెసర్ జి హరగోపాల్, రాఘవాచారి, కో-కన్వీనర్ రవిచందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కరకుగూడెం, రఘునాథపాలెం అడవుల్లో ఉపాధ్యాయ దినోత్సవం రోజున పోలీసులు భారీ ఎన్‌కౌంటర్‌కు పాల్పడ్డారని తెలిపారు. ఆ ఘటనలో ఆరుగురు మరణించారని పేర్కొన్నారు. పరిశీలన కోసం 16 మంది ప్రతినిధులతో పౌర హక్కుల సంఘం నిజనిర్ధారణ బృందం శనివారం బయలుదేరిందని తెలిపారు. వీరిని మణుగూరులో అరెస్టు చేశారనీ, ఆ తర్వాత ప్రయివేట్ స్కూలు బస్సులో అక్కడి నుంచి ఎక్కడికి తరలిస్తున్నారో, ఎందుకు తరలిస్తున్నారో చెప్పకుండా తీసుకెళ్లట మేంటని ప్రశ్నించారు. గత ప్రభుత్వం నిర్బంధ విధానాలను అమలు చేయటం వల్లే పౌర సమాజం ఆ ప్రభుత్వాన్ని ఓడించిందని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తాను స్వయంగా ప్రకటించిన ఏడో గ్యారెంటీకి కట్టుబడి రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన 16 మంది సభ్యుల నిజనిర్ధారణ బృందాన్ని విడుదల చేసి, నిజ నిజాలు తెలుసుకునే స్వేచ్ఛ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

అర్బన్ హిందూత్వ ఎజెండా

- సంజౌలీ మసీదుతో బీజేపీ మత చిచ్చు
- పట్టణ ప్రణాళికను ఆయుధంగా వాడుకుంటున్న తీరు
- హిమాచల్‌ప్రదేశ్‌లో రాజకీయ ప్రయోజనాల కోసం చిచ్చు రేపుతున్న వైనం



సిమ్లా : ప్రశాంతంగా ఉండే హిమాలయ రాష్ట్రం హిమాచల్‌ప్రదేశ్‌లో బీజేపీ మత చిచ్చు రేపుతున్నది. ఇందుకు సిమ్లాలోని సంజౌలీ మసీదు అక్రమ కట్టడమంటూ ఇతర హిందూత్వ సంస్థలతో ఆందోళనలు చేస్తున్నది. ఇందుకు రాష్ట్రంలో ఒక విధానమంటూ లేని పట్టణ ప్రణాళికను కాషాయపార్టీ ఆయుధంగా వాడుకుంటున్నది. మసీదు విషయంలో మత చిచ్చు రేపి రాజకీయ ప్రయోజనాలను పొందాలనే దురుద్దేశం బీజేపీ చర్యల్లో కనిపిస్తున్నదని అక్కడి రాజకీయ పరిశీలకులు, విశ్లేషకులు అంటున్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. డిసెంబర్ 2022 నుంచి హిమాచల్‌ప్రదేశ్‌ను పాలిస్తున్నది. అంతక ముందు, ఇక్కడ బీజేపీ అధికారంలో ఉన్నది. 2017 నుంచి 2022 వరకు కాషాయపార్టీ రాష్ట్రాన్ని పరిపాలించింది. మసీదుకు సంబంధించిన అక్రమ నిర్మాణ భాగాలకు పట్టణ ప్రణాళికను కారణంగా బీజేపీ, దాని అనుబంధ హిందూత్వ సంస్థలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. అయితే, రాష్ట్రంలో గత ఐదేండ్లు అధికారంలో ఉన్న బీజేపీ ఒక నిర్దిష్టమైన ప్రణాళికను ఎందుకు తీసుకురాలేపోయిందని కొందరు విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా, మసీదు విషయంలో హిందూత్వ రంగును పులిమి రాజకీయంగా లబ్ది పొందాలన్న తపన బీజేపీలో ఎక్కువగా కనిపిస్తున్నదని వారు అంటున్నారు. ఇందులో భాగంగానే ద్వేషపూరిత రాజకీయాలకు ఆ పార్టీ తెరలేపిందని చెప్తున్నారు.

ప్రశాంతంగా ఉండే రాష్ట్ర రాజధాని సిమ్లాలో రాజకీయ ముఖచిత్రానికి కొత్త రంగులు అద్దాలని బీజేపీ భావిస్తున్నది. చల్లటి వాతావరణాన్ని కలిగి ఉండే ఈ పట్టణాన్ని, కొత్త రాజకీయ సమీకరణాలతో వేడిని పుట్టించాలని కాషాయపార్టీ ప్రయత్నిస్తున్నదని విశ్లేషకులు అంటున్నారు. 1971లో పంజాబ్ నుంచి ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత నుంచి ఇప్పటి వరకూ రాష్ట్రంలో ఒక సరైన పట్టణ ప్రణాళిక లేదనీ, పలు సందర్భాలలో కొన్ని చట్టాలు తీసుకొచ్చినా అవేవీ సమర్థవంతంగా పని చేయలేదని చెప్తున్నారు. ఈ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా అక్రమ నిర్మాణాలు పెరిగిపోయాయనీ, ఇందులో సిమ్లాలోనే అధికంగా ఉన్నాయని విశ్లేషకులు అంటున్నారు.

సిమ్లా డెవలప్‌మెంట్ ప్లాన్‌కు తుది రూపం ఇవ్వటంలో పలు ప్రభుత్వాలు విఫలమయ్యాయి. అక్రమ నిర్మాణాల విషయంలో చూసి చూడనట్టుగా వ్యవహరించాయి. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసంమే పలు ప్రభుత్వాలు సిమ్లా ప్రయోజనాలను తాకట్టు పెట్టాయని విశ్లేషకులు అంటున్నారు. సిమ్లా అనేది ఒక మునిసిపల్ కార్పొరేషన్. నిధులు, వనరులు అధికంగా వచ్చే సిమ్లాకు ప్రభుత్వాలు సరైనా న్యాయాన్ని మాత్రం చేయలేకపోయాయని చెప్తున్నారు.సిమ్లా ప్లానింగ్ ఏరియాలో కొత్త నిర్మాణాలు, కట్టడాల ఎత్తులను నిసేధిస్తూ 2017లో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) ఆదేశాలను జారీ చేసింది. 2022 వరకు రాష్ట్రంలో ఉన్న బీజేపీ మాత్రం వీటిని అమలు చేయలేదు. రాష్ట్రంలో అనధికార, అక్రమ కట్టడాలు పెరిగిపోయాయి. కొన్ని నివేదికల సమాచారం ప్రకారం రాష్ట్రంలో 25వేల అక్రమ నిర్మాణాలు ఉన్నాయి. ఇందులో సగం వరకు ఒక్క సిమ్లాలోనే ఉండటం గమనార్హం.

మతం మారిన దళితులపై కేంద్రం వివక్ష



- 1950లో తెచ్చిన ఆర్డినెన్స్ రాజ్యాంగ విరుద్ధం : సీఆర్ఐఐ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మతం మారిన దళితులపై కేంద్ర ప్రభుత్వం వివక్ష కొనసాగిస్తున్నదని పలువురు వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. మతాలకతీతంగా రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలో సివిల్ రైట్స్ ఇన్షియేటివ్ ఇంటర్నేషనల్ (సీఆర్ఐఐ) ఆధ్వర్యంలో డేనియల్ ఆఫ్ ఫ్రీడమ్ టూ దళిత్ అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి బాబురావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి తెలంగాణ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ దీపక్ జాన్, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి మధు, ఐఏఎస్ అధికారి రాణి కుముదుని, సుప్రీంకోర్టు న్యాయవాది ఫ్రాంక్లిన్ థామస్, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ తదితరులు హాజరై మాట్లాడారు. దళిత కులాల్లో జన్మించి మతం మారిన కారణంగా రిజర్వేషన్లు మార్చడం ఎంత మాత్రం సమర్థనీయం కాదని అన్నారు. దేశంలో ఏ మతంలో లేని విధంగా కేవలం దళితులు మతం మారిన వెంటనే వారి రిజర్వేషన్లను తొలగించడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. 1950లో తెచ్చిన ఆర్డినెన్స్ రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. సచారి కమిషన్ నుంచి మొదలుకుని నేటి బాలకిషన్ కమిషన్ వరకు 70 ఏండ్లుగా దళిత క్రైస్తవులు అన్యాయానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలు కాలయాపనకు కమిషన్లు వేసి చేతులు దులుపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని దళిత క్రైస్తవులందరూ ఐక్యంగా ప్రజా ఉద్యమం చేపట్టాలని వక్తలు పిలుపు నిచ్చారు. మత పరమైన రిజర్వేషన్లపై ప్రజాభిప్రాయ సేకరణ జరుపుతున్న బాలకిషన్ కమిషన్ రాష్ట్రంలో పర్యటించనున్న నేపథ్యంలో.క్రైస్తవులంతా వారి ముందు తమ వాదనను బలంగా వినిపించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

సొంత జిల్లా ప్రజలపైనా రేవంత్‌కు దయాదాక్షిణ్యాలు లేవా?

- గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల పట్టాలకే విలువలేదు
- 95 శాతం పూర్తైన పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి
- మెగా ఇంజినీరింగ్ సంస్థను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి
- త్వరలో పాలమూరు ప్రాజెక్టు సందర్శన :బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మాజీమంత్రి లక్ష్మారెడ్డికి పరామర్శ



నవతెలంగాణ - తిమ్మాజిపేట

పాలమూరు బిడ్డను.. పాలమూరు ప్రజల వల్లే తాను ముఖ్యమంత్రిని అయ్యానని పదే పదే చెప్పుకునే రేవంత్‌రెడ్డి.. కనీసం దయాదాక్షిణ్యాలు లేకుండా పేదల ఇండ్లను బుల్డోజర్లతో నేలమట్టం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లాలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డిని పరామర్శించిన అనంతరం కేటీఆర్ తిమ్మాజిపేట మండలం నేరేళ్లపల్లిలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి నివాసంలో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2007లో కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రాజశేఖర్‌రెడ్డి హయాంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం క్రిస్టియన్‌పల్లిలో సర్వే నెంబర్ 523లో 75 మందికి 75 గజాల చొప్పున పట్టాలు ఇచ్చారని తెలిపారు. అందులో సింహభాగం వికలాంగులు, దళితులు, మైనార్టీలు ఉన్నారన్నారు. ఇప్పుడవి చెల్లకుండా పోయాయన్నారు. పేద ప్రజల ఇండ్లు కూలగొట్టడానికే పాలమూరు నుంచి ముఖ్యమంత్రివి అయ్యావా అని రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. పాలమూరు బిడ్డ అని చెప్పుకునే రేవంత్ రెడ్డికి కనీస సంస్కారం ఉంటే.. పేదల పట్ల కనికరం ఉంటే 75 కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్స్ కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పట్టాలకే విలువ ఇవ్వని అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులు, భూసేకరణ వద్ద ఆగిన కాలువలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. 95 శాతం పనులు పూర్తైన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. అది పూర్తి చేస్తే మాజీ సీఎం కేసీఆర్‌కు పేరు వస్తదనేనా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు నీరందించే సుంకిశాల వద్ద ప్రమాదం జరిగి రూ.75 నుంచి 80 కోట్ల నష్టం జరిగిందని చెప్పారు. మళ్లీ మెగా ఇంజినీరింగ్‌కి కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ కట్టబెట్టారని తెలుస్తోందని, ఆ సంస్థను బ్లాక్ లిస్టులో పెట్టాలని అన్నారు. ఆంధ్రా కాంట్రాక్టర్లు అంటూ మాట్లాడి.. ఇప్పుడు అన్నీ వాళ్లకే ఇస్తున్నారని, కేసీఆర్ ప్రభుత్వంపై చిల్లర మాటలు మాట్లాడిన రేవంత్‌రెడ్డి చెంపలు వేసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే కేసీఆర్ అనుమతి తీసుకొని.. మేడిగడ్డకు ఎట్లా పోయినమో.. అలాగే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును సందర్శిస్తామని చెప్పారు. ఏ కంపెనీలను బూతులు తిట్టినరో.. జూటా కంపెనీలని అన్నారో వాటికే ఇప్పుడు రూ.4 వేల 350 కోట్ల పనులు సీఎం సొంత నియోజకవర్గంలో కట్టబెట్టారని విమర్శించారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, నవీన్ కుమార్ రెడ్డి, సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకట్ రెడ్డి, బాల్క సుమన్, నాయకులు రవీంద్రనాథ్ రెడ్డి, దయాకర్ రెడ్డి, వేణుగోపాల్ గౌడ్, స్వామి, మోహనచారి తదితరులు ఉన్నారు.

ఐద్వా సీనియర్ నేత లక్ష్మీదేవమ్మ మృతికి సీఐటీయూ సంతాపం



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) సీనియర్ నేత కామ్రేడ్ లక్ష్మీదేవమ్మ మృతికి సీఐటీయూ రాష్ట్ర కమిటీ తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపింది. శనివారం హైదరాబాద్, రామంతాపూర్‌లోని తన నివాసంలో ఆమె భౌతికకాయాన్ని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.భూపాల్, జె. చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శులు జె. వెంకటేష్, పద్మశ్రీ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. చంద్రమోహన్, సిహెచ్. రోజా తదితరులు సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. లక్ష్మీదేవమ్మ ఉమ్మడి రాష్ట్రం నుంచి మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. హైదరాబాద్ ఐద్వా ఉద్యమంలో అవిశ్రాంతంగా కృషి చేశారని గుర్తు చేశారు.

ప్రజా ఉద్యమంలో కడవరకూ పట్టుదలగా తన కర్తవ్యాన్ని నిర్వర్తించారని తెలిపారు. వారి కుటుంబం కూడా ప్రజాతంత్ర ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేస్తోందని పేర్కొన్నారు. ఆమె ఆశయ సాధనకు సీఐటీయూ కార్యకర్తలందరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

వెనుకబడిన కులాల జనాభా గణన చేపట్టాలి

- బీజేపీ డీఎన్ఏలోనే వీరిని అణిచివేసే స్వభావముంది : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం, బీజేపీ కుంటిసాకులు చెప్పడం మాని వెనుకబడిన కులాల జనాభా గణన సేకరణ చేపట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ డిమాండ్ చేశారు. వెనుకబడిన కులాల జనాభా గణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర సత్యం అధ్యక్షతన శనివారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్బాస్ మాట్లాడుతూ తాను బీసీ ప్రధానమంత్రిని అని చెప్పుకుంటున్న మోడీ వెనుకబడిన కులాల జనాభా లెక్కలు సేకరించకుండా ఎందుకు అడ్డు పడుతున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో 60 శాతానికిపైగా ఉన్న వెనుకబడిన కులాల ఆర్థిక, సామాజిక పరిస్థితులు సమగ్రంగా అధ్యయనం చేయకుండా వారిని అభివృద్ధి చేయడం ఎలా సాధ్యమన్నారు. సీపీఐ(ఎం) వెనుకబడిన కులాల జనాభా లెక్కలు సేకరించాలని డిమాండ్ చేస్తున్నదనీ, పార్లమెంటులో ఈ అంశాన్ని లేవనెత్తి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసిందని గుర్తు చేశారు. రాష్ట్రాల స్థాయిలో సేకరించే జనాభా లెక్కలకు చట్టబద్ధత ఉండదని బిహార్ హై కోర్టు తీర్పు రుజువు చేసిందన్నారు. కేంద్రం జనాభా లెక్కలు సేకరించే సందర్భంగానే కుల గణన చేపట్టాలనీ, అప్పుడే చట్టబద్ధత వస్తుందని తెలిపారు. బీజేపీకి వెనుకబడిన కులాల ఓట్ల మీద ఉన్న శ్రద్ధ వారి అభివృద్ధిపై లేదని విమర్శించారు.

గతంలో బీజేపీ మండల్ ఉద్యమానికి వ్యతిరేకంగా మందిర్ ఉద్యమం ముందుకు తెచ్చిందని గుర్తు చేశారు. వీపీ సింగ్ ప్రభుత్వాన్ని కూల్చి వెనుకబడిన కులాల రిజర్వేషన్లు అడ్డుకున్నదని గుర్తు చేశారు.

రేవంత్ సీఎంగా పనికిరానివాడంటే నాలుకకోస్తా

- కేటీఆర్, హరీశ్‌రావుకు జగ్గారెడ్డి హెచ్చరిక

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పనికి రాడని మరోసారి అంటే నాలుక కోస్తామని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు జగ్గారెడ్డి మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావును హెచ్చరించారు. రాజకీయ ప్రత్యర్థులు తమను కత్తితో పొడుస్తామంటే తాము ఊరుకుంటామా? అని ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్ ఆవరణలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టుసాయికుమార్‌తో కలిసి ఆయన మహేష్‌కుమార్‌గౌడ్ బాధ్యత స్వీకరణ వేదిక ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్‌పై దాడి చేస్తామంటే తాము చూస్తూ ఊరుకుంటామా? అని బీఆర్ఎస్ నేతలకు కౌంటరిచ్చారు. హరీశ్‌రావును ఎలుగుబంటి కరిచినట్టు అరుస్తున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నేతలు అనవసరంగా చిల్లర చేష్టలు చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ సీఎం అయ్యాకా రాజకీయాల్లో విలువలు పతనమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ కాంగ్రెస్‌కు వెన్నుపోటు పొడించారని గుర్తు చేశారు. రెండు రోజులపాటు టీవీల్లో వీక్షకులకు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఎంటర్‌టైన్మెంట్ ఇచ్చారని ఆయన ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ నేత సమ్మిరెడ్డి మృతికి మహేష్ సంతాపం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ సీనియర్ నేత, జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సమ్మిరెడ్డి మృతికి టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ సంతాపం తెలిపారు. ఒక ఆప్త మిత్రుణ్ని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పార్టీకి, వ్యక్తిగతంగా తనకు తీరని లోటు అన్నారు. మూడు దశాబ్దాల పాటు సమ్మిరెడ్డి విద్యార్థి దశ నుంచి అనేక పదవులు నిర్వహించి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేశారు.

భారీగా జాబ్ కార్డుల తొలగింపు

- సమస్యల వలయంలో ఉపాధి కార్మికులు
- కానరాని పర్యవేక్షణ...అందని సూచనలు
- మూడేండ్లుగా ఏర్పాటు కాని ఉన్నత స్థాయి కమిటీ



న్యూఢిల్లీ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోంది. జాబ్ కార్డుల తొలగింపు పెద్దఎత్తున కొనసాగుతున్నప్పటికీ ప్రాజెక్టులను పర్యవేక్షించి, అవసరమైన సూచనలు అందించాల్సిన కేంద్ర ఉపాధి గ్యారంటీ మండలిని (సీఈజీసీ) గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ 2021 మే... అంటే మూడు సంవత్సరాల నుంచి ఏర్పాటు చేయనే లేదు. ఈ మండలికి గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నేతృత్వం వహించాల్సి ఉంది. పంచాయతీరాజ్ సంస్థలు, కార్మిక సంఘాలు, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన తరగతులకు చెందిన పదిహేను మంది వరకూ సభ్యులుగా ఉంటారు.

సీఈజీసీ ఏర్పాటులో జరుగుతున్న తీవ్రమైన కాలయాపనను గమనిస్తే విమర్శలను వినే ఉద్దేశం ప్రభుత్వానికి లేనట్లు కన్పిస్తోందని పౌర సమాజ సంస్థ అయిన నరేగా సంఘర్ష్ మోర్చాకు (ఎన్ఎస్ఎం) చెందిన అశిష్ రంజన్ విమర్శించారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితులపై సీఈజీసీ సభ్యులు సమాచారం అందజేస్తారు. కార్మికులకు ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా అనే విషయాన్ని పరిశీలిస్తారు. సీఈజీసీ ఏర్పాటులో జరుగుతున్న జాప్యాన్ని గమనిస్తే ఈ కార్యక్రమానికి సంబంధించి ఎలాంటి విమర్శలు వినే ఉద్దేశం ప్రభుత్వానికి లేనట్టుగా ఉంది' అని అశిష్ చెప్పారు. ఉపాధి పథకం సజావుగా సాగడంలో సీఈజీసీ కీలకపాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. పథకాన్ని మదింపు చేసి, కార్మికుల సమస్యలను సమీక్షించే అధికారం దానికి ఉన్నదని అన్నారు. సీఈజీసీ సిఫార్సులను ప్రభుత్వం విధిగా అమలు చేయనక్కరలేదని, కానీ మంత్రి నేతృత్వం వహిస్తున్నందున దానికి ప్రాధాన్యత ఉన్నదని అశిష్ చెప్పారు. కార్మికులు తమ హాజరును నమోదు చేయడానికి నేషనల్ మొబైల్ మానిటరింగ్ సర్వీస్ యాప్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అయితే అనేక ప్రాంతాలలో ఇంటర్నెట్ సదుపాయం సరిగా లేకపోవడంతో హాజరు నమోదు కావడం లేదు. తమ సంఘం ఇటీవలే గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సమావేశమై సీఈజీసీని పునర్వ్యవస్థీకరించాలని డిమాండ్ చేసిందని అశిష్ తెలిపారు. గత మూడు సంవత్సరాలలో ప్రభుత్వం ఉపాధి హామీ పథకం డాటాబేస్ నుంచి పెద్దఎత్తున జాబ్ కార్డుదారులను తొలగించింది. డూప్లికేట్ లేదా నకిలీ కార్డుల ఏరివేత ఎప్పుడూ జరిగే పనేనని ప్రభుత్వం సమర్థించుకుంటోంది. 2022-23లో రాష్ట్ర ప్రభుత్వాలు ఐదు కోట్లకు పైగా జాబ్ కార్డులను తొలగించాయి. ఏటా సగటున కోటి నుంచి కోటిన్నర కార్డులు మాత్రమే తొలగిస్తుంటారు. దానితో పోలిస్తే 2022-23లో తొలగించిన కార్డుల సంఖ్య బాగా ఎక్కువే. కార్డుల తొలగింపును వ్యతిరేకిస్తూ ఈ నెల 1 నుంచి 7వ తేదీ వరకూ ఎన్ఎస్ఎం దేశవ్యాప్తంగా పెద్దఎత్తున పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని నిర్వహించింది. పశ్చిమ బెంగాల్‌కు ఉపాధి హామీ నిధుల నిలిపివేతను నిరసిస్తూ సంతకాల సేకరణ జరిపింది. 2006-11 మధ్యకాలంలో వేతన సవరణ, సామాజిక ఆడిట్ వంటి వివిధ అంశాలపై సీఈజీసీ అర్థవంతమైన పాత్ర నిర్వహించిందని అశిష్ గుర్తు చేశారు. అయితే కీలక అంశాలపై వేర్వేరుగా నిపుణుల కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో సీఈజీసీ ప్రాధాన్యత తగ్గిందని తెలిపారు. ఇప్పుడు సీఈజీసీ ఏర్పాటును జాప్యం చేయడం ద్వారా ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసిందని ఆయన విమర్శించారు. సీఈజీసీని ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నిస్తూ గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి శైలేష్ కుమార్ సింగ్‌కు ఈ-మెయిల్ పంపినా ఇప్పటి వరకూ సమాధానం లభించలేదు.

విప్లవ నేతకు వీడ్కోలు



నివాళులర్పిస్తున్న నేపాల్ ప్రతినిధులు

వియత్నాం ప్రతినిధులు

సిరియా ప్రతినిధులు

చైనీస్ అంబాసిడర్

కేరళ సీఎం పినరయి విజయన్

పాలస్తీనా ప్రతినిధి

సీనియర్ నాయకులు

హమీద్ అన్సారీ

రష్యా ప్రతినిధి

బి.వి. రాఘవులు, ఎం.ఎ. బేబి

విజయరాఘవన్, బి.వెంకట్



రాఘవ లారెన్స్, రమేష్ వర్మ

క్రేజీ కాంబోలో భారీ ప్రాజెక్ట్

నిర్మాత, విద్యావేత్త, కె.ఎల్.యూనివర్శిటీ ఛైర్మన్ కోనేరు సత్యనారాయణ గురించి టాలీవుడ్‌లో తెలియనివారే ఉండరు. 'రాక్షసుడు, ఖిలాడీ'లాంటి బ్లాక్ బస్టర్ సినిమాల నిర్మాతగా ఆయన అందరికీ సుపరిచితులు.

ప్రస్తుతం ఆయన ఎ స్టూడియోస్ ఎల్ఎల్‌పీ పతాకంపై పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. నీలాద్రి ప్రొడక్షన్స్, హవీష్ ప్రొడక్షన్స్‌తో కలిసి లేటెస్ట్ ప్రాజెక్టును అనౌన్స్ చేశారు. తమ సంస్థలో ఇంతకు ముందు 'రాక్షసుడు, ఖిలాడీ' సినిమాలను తెరకెక్కించిన రమేష్‌వర్మతో మరోసారి ప్రాజెక్ట్ చేయనున్నారు. ఈసారి బిగ్ యాక్షన్ అడ్వంచర్‌కి శ్రీకారం చుట్టనున్నారు. రమేష్‌వర్మతో కోనేరు సత్యనారాయణకు ఇది హ్యాట్రిక్ కొలాబరేషన్.

ఇటీవల వరుస సక్సెస్‌లతో రాణిస్తున్న రాఘవ లారెన్స్ ఈ తాజా సినిమాలో హీరోగా నటించనున్నారు. అత్యంత భారీ వ్యయంతో ప్రాజెక్టును తెరకెక్కించనున్నారు మేకర్స్. కొరియోగ్రాఫర్‌గా అత్యున్నత ప్రతిభ కనబరిచి హీరోగా మెప్పిస్తున్న రాఘవ లారెన్స్ కెరీర్‌లో ఇది 25వ సినిమా కావడం విశేషం. నవంబర్‌లో షూటింగ్ ప్రారంభించి, వచ్చే ఏడాది సమ్మర్‌లో విడుదల చేయటానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

ప్యాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కనుంది ఈ ప్రాజెక్ట్. అనౌన్స్‌మెంట్ పోస్టర్ మీద షాడో అవతార్‌లో రాఘవ లారెన్స్ ఇమేజ్ ఆసక్తి రేకెత్తిస్తోంది. ఎగ్జైట్‌మెంట్ వర్డ్స్ ప్రాజెక్టుకు ఇన్‌స్టంట్‌గా హైప్ పెంచుతున్నాయి. ఇప్పటివరకు చూడని రీతిలో రాఘవ లారెన్స్‌ను స్క్రీన్‌పై ప్రజెంట్ చేసేందుకు దర్శకుడు రమేష్‌వర్మ రంగం సిద్ధం చేశారు. కథాకథనాల పరంగా ప్రేక్షకులకు ఈ సినిమా సరికొత్త అనుభూతినివ్వడం ఖాయం అని మేకర్స్ అంటున్నారు. టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారిన ఈ క్రేజీ ప్రాజెక్టు గురించి మరిన్ని విషయాలను త్వరలోనే ప్రకటిస్తామంటున్నారు మేకర్స్.

నవచిత్రం

భిన్న సస్పెన్స్ థ్రిల్లర్



వేదిక

హీరోయిన్ వేదిక లీడ్ రోల్‌లో నటిస్తున్న సినిమా 'ఫియర్'. ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్‌పై ప్రొడ్యూసర్ ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు డా॥ హరిత గోగినేని ఈ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లో కనిపించనున్నారు. ఈ సినిమా విడుదలకు ముందే వివిధ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్స్‌లో 60కి పైగా అవార్డులను గెల్చుకుని కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది.శనివారం ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను డైరెక్టర్, కొరియోగ్రాఫర్ ప్రభుదేవా సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ ఆసక్తికరంగా ఉందన్న ఆయన చిత్ర యూనిట్‌కు బెస్ట్ విషెస్ అందజేశారు. ఒక చీకటి గదిలో హీరోయిన్ భయపడుతూ చూస్తున్న స్టిల్‌తో డిజైన్ చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్ ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తోంది. డిఫరెంట్ సస్పెన్స్ థ్రిల్లర్ కథతో రూపొందిన ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. జెపి(జయప్రకాష్), పవిత్ర లోకేష్, అనీష్ కురువిల్ల, షాయాజీ షిండే, సత్యకృష్ణ, సాహితి దాసరి, షాని తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి మ్యూజిక్ - అనూప్ రూబెన్స్, కెమెరా - ఐ ఆండ్రూ, లిరిక్స్ - కృష్ణ కాంత్, కొరియోగ్రఫీ - విశాల్, రచన, ఎడిటింగ్, దర్శకత్వం - డా॥ హరిత గోగినేని.

పక్కా కమర్షియల్ హరుడు



'శ్రీ సీతా రాముల కల్యాణం చూతము రారండి, అన్నయ్య, ప్రేమ కోసం, శివ రామరాజు' లాంటి బ్లాక్ బస్టర్ సినిమాలతో అలరించిన హీరో వెంకట్ 'హరుడు' చిత్రంతో మరోమారు ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు.

మైత్రి ఆర్ట్స్ అండ్ మైత్రి బాక్సాఫీస్ బ్యానర్‌లో వెంకట్ హీరో రూపొందుతున్న మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ ఇది. శ్రీహరి ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. రాజ్ తాళ్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డా॥ ప్రవీణ్ రెడ్డి, డా॥ దిక్కల లక్ష్మణరావు నిర్మిస్తున్నారు.

ఈ సినిమా పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నవంబర్‌లో ఈ సినిమాని రిలీజ్ చేయడానికి మేకర్స్ సన్నహాలు చేస్తున్నారు.

ఈ సందర్భంగా దర్శకుడు రాజ్ తాళ్లూరి మాట్లాడుతూ,'ఇది కంప్లీట్ మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్. ప్రేక్షకులు కోరుకునే అన్ని ఎలిమెంట్స్ ఇందులో ఉంటాయి. ఇది అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించే కథ. వెంకట్‌కి ఇది మంచి కమ్ బ్యాక్ మూవీ అవుతుంది' అని అన్నారు.

ఈ చిత్రంలో హెబ్బా పటేల్, సలోని, నటాషా, అలీ, సుమన్, రవి వర్మ సుభాశ్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: రాజ్ తాళ్లూరి, సంగీతం: మని జీన్స్, డిఓపి: సన్నీ డి, ఆనంద్.

ఆటలు

స్పిన్ పిచ్‌లపై సాధన!

- చెపాక్‌లో భారత క్రికెటర్ల ప్రాక్టీస్
- తొలి టెస్టు ముంగిట శిక్షణ శిబిరం

నవతెలంగాణ-చెన్నై

భారత క్రికెటర్లు మరో సవాల్‌కు సిద్ధమవుతున్నారు. ముచ్చటగా మూడోసారి ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో పోటీపడేందుకు తహతహ లాడుతున్న టీమ్ ఇండియా స్వదేశంలో మరో టెస్టు సిరీస్ విజయంపై కన్నేసింది. ఇందులో భాగంగా ఈ నెల 19 నుంచి చెన్నై చెపాక్‌లో భారత్, బంగ్లాదేశ్ తొలి టెస్టు ఆరంభం కానుంది. 27 నుంచి కాన్పూర్‌లో రెండో టెస్టు జరుగనుంది. టెస్టుల్లో విజయశాతం 60కి పైగా కొనసాగించటంపై దృష్టి సారించిన రోహిత్‌సేన.. నాణ్యమైన బంగ్లాదేశ్ స్పిన్నర్లను ఎదుర్కొనేందుకు సిద్ధమవుతోంది. బంగ్లాదేశ్ క్రికెటర్లు నేడు చెన్నైకి చేరుకోనుండగా.. భారత క్రికెటర్లు ఇప్పటికే చెన్నైలో అడుగుపెట్టారు. చెపాక్ స్టేడియంలో సాధన షురూ చేశారు.

స్పిన్ పిచ్‌లపై ప్రాక్టీస్

ఇటీవల శ్రీలంక పర్యటనలో భారత క్రికెటర్లకు ఊహించని ఝలక్ తగిలింది. శ్రీలంక స్పిన్నర్లు భారత బ్యాటర్లను వన్డే సిరీస్‌లో సమర్థవంతంగా కట్టడి చేశారు. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మలతో కూడిన జట్టుపై వన్డే సిరీస్ విజయం సాధించారు. స్పిన్‌ను మెరుగ్గా ఆడలేకపోవటమే సిరీస్ ఓటమికి ప్రధాన కారణం. బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్‌లో ఆ పొరపాటు పునరావృతం కాకూడదని జట్టు మేనేజ్‌మెంట్ ముందు జాగ్రత్తలు తీసుకుంటుంది. ఇటీవల పాకిస్థాన్‌పై టెస్టు సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన ఉత్సాహంలో ఉన్న బంగ్లాదేశ్‌ను ఎదుర్కొనేందుకు ప్రణాళిక బద్దంగా సిద్ధం అవుతుంది. చెపాక్ పిచ్ స్పిన్‌కు




స్వర్గధామం. బంగ్లాదేశ్‌లో నాణ్యమైన స్పిన్నర్లకు కొదవ లేదు. దీంతో ప్రాక్టీస్ సెషన్లో విరాట్ కోహ్లి, రిషబ్ పంత్, రోహిత్ శర్మలు స్పిన్ పిచ్‌లుపై సాధన చేస్తున్నారు.

గంభీర్‌కు సవాల్

చీఫ్ కోచ్ గౌతం గంభీర్‌కు సైతం బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్ సవాల్ విసరనుంది. చీఫ్ కోచ్‌గా తొలి పర్యటనలోనే పరాజయం చవిచూసిన గంభీర్ ఇప్పుడు స్వదేశంలో కఠిన పరీక్ష ఎదుర్కొనున్నాడు. గతంలో భారత జట్టు స్వదేశీ పిచ్‌లను పేసర్లకు అనుకూలంగా తయారు చేశారు. కానీ ఇప్పుడు గౌతం గంభీర్ చెపాక్‌లో ఎర్ర మట్టితో చేసిన స్పిన్ పిచ్‌ను కోరినట్టు తెలుస్తోంది. సెంటర్ పిచ్‌పై పచ్చిక కనిపిస్తున్నా.. క్యూరేటర్ పిచ్‌పై ఎంపిక చేసిన ప్రదేశాల్లోనే నీళ్లు పడుతున్నట్టు తెలుస్తోంది. యువ క్రికెటర్లు యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ సైతం స్పిన్ పిచ్‌లపై సాధన చేశారు.

తిలక్ వర్మ సెంచరీ

ఇండియా-డితో దులీప్ మ్యాచ్



అనంతపురం : హైదరాబాదీ స్టార్ ఆటగాడు తిలక్ వర్మ (111 నాటౌట్, 193 బంతుల్లో 9 ఫోర్లు) శతక మోత మోగించాడు. ఫిట్‌నెస్ సమస్యలతో ఇటీవల జాతీయ క్రికెట్ అకాడమీలో రిహాబిలిటేషన్‌లో కొనసాగిన తిలక్ వర్మ దులీప్ ట్రోఫీతో రీ ఎంట్రీ ఇచ్చాడు. ఇండియా-డి బౌలర్లను ఉతికారేసిన తిలక్ వర్మ అజేయ సెంచరీతో చెలరేగాడు. తిలక్ వర్మకు తోడు ఓపెనర్ ప్రథమ్ సింగ్ (122) సైతం శతకంతో మెరిశాడు. దీంతో ఇండియా-ఏ రెండో ఇన్నింగ్స్‌లో 380/3 పరుగుల భారీ స్కోరు వద్ద డిక్లరేషన్ ప్రకటించింది. కెప్టెన్ మయాంక్ అగర్వాల్ (56), శశ్వాంత్ రావత్ (64 నాటౌట్, 88 బంతుల్లో 7 ఫోర్లు) అర్ధ సెంచరీలతో కదం తొక్కారు. తొలి ఇన్నింగ్స్‌లో ఇండియా-ఏ 290 పరుగులు చేయగా.. ఇండియా-డి తొలి ఇన్నింగ్స్‌లో 183 పరుగులకే కుప్పకూలింది. 488 పరుగుల రికార్డు ఛేదనలో ఇండియా-డి ఎదురీదుతోంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఇండియా-డి 62/1 పరుగులతో పోరాడుతోంది. యశ్ దూబె (15 నాటౌట్), రికీ భుయ్ (44 నాటౌట్) అజేయంగా ఆడుతున్నారు. ఇండియా-డి విజయానికి మరో 426 పరుగుల దూరంలో నిలువగా.. ఇండియా-ఏ గెలుపుకు మరో 9 వికెట్ల దూరంలో నిలిచింది.

దులీప్ ట్రోఫీలో ఇండియా-సి, ఇండియా-బి మ్యాచ్ ఆసక్తికరంగా సాగుతోంది. ఇండియా-సి తొలి ఇన్నింగ్స్‌లో 525 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. బదులుగా ఇండియా-బి తొలి ఇన్నింగ్స్‌లో 101 ఓవర్లలో 309/7 పరుగులతో పోరాడుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో మరో 216 పరుగులు వెనుకంజలో నిలిచిన ఇండియా-బి... ఓపెనర్ అభిమన్యు ఈశ్వరన్ (143 నాటౌట్, 262 బంతుల్లో 12 ఫోర్లు, 1 సిక్స్)పై ఆశలు పెట్టుకుంది. జగదీశన్ (70)తో కలిసి తొలి వికెట్‌కు 129 పరుగులు జోడించిన అభిమన్యుకు మిడిల్ ఆర్డర్ నుంచి సహకారం లభించలేదు. ముషీర్ ఖాన్ (1), సర్ఫరాజ్ ఖాన్ (16), రింకూ సింగ్ (6), నితీశ్ కుమార్ రెడ్డి (2), వాషింగ్టన్ సుందర్ (13) నిరాశపరిచారు. టెయిలెండర్లు సాయి కిశోర్ (21), రాహుల్ చాహర్ (18 నాటౌట్)తో కలిసి అభిమన్యు పోరాటం కొనసాగించాడు. అభిమన్యు క్రీజులో ఉండటంతో ఇండియా-బి నేడు ఉదయం సెషన్లో వీలైనన్ని ఎక్కువ పరుగులు చేయటంపై దృష్టి సారించనుంది. దులీప్ ట్రోఫీ రెండో రౌండ్ మ్యాచ్‌లకు నేడు ఆఖరు రోజు ఆట.

హాకీ ప్లేయర్ జ్యోతికి సన్మానం

హైదరాబాద్ : భారత సీనియర్ మహిళల హాకీ జట్టు ప్రాబబుల్స్‌కు ఎంపికైన తెలంగాణ అమ్మాయి ఈదుల జ్యోతి రెడ్డిని తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్) చైర్మన్ కే. శివసేనా రెడ్డి శనివారం గచ్చిబౌలిలోని తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. భారత జట్టు శిక్షణ శిబిరానికి ఎంపికైన జ్యోతి.. ఆసియా హాకీ చాంపియన్‌షిప్‌లో పోటీపడే భారత జట్టులో చోటు సాధించాలని శివసేనా రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణ హాకీ



కెప్టెన్‌గా జ్యోతి జాతీయ స్థాయిలో రాణించింది. జూనియర్ వరల్డ్‌కప్, ఖేలో ఇండియా క్రీడల్లో సత్తా చాటి జాతీయ జట్టు తరఫున అరంగ్రేటం చేసేందుకు ఎదురుచూస్తోంది. శాట్ తరఫున జ్యోతికి పూర్తి సహకారం అందిస్తామని శివసేనా రెడ్డి హామీ ఇచ్చారు.


ఏచూరి అంతిమ యాత్రలో అగ్రనేతలు



ఏచూరికి నివాళి అర్పిస్తూ మహా ప్రదర్శన


సోనియాతో ప్రకాశ్ కరత్


పొలిట్ బ్యూరో సభ్యుల నివాళి


నివాళి అర్పిస్తున్న సీపీఐ(ఎం) ఏపీ నేతలు


ఉదయనిధి స్టాలిన్, దయానిధి మారన్




బిమన్‌బసు


ఏయిమ్స్‌కు ఏచూరి భౌతిక కాయాన్ని అప్పగిస్తున్న కుటుంబ సభ్యులు


సోనియాతో ఏచూరి కుటుంబం


శైలజటీచర్ తదిరుల నివాళులు

ఏచూరికి జాతీయ, అంతర్జాతీయ నేతల

ఘన నివాళి

తమ జ్ఞాపకాలను పంచుకున్న విదేశీ ప్రతినిధులు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి జాతీయ, అంతర్జాతీయ నేతలు ఘన నివాళి అర్పించారు. ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించేందుకు పలు దేశాల ప్రతినిధులు కూడా ఏకేజీ భవన్‌కు చేరుకున్నారు. నేపాల్ మాజీ ప్రధాన మంత్రి మాధవ్ కుమార్ నేపాల్, భారత్‌లో చైనా రాయబారి ఝూ హైహాంగ్, రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్, వియత్నాం రాయబారి గుయెన్ థాన్ హై, సిరియా రాయబారి డా. బాసిమ్ అల్ ఖతీబ్, పాలస్తీనా రాయబారి అద్నాన్ అబు అల్హయ్జా, క్యూబా రాయబారి (చార్జ్ డి ఎఫైర్స్) అబెల్ అబెల్లె డెస్పాయిగ్నే తదితరులు ఏచూరికి కడసారి నివాళులు అర్పించిన తర్వాత సందర్శకుల డైరీలో తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ భారత్-రష్యా స్నేహబంధాన్ని బలోపేతం చేసేందుకు సీతారాం ఏచూరి విశేష కృషి చేసిన నాయకుడని పేర్కొన్నారు. దశాబ్దాలుగా ఏచూరి వ్యక్తిగతంగా సన్నిహితుడని, ఆయన అకాల నిష్క్రమణ తీరని లోటు అని డెనిస్ అలిపోవ్ అన్నారు. నియంతృత్వానికి వ్యతిరేకంగా నేపాలీ ప్రజలు చేస్తున్న పోరాటాలకు గొప్ప మద్దతునిచ్చిన నాయకుడు ఏచూరి అని మాధవ్ కుమార్ తన నేపాల్ విజిటర్స్ డైరీలో రాశారు. సిరియా రాయబారి బాసిమ్ అల్ ఖతీబ్ ఏచూరి సిరియాకు శ్రేయోభిలాషి, సన్నిహిత మిత్రుడని పేర్కొన్నారు. తన సిద్ధాంత వైఖరిని ఆయుధంగా చేసుకుని బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడిన నాయకుడని, అలాంటి సోదరులను పోగొట్టుకున్నప్పుడు జీవితం కష్టమనే వాస్తవికత వెల్లడవుతుందని తెలిపారు. చైనా ప్రజలకు అత్యంత ఆప్తమిత్రుడు ఏచూరి అకాల మరణం పట్ల చైనా రాయబారి ఝూ హేహాంగ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. భారత్-చైనా సంబంధాలను బలోపేతం చేసేందుకు ఏచూరి అందించిన అమూల్యమైన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు.

సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి భౌతికకాయానికి నివాళులు అర్పించేందుకు పార్టీ ప్రధాన కార్యాలయం ఏకేజీ భవన్‌కు పెద్ద ఎత్తున జాతీయ రాజకీయ, సామాజిక ప్రముఖులు చేరుకున్నారు. కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, అశోక్ గెహ్లాట్, కాంగ్రెస్ నేతలు పి చిదంబరం, జైరాం రమేష్, రాజీవ్ శుక్లా, సచిన్ పైలట్, మణిశంకర్ అయ్యర్, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి రాజా, ఎన్‌సిపి అధ్యక్షుడు శరద్ పవార్, మాజీ ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, డీఎంకె నేతలు ఉదయనిధి స్టాలిన్, దయానిధి మారన్, టిఆర్ బాలు, కనిమొళి, మహారాష్ట్ర ప్రతిపక్ష నేత విజయ్ వడేటివార్, ప్రబీర్ పుర్కాయస్థ, ఆప్ నేతలు మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్, రాఘవ్ చద్దా, గోపాల్ రాయ్, ఆర్‌జెడి నేత మనోజ్ కుమార్, ఝా, సీపీఐ ఎంఎల్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఫార్వర్డ్ బ్లాక్ ప్రధాన కార్యదర్శి జి. దేవరాజన్, ఆర్‌ఎస్‌పి ప్రధాన కార్యదర్శి మనోజ్ భట్టాచార్య, కేరళ కాంగ్రెస్ నాయకుడు జోస్ కె మణి, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ పిడిటి ఆచారి, మాజీ చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ వజాహత్ హబీబుల్లా, చరిత్రకారిని రొమిలా థాపర్, ప్రొఫెసర్ జి.ఎన్ సాయిబాబా, స్వరాజ్ అభియాన్ యోగేంద్ర యాదవ్, సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, ఏచూరి మాజీ భార్య ఇంద్రాణి మజుందార్, వివిధ దేశాల రాయబారులు వచ్చి నివాళులర్పించారు. ముస్లిం లీగ్ ఎంపిలు పికె కున్హాలికుట్టి, ఇటి మహ్మద్ బషీర్, హారిస్ బిరాన్, సిపిఐ ఎంపిలు పి సంతోష్ కుమార్, పిపి సునీర్, మహిళా ఫెడరేషన్ నేషనల్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి అన్నీ రాజా, ఐఎన్‌ఎల్ ప్రధాన కార్యదర్శి సులైమాన్ సేఠ్, ఢిల్లీ ఆర్చ్ బిషప్ అనిల్ కుటో, శాంతిగిరి ఆశ్రమ ప్రధాన కార్యదర్శి స్వామి గురురత్నం జ్ఞాన తపస్వీ, జమాత్ ఇస్లామీ అమీర్ టి ఆరిఫ్ అలీ, ప్రొ. కెవి థామస్, కేంద్ర మాజీ మంత్రి సురేష్ ప్రభు కూడా నివాళులర్పించారు.

సీపీఐ(ఎం), ప్రజా సంఘాల నేతల ఘన నివాళి

పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాష్ కరత్, పినరయి విజయన్, బృందాకరత్, మాణిక్ సర్కార్, బివి రాఘవులు, ఎంఎ బేబీ, సుభాషిణీ అలీ, మహమ్మద్ సలీం, అశోక్ ధావ్లే, రామచంద్రదోమ్, తపన్ సేన్, జి. రామకృష్ణన్, నీలోపాల్ బసు, ఎ విజయరాఘవన్, ఎంవి గోవిందన్‌లు నివాళులర్పించారు. సీనియర్ నేతలు బిమన్ బోస్, హనన్ మొల్లా, పి కరుణాకరన్, కేరళ నుంచి కేంద్ర కమిటీ సభ్యులు ఇపి జయరాజన్, టిఎం థామస్ ఐజాక్, పికె శ్రీమతి, కెకె శైలజ తదితరులు కూడా వచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి పినరయి విజయన్ పూలమాల వేసి నివాళులర్పించారు.

సీపీఐ(ఎం) ఎంపీలు కె. రాధాకృష్ణన్, అమ్రారామ్, ఎస్.వెంకటేశన్, సచ్చితానందం, జాన్ బ్రిటాస్, వి.శివదాసన్, ఎఎ.రహీమ్ పుష్పగుచ్ఛాలు ఉంచారు. కేరళ మంత్రులు కెఎన్ బాలగోపాల్, పి రాజీవ్, సాజి చెరియన్, మహ్మద్ రియాజ్, ఎంబి రాజేష్, విఎన్ వాసవన్, ఆర్ బిందు, రామచంద్రన్ కదనపల్లి, స్పీకర్ ఎఎన్ షంషీర్ తదితరులు నివాళులర్పించారు. సీనియర్ నేత విఎస్ అచ్యుతానందన్ తరపున ఆయన కుమారుడు విఎ అరుణ్‌కుమార్ పుష్పగుచ్ఛం అందించారు.

సీఐటీయూ అఖిల భారత అధ్యక్షురాలు కె హేమలత, ఎఐకెఎస్ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్, ఏఐఎడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి వెంకట్, ఐద్వా ప్రధాన కార్యదర్శి మరియం దావలే, కోశాధికారి ఎస్.పుణ్యవతి, డీవైఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి హిమగ్నా భట్టాచార్య, కేంద్ర కార్యదర్శివర్గ సభ్యుడు జెక్ సి థామస్, ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షులు విపి సాను, ప్రధాన కార్యదర్శి మయూఖ్ బిశ్వాస్ పుష్పగుచ్ఛాలు అందించారు. సహమత్, జననాట్య మంచ్, జనసంస్కృతి, వరల్డ్ మలయాళీ అసోసియేషన్ కార్యకర్తలు నివాళులర్పించారు.



సీతారాం ఏచూరికి తెలుగు రాష్ట్రాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల నేతలు, సామాజిక కార్యకర్తలు నివాళి అర్పించారు. వైసీపీ ఎంపీ విజయ సాయిరెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ కెఆర్ సురేష్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు జెడి శీలం, చింతా మోహన్, సామాజిక కార్యకర్త బెజవాడ విల్సన్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తదితరులు నివాళి అర్పించారు.

విప్లవాంజలి

ఉద్వేగభరితంగా ఏచూరి అంతిమయాత్ర

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మార్క్సిస్టు నేత, సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి ప్రజలు, సహచర నేతలు, మేధావులు కన్నీటి వీడ్కోలు పలికారు. సమ సమాజ నిర్మాణానికి అర్ధ శతాబ్దానికి పైగా అలుపెరగని పోరాటం చేసిన ప్రియతమ సహచరుడికి సీపీఐ(ఎం) శ్రేణులు అశ్రు నయనాలతో అంజలి ఘటించారు. వామపక్ష, అభ్యుదయ రాజకీయాలపై, ఆలోచనల ప్రపంచంపై అసాధారణ వెలుగులు నింపిన జీవితం ఇప్పుడు అజరామరమైన జ్ఞాపకం. భారతదేశాన్ని సెక్యులర్‌గా ఉంచేందుకు పోరాడిన యోధుడికి ఘన వీడ్కోలు లభించింది. వేలాది మంది హాజరైన భావోద్వేగ అంతిమ యాత్ర తరువాత సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి భౌతికకాయాన్ని వైద్య పరిశోధనలు, బోధనల నిమిత్తం ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) అనాటమీ విభాగానికి అప్పగించారు. మూడేళ్ల క్రితం, ఏచూరి తల్లి కల్పకం మృతదేహాన్ని కూడా వైద్య విద్య కోసం ఎయిమ్స్‌కు అప్పగించారు. ఉదయం 10 గంటల ప్రాంతంలో సౌత్ వెస్ట్ ఢిల్లీలోని వసంత్‌కుంజ్‌లోని ఆయన నివాసం నుంచి అంబులెన్స్‌లో భౌతికకాయాన్ని సీపీఐ(ఎం) ప్రధాన కార్యాలయం భాయ్ వీర్‌సింగ్ మార్గ్‌లోని ఏకేజీ భవన్‌కు తీసుకొచ్చారు. ఏచూరి భార్య సీమా చిస్తీ, కుమార్తె అఖిల, కుమారుడు డానిష్, సోదరుడు శంకర్ తదితరులు వెంటవచ్చారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఏకేజీ భవన్ ఆవరణలో ప్రత్యేకంగా సిద్ధం చేసిన స్థలంలో ప్రజల సందర్శనార్థం ఉంచి, భౌతికదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, మాణిక్ సర్కార్, బృందాకరత్, బీవీ రాఘవులు, నీలోత్పల్ బసు, ఎమ్ఏ బేబి ముందున్నారు. అనంతరం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ, పశ్చిమ బెంగాల్, త్రిపుర, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్, బీహార్, రాజస్థాన్, మహారాష్ట్ర సహా వివిధ రాష్ట్ర కమిటీల ప్రతినిధులు నివాళులర్పించారు. కడసారి ఆయన్ని చూసేందుకు అన్ని వర్గాల ప్రజలు తరలి వచ్చారు. విద్యార్థులు, కార్మికులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, గృహిణులు, వివిధ రాజకీయ పార్టీలు, సామాజిక సంఘాల కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

ఏచూరి జోహార్.. కామ్రేడ్ అమర్ రహే


"కామ్రేడ్ సీతారాం ఏచూరి అమర్ రహే", "లాల్ సలామ్, సలామ్ సలామ్" వంటి నినాదాలు, విప్లవ గీతాలు అక్కడి వాతావరణాన్ని ఉద్విగ్నం చేశాయి. మధ్యాహ్నం మూడు గంటలకు సీతారాం ఏచూరి అంతిమయాత్ర ప్రారంభమైంది. గోల్‌మార్కెట్‌లోని సీపీఐ(ఎం) కార్యాలయం వద్ద ప్రారంభమై గురుద్వార్, కేంద్ర ఎన్నికల సంఘం కార్యాలయం, సెంట్రల్ పోస్టు ఆఫీస్ (డాక్ భవన్), పటేల్ చౌక్ మెట్రోస్టేషన్ మీదుగా జంతర్ మంతర్ రోడ్డు వరకు సాగింది. దాదాపు రెండు కిలోమీటర్ల మేర సాగిన అంతిమ యాత్రలో ముందు భాగంలో రెడ్‌షర్ట్ వాలంటీర్లు ఏచూరి చిత్ర పటాలు, సీపీఐ(ఎం) జెండాలు చేబూని ముందు నడిచారు. ఆ తర్వాత ఏచూరి భౌతిక కాయంతో అంబులెన్స్...దానివెంట సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్, మాణిక్ సర్కార్, బృందాకరత్, బీవీ రాఘవులు, అశోక్ ధావలే, జి. రామకృష్ణన్, ఎంఎ బేబి, విజయరాఘవన్, ఎంవి గోవిందన్ మాస్టార్ తదితరులు నడిచారు. వారి వెనుక కేంద్ర కమిటీ సభ్యులు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి ప్రతినిధులు, ప్రొఫెసర్లు, విద్యార్థులు, న్యాయవాదులు నడిచారు. జంతర్ మంతర్ రోడ్డు నుంచి ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ ఎస్కార్ట్‌లో అంబులెన్స్‌లో భౌతిక కాయాన్ని ఎయిమ్స్‌కు తరలించారు. సాయంత్రం 4.40 గంటలకు ఏచూరి కుటుంబ సభ్యులు, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు భౌతిక కాయాన్ని ఎయిమ్స్ అనాటమీ విభాగానికి అప్పగించారు. 10 నిమిషాలపాటు ఏచూరిని కడసారి చూసి, ఆ తర్వాత అందరూ హాల్ నుంచి బయటకు వచ్చారు. బృందాకరత్ తలుపు మూసివేశారు. గొప్ప విప్లవకారుడి భౌతిక కాయాన్ని వైద్య ప్రపంచం సొంతం చేసుకుంది. అంతిమ యాత్రలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, బి.వెంకట్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, టి. సాగర్, జాన్ వెస్లీ, డిజి నరసింహారావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, నేతలు పి. మధు, ఎస్ పుణ్యవతి, హేమలత, ఆర్. అరుణ్ కుమార్, వై. వెంకటేశ్వరరావు, వి.ఉమా మహేశ్వరరావు, వి.కృష్ణయ్య పాల్గొన్నారు.

ఏచూరి లేని లోటు పూడ్చలేనిది

సీఎం సీపీఆర్ఓ బోరెడ్డి అయోధ్యరెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పట్ల సీఎం సీపీఆర్ఓ బోరెడ్డి అయోధ్యరెడ్డి తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. ఆయన మరణం దేశంలోని వామపక్షవాదులు, లౌకికవాదులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలిపారు. ఆయన వామపక్షనేత అయినప్పటికీ రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలు ఏచూరిని అభిమానిస్తారని గుర్తు చేశారు. నిరంతర అధ్యయనశీలి, ప్రజా పోరాటాల పట్ల నిబద్ధత గల నేత, నిఖార్సైన మార్క్సిస్టు ఏచూరి లేని లోటు పూడ్చలేనిదని నివాళులర్పించారు.


శరద్ పవార్


అఖిలేశ్ యాదవ్

నవతెలంగాణ
మానవి
ఆదివారం 15 సెప్టెంబరు 2024
www.navatelangana.com
రంగారెడ్డి



సాయుధ రైతాంగ పోరాటంలో తమ కోసం పోరాడుతున్న కమ్యూనిస్టులను కాపాడుకునేందుకు చిత్రహింసలు అనుభవించిన మహిళలు ఎందరో ఉన్నారు. దళాల జాడ చెప్పమంటూ చావబాదేవారు. జైల్లో నిర్బంధించి చింతబరికెలతో కొట్టేవారు. రక్తం కారుతున్నా తమ నాయకుల జాడమాత్రం చెప్పేవారు కాదు. అంతటి తెగవను చూపారు ఆనాటి మహిళలు. అలాంటి వారిలో దూడల సాలమ్మ ఒకరు.

చిత్రహింసలు పెట్టినా రహస్యాలు చెప్పలేదు

వీర తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న వృద్ధ విప్లవ నారి దూడల సాలమ్మ. 'వీర తెలంగాణ మాది' పుస్తకం వచ్చే నాటికి ఆమె వయసు 90 ఏండ్లు. సాలమ్మ పుట్టిన ఖలిషాపురం గ్రామం పోరాట కాలం నాటికి దేశముఖ్‌ల ఆధీనంలో ఉంది. కేశవరావు, రంగారావు, లింగాలరెడ్డి దొరలు దీన్ని పాలించేవారు. వారి ఏజెంట్లుగా దిద్దెంకి వీరయ్య, దుబ్బాక బక్కయ్యలు వుండేవారు. వారు దొరల వత్తాసుతో మహాక్రూరంగా ప్రవర్తించేవారు. వెట్టి చేయించేవారు. గౌడ కులానికి చెందిన సాలమ్మ పోరాట కాలం నాటికే భర్తను కోల్పోయింది. చిన్నవాళ్లయిన ఇద్దరు కొడుకులను సాకుతూ వుండింది.

ఆమె ఇల్లే పార్టీ కేంద్రం



దొడ్డి కొమరయ్య అమరుడైన తర్వాత పెరుమాండ్ల యాదగిరి, గుజ్జుల నారాయణ, గుజ్జుల వీరయ్యలు ఆంధ్ర మహాసభ సందేశాన్ని గ్రామానికి తీసుకొని వచ్చేవారు. ఆనాడు చకిలం యాదగిరిరావు, నల్లా నర్సింహులు, వడ్లకొండ నరహరి, రాంరెడ్డి, ముకుందరెడ్డి తరచూ గ్రామానికి వస్తుండేవారు. వారందరినీ సాలమ్మ సాదరంగా ఆహ్వానించి తగు ఏర్పాట్లు చేసేది. ఆనాడు ఆమె ఇల్లే పార్టీ కేంద్రంగా ఉండేది. అందువల్ల దొరల దృష్టి ఆమెపై పడింది.

చిత్రహింసలు పెట్టినా...

పోలీసుల అరాచకాలు పెరిగిపోవడంతో ఊరు నుండి రహస్యంగా పరారై నల్ల నర్సింహులు, గబ్బెట తిర్మలెడ్డి నాయకత్వాన వున్న కేంద్ర దళాన్ని కలిసింది. ఆ దళంలో తుపాకీ చేబూని పనిచేసింది. కామ్రేడ్ మల్లుస్వరాజ్యంతో ఈమెకు మంచి పరిచయం ఉంది. బైరాన్‌పల్లి హత్యాకాండ జరగటానికి ముందు రోజు దళంతోపాటు ఆమెకూడా అక్కడే ఉంది. రజాకారులు ఆమె ఇంటిని దోచేసి, ధ్వంసం చేశారు. ఆమె అన్ననే ద్రోహ బుద్ధితో గ్రామానికి రమ్మని ఆమెకు కబురుపెడతాడు. అన్న అసలు రూపం తెలియక సాలమ్మ దళం దగ్గర అనుమతి తీసుకొని ఊరికి వెళుతుంది. అలా వెళ్లిన ఆమెను మైసూరు పోలీసులు నిర్బంధించి చిత్ర హింసలు పెడతారు. అయినప్పటికీ ఆమె నుండి ఒక్క రహస్యాన్ని రాబట్టలేకపోతారు. అంతటి సాహస వనిత సాలమ్మ. ■

నటనకు పనికి రావన్నారు.. ఐరన్ లెగ్ అన్నారు.. ఇలా ఎన్నో రకాలుగా అవమానించారు, అవహేళన చేశారు. అయినా అన్నిటినీ భరిస్తూ వచ్చిన అవకాశాలను అందుకుంటూ నటిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగు చిత్రసీమలో అగ్ర కథానాయికగా నటించి ప్రేక్షకుల హృదయాల్లో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. ఆమే బాహుబలి శివగామి రమ్యకృష్ణ. చాలా ఏండ్ల తర్వాత ఈ మధ్యనే జైలర్ సినిమాలో రజనీకాంత్ సరసన నటించారు. సౌత్ ఇండస్ట్రీలో లేడీ సూపర్ స్టార్‌గా పేరు తెచ్చుకున్న ఆమె పుట్టిన రోజు సందర్భంగా మరిన్ని విశేషాలు.



లేడీ సూపర్ స్టార్ రమ్యకృష్ణ

రమ్యకృష్ణ 1970 సెప్టెంబర్ 15న చెన్నైలో పుట్టారు. ఆమె తమిళ సినీ హాస్యనటుడు, మాజీ పార్లమెంటు సభ్యుడైన రామస్వామికి మేనకోడలు. 13 ఏండ్ల వయసులో తన నటనా జీవితాన్ని ప్రారంభించారు. ఆమె మొదటిసారి తమిళంలో వై.జి.మహేంద్ర 'వెళ్లై మనసు'లో ప్రధాన పాత్ర పోషించారు. ఆ సినిమాలో నటించేటప్పటికీ ఆమె ఎనిమిదవ తరగతి చదువుతున్నారు.

అవకాశాలు రాలేదు

యుక్త వయసులో తెలుగు సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి 'ఇద్దరు మిత్రులు' చిత్రంతో కథానాయకగా ప్రవేశించారు. సూత్రధారులు చిత్రం ద్వారా మంచి నటిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. ఆ తర్వాత చాలా కాలం తెలుగులో ఆమెకు సరైన అవకాశాలు రాలేదు. దాంతో అందరూ ఐరన్‌లెగ్ అనేవారు. అయినా తన ప్రయత్నాలను వదల్లేదు. 1992లో విడుదలైన 'అల్లుడుగారు' చిత్రం ద్వారా ఈమె నటనా జీవితం ఓ మలుపు తిరిగింది. కె.రాఘవేంద్రరావు దర్శకత్వంలో ఈమె నటించిన అన్ని సినిమాలు విజయవంతమయ్యాయి. దాంతో రమ్యకృష్ణ నటిస్తే చాలు అఖండ విజయం లభిస్తుంది అనే నమ్మకం నిర్మాతలకు కలిగింది. 1990 నుండి 2000 వరకు దాదాపు దశాబ్ద కాలం పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ సినిమాల్లో నటిస్తూ ఎంతో బిజీగా గడిపారు.

అంతర్జాతీయ గుర్తింపు

అగ్ర హీరోలు అందరితోనూ ఆమెకు విజయవంతమైన సినిమాలున్నాయి. రజనీకాంత్‌తో నటించిన 'నరసింహ' చిత్రంలో ఆయనతో పోటీపడి మరీ చేసిన నీలాంబరి పాత్రను రక్తి కట్టించారు. ఆ చిత్రంలోని ఆమె నటన ఇప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందంటే ఆశ్చర్యం లేదు. భారతదేశంలోనే కాకుండా సింగపూర్, లండన్, ఫ్రాన్స్, జపాన్ లాంటి దేశాల్లోనూ ఈ చిత్రం విడుదలై అంతర్జాతీయంగా కూడా ఆమెకు మంచి పేరు తెచ్చి పెట్టింది. ఆమె చిన్నతనంలో కూచిపూడి, భరత నాట్యంలో ప్రాథ మిక శిక్షణ పొంది అనేక రంగస్థల ప్రదర్శ నలు కూడా ఇచ్చారు.

శివగామిగా...

రమ్యకృష్ణ మంచి నాట్యకారిణి అయినప్పటికీ సినీ రంగంలో ఆ కోణంలో నటించే పాత్ర, అవకాశం ఎప్పుడూ ఆమెకు లభించలేదు. ప్రముఖ తెలుగు సినిమా దర్శకుడు కృష్ణవంశీని 2003 జూన్ 12న వివాహం చేసుకొని హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. వీరికి ఒక కొడుకు. రమ్యకృష్ణ నటనకు గుర్తింపుగా 4 ఫిలింఫేర్ అవార్డులు, మూడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నంది అవార్డులు, తమిళనాడు రాష్ట్ర చలనచిత్ర అవార్డు అందుకున్నారు. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన బాహుబలి 1, బాహుబలి 2లో రాజమాత శివగామి పాత్రలో అద్భుతమైన నటనను ప్రదర్శించారు. ఎన్నో ప్రశంసలు అందుకున్నారు.

కాలంతో పాటు మనమూ మారాలి

చాలా ఏండ్ల తర్వాత రజనీకాంత్ కాంబినేషన్లో జైలర్ చిత్రంలో నటించడం, అది సూపర్ హిట్ కావడం తన జీవితంలో మర్చిపోలేని సంఘటన అని ఆమె ప్రేక్షకులతో పంచుకున్నారు. సినీ నటులకు వృత్తిపరంగా విజయం సాధించటం అనేది నూటికి నూరు శాతం ఎంతో అవసరం. 'విజయం సాధించడం మాత్రమే ముఖ్యం కాదు. మంచి పాత్రలు రావాలి. కొన్నిసార్లు మంచి పాత్రలు ఉంటాయి, అభినందనలు వస్తాయి. కానీ సినిమా పరంగా కలెక్షన్స్ ఉండవు. మేము నటించే రోజుల్లో పొరపాట్లు చేసినా వాటిని దిద్దుకోవడానికి సమయం ఉండేది. కానీ ఇప్పుడు ఆ టైం లేదు. ఎంతో మంది వస్తున్నారు, వెళ్తున్నారు. అప్పట్లో ఎన్నో ఏండ్లకు సంపాదించుకునే పేరూ, గుర్తింపు ఇప్పుడు ఒక్క సక్సెస్ తోనే సంపాదిస్తున్నారు. అయితే కాలంతో పాటే అన్నీ మారుతున్నాయి. దాంతోపాటు మనమూ మారాలి. మార్పు సహజం. ఆ మార్పుకి అందరూ అడ్జస్ట్ అవ్వాలి' అంటారు ఆమె.

- పాలపర్తి సంధ్యారాణి

హామీలు అడిగితే..దాడులు చేయిస్తారా?

పోలీసుల డైరెక్షన్‌లోనే కౌశిక్‌రెడ్డిపై దాడి :

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కొండాపూర్‌లోని కౌశిక్ రెడ్డి ఇల్లు పరిశీలన

ఆ ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని డిమాండ్

నవతెలంగాణ-మియాపూర్

తొమ్మిది నెలల సీఎం రేవంత్‌రెడ్డి పాలన అసమర్థుడి జీవన యాత్రలా సాగుతోందని, హామీల అమలు గురించి అడిగితే దాడులు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో దుష్ట సంస్కృతికి రేవంత్ తెరలేపారని విమర్శించారు. ఆరు గ్యారంటీలు అమలు చేయమంటే.. డైవర్ట్ పాలిటిక్స్ చేస్తూ ప్రతిపక్ష ఎమ్మెల్యేల మీద దాడులు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా కొండాపూర్‌లోని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటికి కేటీఆర్ వెళ్లారు. కౌశిక్‌రెడ్డి ఇంటిపై ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, అనుచరులు చేసిన దాడి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ప్రజాపాలనలో అందరికీ స్వేచ్ఛ ఉంటుందని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి తనను ప్రశ్నిస్తే తట్టుకోలేకపోతున్నారన్నారు. ప్రశ్నించిన ఎమ్మెల్యే ఇంటిపై దాడికి ప్రేరిపించిన దిక్కుమాలిన సీఎం అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పరిపాలన చేతగాక ఢిల్లీకి ప్రదక్షిణలు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటి వరకు 22 సార్లు ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొట్టారన్నారు. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడటం ఖాయమన్నారు. కోర్టు తీర్పు ఇచ్చిన రోజే అరికెపూడి గాంధీకి పీఏసీ చైర్మెన్ పదవి ఇవ్వడం సిగ్గు చేటన్నారు. అదే విషయమై కౌశిక్ రెడ్డి ప్రశ్నిస్తే సమాధానం లేక సహనం కోల్పోయి బజారు భాషతో బూతులు మాట్లాడటం ఏంటని ప్రశ్నించారు. గతంలో ఇదే రేవంత్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 'పార్టీ మారిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టండి' అంటూ హింసకు ప్రేరేపించే వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. అయినా తాము ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి న్యాయ పోరాటం చేస్తుంటే ఓర్వలేకపోతున్నారన్నారు. పోలీసుల డైరెక్షన్‌లోనే కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి జరిగిందని ఆరోపించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ దృష్టిలో రేవంత్ చిట్టినాయుడితో సమానమని ఎద్దేవా చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఇప్పటికైనా ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలన్నారు. ప్రాంతీయతత్వం మీద దాడులు గతంలో లేవు, ఇప్పుడూ ఉండబోవన్నారు. బీఆర్ఎస్ పార్టీకి హైదరాబాద్ ప్రజలు అండగా నిలిచారని, రేవంత్ కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ రంగాన్ని, ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

2030 డిమాండ్ అంచనాతో గ్రీన్ ఎనర్జీకి కృషి

టెయిల్ ఎండ్ ప్రాంతాల సాగునీటి పరిష్కారానికి పత్తిపాక రిజర్వాయర్ : ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి

ఎల్లంపల్లి భూనిర్వాసితులకు రూ.18 కోట్ల పరిహారం అందజేత

నవతెలంగాణ-పెద్దపల్లి

విద్యుత్ రంగంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణను తీర్చిదిద్దుతామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి భట్టి పర్యటించారు. మేడారం వద్ద 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, కట్కెనపల్లి గ్రామంలోని 33/11కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ధర్మారం, వెల్గటూరు, గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. 2030నాటికి విద్యుత్ డిమాండ్‌ను అంచనా వేస్తూ.. ఆ దిశగా గ్రీన్ పవర్, సోలార్ పవర్, ఫ్లోటింగ్ సోలార్, పంప్ స్టోరేజ్ ఎనర్జీ మొదలగు రంగాల్లో దాదాపు 20వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పైలట్ ప్రాజెక్టు కింద కొన్ని గ్రామాలను ఎంపిక చేసి, రైతుల మోటార్లకు పూర్తి స్థాయిలో ప్రభుత్వ ఖర్చుతో సోలార్ పంపు సెట్లను ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. అలాగే, కొన్ని ఆదర్శ గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రతి ఇంటికీ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. దశాబ్ది కాలంగా పెండింగ్‌లో ఉన్న ఎల్లంపల్లి నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం పరిష్కారం చూపించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ ఉన్న భూసేకరణ నిధులను అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా డీప్యూటీ సీఎం ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు గ్రామాల ప్రజలకు రూ.18కోట్ల చెక్కులు అందజేశారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడు తూ.. పదేండ్లపాటు పెండింగ్‌లో ఉన్న ఎల్లంపల్లి నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం మంత్రుల వెంబడి తిరిగి రూ.18కోట్లు సాధించడంలో ప్రభుత్వ విప్ ఎంతో కృషి చేశారన్నారు. పత్తిపాక రిజర్వాయర్ ఏర్పాటు ద్వారా మంథని పెద్దపెల్లి, రామగుండం, ధర్మపురి నియోజకవర్గాలు సాగునీరు స్థిరీకరణ అవుతుందనే ఉద్దేశంతో సాగునీటి మంత్రికి ప్రతిపాదనలు సమర్పించినట్టు చెప్పారు. ప్రస్తుత బడ్జెట్ కేటాయింపుల్లో నిధులు కేటాయించామని తెలిపారు. ఎల్లంపల్లి భూ నిర్వాసితుల్లో 18ఏండ్లు నిండిన వారికి పరిహారం అందించే అంశంలో ఆర్డీవో, కలెక్టర్‌తో నివేదిక తెప్పించుకొని చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. గతంలో ఇచ్చిన హామీ మేరకు ఎల్లంపల్లి భూనిర్వాసితుల సమస్య పరిష్కారం దిశగా చేగ్యాం గ్రామంలో 126ఇండ్లు కోల్పోయిన కుటుంబాలకు పరిహారం అందిందన్నారు. భూ నిర్వాసితుల సమస్యలపై ప్రతిపాదనలు కూడా కలెక్టర్ ద్వారా తెప్పించుకొని మరో రూ.7కోట్లు మంజూరు చేయాలని మంత్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, సుడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్, అదనపు కలెక్టర్‌లు జె.అరుణ శ్రీ, జీవి శ్యామ్ ప్రసాద్‌లాల్, ఆర్డీవోలు బి.గంగయ్య, వి.హనుమానాయక్ పాల్గొన్నారు.

2,757 మంది మోడల్ స్కూల్ టీచర్లు, ప్రిన్సిపాళ్ల బదిలీలు

11 ఏండ్ల తర్వాత చేపట్టిన ప్రభుత్వం

కొత్త పాఠశాలల్లో చేరిన ఉపాధ్యాయులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 194 మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ప్రిన్సిపాళ్ల బదిలీల ప్రక్రియ ముగిసింది. మోడల్ స్కూళ్లు ఏర్పడిన 11 ఏండ్ల తర్వాత మొదటిసారిగా వారికి బదిలీలను నిర్వహించడం గమనార్హం. రాష్ట్ర వ్యాప్తంగా 89 మంది ప్రిన్సిపాళ్లు, 1,923 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లు (పీజీటీ), 745 మంది ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు (టీజీటీ) కలిపి మొత్తం 2,757 మందికి స్థానచలనం కలిగింది. ఈ మేరకు మోడల్ స్కూల్ అదనపు సంచాలకులు ఎస్ శ్రీనివాసాచారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలోనే వెబ్‌ఆప్షన్లను నమోదు చేసిన విషయం తెలిసిందే. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలకు కోర్టు నుంచి అడ్డంకులు తొలగడంతో వెంటనే బదిలీల ఉత్తర్వులను శనివారం ఉదయం విడుదల చేశారు. ఈరోజు సాయంత్రం నాటికి ఉపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు కొత్త పాఠశాలల్లో రిపోర్టు చేశారు.

టీఎస్ఎంఎస్‌టీఎఫ్, టీఎంఎస్టీఏ, పీఎంటీఏ హర్షం

మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలను చేపట్టడం పట్ల టీఎస్ఎంఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బి కొండయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్ మహేష్, టీఎంఎస్టీఏ రాష్ట్ర అధ్యక్షులు భూతం యాకమల్లు, ప్రధాన కార్యదర్శి కె నగేశ్, పీఎంటీఏటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు తరాల జగదీశ్ హర్షం ప్రకటించారు. 11 ఏండ్ల నుంచి ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులకు ఉపశమనం కలిగిందని తెలిపారు. దీంతో ఎంతో ఆనందంగా ఉన్నారని పేర్కొన్నారు. బదిలీల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి, మోడల్ స్కూల్ అదనపు సంచాలకులు శ్రీనివాసాచారికి కృతజ్ఞతలు తెలిపారు.

మాధబి బచ్‌పై మరో మరక!

చైనా కంపెనీల్లో సెబి చీఫ్ పెట్టుబడులు

లిస్టెడ్ కంపెనీల్లోనూ రూ.36 కోట్లు ట్రేడింగ్

న్యూఢిల్లీ : సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజీ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) ఛైర్‌పర్సన్ మాధబి పురి బచ్ అక్రమ పెట్టుబడులు, ఆదాయాలపై రోజుకో సంచలన విషయం బయటపడుతోంది. హిండెన్‌బర్గ్ దెబ్బతో ఆమెపై అవినీతి ఆరోపణలు వెల్లువలా బయటికి వస్తోన్నాయి. చైనా సంస్థల్లో మాధబి పెట్టుబడులు కలిగి ఉన్నారని శనివారం కాంగ్రెస్ వెల్లడించింది. ఇప్పటికే కాంగ్రెస్, హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలకు మాధబి, ఆమె భర్త సుదీర్ఘ వివరణ ఇచ్చాక.. ఇంతలో మళ్లీ కాంగ్రెస్ కొత్త విమర్శలను ఎక్కుపెట్టింది. మాధబి సెబీ ఛైర్ పర్సన్ హోదాలో ఉంటూ పరస్పర విరుద్ధ ప్రయోజనాలు పొందారని కాంగ్రెస్ నేత పవన్ ఖేరా అన్నారు. "సెబీలో ఉంటూ 2017 నుంచి 2023 మధ్య లిస్టెడ్ సెక్యూరిటీల్లో రూ.36.9 కోట్లు ట్రేడింగ్ చేశారు. 2018-19లో పెద్ద మొత్తంలో ట్రేడింగ్ నిర్వహించారు. విదేశీ ఫండ్స్‌లోనూ ఇన్వెస్ట్‌మెంట్ చేశారు. ఇందులో చైనాకు చెందిన పెట్టుబడులూ ఉన్నాయి. మొత్తం నాలుగు అంతర్జాతీయ ఫండ్స్‌లో ఆమె మదుపు చేశారు. అందులోనూ చైనాకు చెందిన గ్లోబల్ ఎక్స్ ఎంఎస్‌సిఐ చైనా కన్జూమర్, ఇన్వెస్కో చైనా టెక్నాలజీలకు చెందిన ఇటిఎఫ్‌లల్లో మాధబి పెట్టుబడులు పెట్టారు." అని పవన్ ఖేరా తెలిపారు. ఈ పెట్టుబడులను మాధబి ఎప్పుడూ ప్రకటించలేదని ఖేరా అన్నారు. ఈ విషయం ప్రభుత్వ ఏజెన్సీలకు తెలుసా..? అని ఆయన ప్రశ్నించారు. అలాగే సెబీ ఛైర్‌పర్సన్ ఇచ్చిన వివరణనూ తోసిపుచ్చారు. ముఖ్యంగా ఐసిఐసిఐ, మహీంద్రా గ్రూప్ విషయంలో ఇచ్చిన వివరణ ఏమాత్రం సరిపోదన్నారు. ఖేరా తాజా వ్యాఖ్యలకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ మరోమారు ప్రధానీ నరేంద్ర మోడీపై విమర్శలు ఎక్కుపెట్టారు. "సెబీ ఛైర్ పర్సన్‌పై వస్తున్న ఆరోపణల గురించి మోడీకి తెలుసా..?. బయటకు వెల్లడించిన సున్నితమైన ధరల సమాచారం కలిగిన లిస్టెడ్ సెక్యూరిటీల్లో సెబీ ఛైర్‌పర్సన్ ట్రేడింగ్ చేసిన విషయం తెలుసా..?. భారత్ వెలుపల సెబీ చీఫ్‌కు పెట్టుబడులు ఉన్న విషయం తెలుసా..?. ఒకవేళ తెలిస్తే పెట్టుబడులు, ఆయా తేదీలు చెప్పగలరా..? ఓ వైపు చైనాతో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ సెబీ ఛైర్‌పర్సన్ చైనా కంపెనీల్లో పెట్టుబడులు పెట్టిన విషయం తెలుసా..?." అంటూ జైరామ్ రమేష్ ప్రశ్నల వర్షం కురిపించారు.

20న క్యాబినెట్ భేటీ

హైడ్రా చట్టబద్ధతపై ప్రధాన చర్చ

వరదలపై కేంద్ర సాయానికి తీర్మానం

బీసీ రిజర్వేషన్, కులగణనపై సమాలోచనలు

రైతు రుణమాఫీ, రైతు భరోసాపై కూడా చర్చించే అవకాశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఈ నెల 20న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. శుక్రవారం సాయంత్రం 4 ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్‌లోని సచివాలయంలో .జరిగే క్యాబినెట్ భేటీలో పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకునే ఆవకాశం ఉంది. గత కొద్ది రోజులుగా గ్రేటర్‌తో పాటు దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన హైడ్రాపై ప్రధానంగా చర్చించనున్నారు. ప్రస్తుతం 99 జీవో ద్వారా హైడ్రా కొనసాగుతోంది. జీహెచ్ఎంసీ చట్టం దీనికి ఏలా వర్తిస్తుందని పలువురు బాధితులు ఇటీవల కోర్టు మెట్లెక్కారు. హైకోర్టు సైతం హైడ్రా చట్టబద్ధతపై అనేక అనుమానాలను వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో హైడ్రాకు చట్టబద్ధత కల్పించేందుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చే అంశంపై చర్చించి కీలక నిర్ణయం తీసుకోనున్నట్టు భావిస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సంభవించిన ఆస్తి, పంట, ప్రాణ నష్టంపై సహాయం కోరుతూ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని రాష్ట్ర క్యాబినెట్ భావిస్తున్నది. మొదట్లో రూ.5వేల పైచిలుకు కోట్ల ప్రాథమిక అంచనా వేసిన సర్కార్ తాజాగా రూ.10వేల కోట్లకు పైగా నష్టం జరిగిందని తుది నివేదికను రాష్ట్రంలో పర్యటించిన కేంద్ర బృందానికి అందజేసింది. వారితో ప్రత్యేకంగా భేటీ అయిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ప్రాంతాలు, రంగాల వారీగా జరిగిన నష్టం, నిర్వాసితుల దుస్థితిని వివరించారు. దీంతో కేంద్ర బృందం సైతం రాష్ట్రంలో తీవ్ర వరదనష్టం జరిగిందని ఒప్పుకున్నారు..

17న హైఅలర్ట్

రాజధానిలో పోలీసులకు బిగ్ టాస్క్

ఒకే రోజు గణేశ్ నిమజ్జనం, ప్రజా పాలన, విమోచన దినం, ఎంఐఎం కార్యక్రమాలు

25వేల మందికి పైగా పోలీసులతో బందోబస్తు

ఇంటెలిజెన్స్ డేగ కన్ను

కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నాం : 'నవతెలంగాణ'తో డీజీపీ జితేందర్

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్ర రాజధానిలో ఈనెల 17న గణేశ్ నిమజ్జనోత్సవంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజాపాలన', కేంద్రం 'హైదరాబాద్ విమోచన దినం', ఎంఐఎం ర్యాలీలు ఉండటంతో పోలీసులు ఉన్నతాధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. ఒకేరోజు అత్యంత ప్రాధాన్యత కలిగిన నాలుగు కార్యక్రమాలు ఉండటంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భారీ ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. 25వేల మందికిపైగా పోలీసులతో హైదరాబాద్ నగరంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను ఉన్నతాధికారులు చేస్తున్నారు. ప్రతి సంవత్సరంలానే నగరంలో పాతబస్తీ నుంచి ట్యాంక్‌బండ్ వరకు వేలాది గణపతి విగ్రహాల నిమజ్జన ఊరేగింపు సాగటం, ఇందులో లక్షలాది మంది ప్రజలు పాల్గొనటం విదితమే. ప్రతి ఏడాదీ నిమజ్జన ఊరేగింపు మాత్రమే జరిగే రోజుల్లో ఇతర ఏ కార్యక్రమాలు జరిగేవి కావు. అప్పుడప్పుడు మిలాద్-ఉన్-నబీ పండుగ కూడా ఒకే రోజు వచ్చేది. ఈ సారి ఏకంగా నాలుగు ప్రధాన కార్యక్రమాలు ఒకేరోజు రావటం, అవన్నీ హైదరాబాద్ కేంద్రంగానే జరుగుతుండటంతో శాంతిభద్రతల పరంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చూడటం పోలీసు ఉన్నతాధికారులకు సవాలుగా మారింది. మంగళవారం రోజునే ఒకపక్క నిమజ్జనోత్సవం ఉండగా, మరోవైపు కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ విమోచన దినోత్సవం బహిరంగ సభను పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నది. ఇంకోపక్క, రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా ప్రజా పాలన సభను చేపట్టగా, పాతబస్తీలో సెప్టెంబర్ 17ను పురస్కరించుకొని ఎంఐఎం పార్టీ కూడా భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించనున్నది. ఈ కార్యక్రమాలన్నీ కూడా శాంతియుత వాతావరణంలో నిర్వహించే ప్రధాన బాధ్యత పోలీసుల భుజస్కంధాలపై ఉన్నది. ఈ నేపథ్యంలో 17న హైదరాబాద్‌లో నిర్వహించాల్సిన పోలీసు బందోబస్తుపై సీనియర్ ఐపీఎస్ అధికారులు సీరియస్‌గా దృష్టి సారించారు. రాష్ట్ర డీజీపీ జితేందర్ శనివారం హైదరాబాద్ నగరంలో కమిషనర్ సి.వి ఆనంద్ ఇతర పోలీసు ఉన్నతాధికారులతో కలిసి గణేశ్ నిమజ్జన ఊరేగింపు మార్గంలో చేపడుతున్న బందోబస్తు గురించి స్వయంగా తిరిగి తెలుసుకున్నారు. అలాగే, ఇటు కేంద్రం, అటు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఎంఐఎం పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ఏర్పాటు చేస్తున్న భద్రతపై కూడా ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు. 25వేల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నప్పటికీ.. అవసరమైతే అదనపు పోలీసు బలగాలను తరలించటానికి కూడా తాము సిద్ధంగా ఉన్నట్టు డీజీపీ.. నగర పోలీసు కమిషనర్‌కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో అడుగడుగునా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనీ, ప్రతి క్షణం పరిస్థితులను ఉన్నతాధికారులు కమాండ్ కంట్రోల్ ద్వారా గమనిస్తూ ఉండాలని ఆయన ఆదేశించారు. ప్రస్తుతమున్న ఐపీఎస్ అధికారులేగాక గతంలో హైదరాబాద్‌లో నిమజ్జనోత్సవ బందోబస్తు అనుభవం ఉండి, ఇతర విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న అదనపు ఎస్పీలు మొదలుకొని ఇన్‌స్పెక్టర్ల వరకు అధికారులను కూడా ఈ ప్రధాన బందోబస్తులో వినియోగించేలా డీజీపీ ఆదేశాలిచ్చారు. అలాగే, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ పరిధులలోనూ నిమజ్జనోత్సవ వేడుకల సందర్భంగా అపశృతులు దొర్లకుండా జాగ్రత్తలను తీసుకోవాలని ఆయన ఇరు కమిషనరేట్ల సీపీలు అవినాశ్ మహంతి, సుధీర్‌బాబులను ఆదేశించారు. సంఘ విద్రోహ శక్తుల కదలికలపై నిరంతరం నిఘా వేసి ఉంచేలా ఇంటెలిజెన్స్ విభాగం అప్రమత్తంగా ఉండాలని ఆయన నిఘా విభాగం చీఫ్ సూర్యారెడ్డిని కోరారు. మొత్తమ్మీద, 17వ తేదీ కార్యక్రమాలు సజావుగా సాగేలా చూడటానికి డీజీపీ కార్యాలయం నుంచి కూడా అదనపు డీజీ మహేశ్ భగవత్ పర్యవేక్షణ జరిపేలా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. హైదరాబాద్‌లో 17న జరిగే గణేశ్ నిమజ్జనోత్సవం మొదలుకొని మూడు ప్రధాన కార్యక్రమాలు సవ్యంగా సాగటానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేస్తున్నామని డీజీపీ జితేందర్ 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ తెలిపారు. ఇందుకు పోలీసులు అవసరమైన వ్యూహాలను రచించి, అమలు చేస్తున్నారని ఆయన చెప్పారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారు ఎంతటివారైనా వదిలిపెట్టబోమని ఆయన హెచ్చరించారు. 16న జరిగే మిలాద్-ఉన్-నబీ పండుగకు సైతం తగిన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్టు కమిషనర్ సి.వి ఆనంద్ తెలిపారు.

కోల్‌కతా రేప్ అండ్ మర్డర్ కేసు
వర్షంలోనూ వైద్యుల నిరసనలు



కోల్‌కతా : కోల్‌కతా వైద్య విద్యార్థిని ఆర్ జి కర్ మెడికల్ ఆస్పత్రిలో హత్యాచారానికి గురైన సంగతి తెలిసిందే. ఈ దారుణ ఘటనకు వ్యతిరేకంగా ఆగస్టు 9వ తేదీ నుంచి డాక్టర్లు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా పశ్చిమబెంగాల్‌లో శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో కోల్‌కత్తాలో నేడు భారీ వర్షం పడుతున్నా.. ఏమాత్రం లెక్కచేయకుండా టెంట్లు వేసుకుని మరీ వైద్యులు నిరసన చేస్తున్నారు. శనివారం కలకత్తాలోని సాల్ట్ లేక్ సిటీలోని రాష్ట్ర ఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయం ఎదుట వైద్యులు నిరసన చేపట్టారు. వీరు హత్యాచార ఘటనలో మృతి చెందిన 'అభయ'కి న్యాయం జరగాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే కోల్‌కతా పోలీస్ కమిషనర్ వినీత్ గోయల్, ఆరోగ్య శాఖా కార్యదర్శి ఎన్ ఎస్ నిగమ్‌లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

కాగా, శనివారం ఆందోళనలో పాల్గొన్న వైద్యుడు అనికేత్ మహతో మీడియాతో మాట్లాడుతూ.. 'ఎండైనా, వానైనా, భూకంపాలు వచ్చినా సరే అభయకి న్యాయం జరిగే వరకూ, మా డిమాండ్లు నెరవేరే వరకు మా నిరసన ఆగదు' అని అన్నారు. ఈ సందర్భంగా మరో వైద్యురాలు సౌమ్య చక్రవర్తి మీడియాతో మాట్లాడుతూ.. 'మేము ఈ విషయంలో దృఢంగా, మొండిగా ఉన్నామని ఎవరైనా అనుకుంటే అది పూర్తిగా తప్పు. మేము వైద్యులం. రాజకీయ నాయకులం కాదు. ఇక్కడ రాజకీయం లేదు. కేవలం ఆరోగ్య వ్యవస్థను ప్రక్షాళన చేయాలనే డిమాండ్ మాత్రమే ఉంది' అని ఆమె అన్నారు.

వైద్యులు విధుల్లోకి వెళ్లేందుకు.. ప్రభుత్వం వారితో చర్చలు నడిపేందుకు ప్రయత్నించింది. అయినప్పటికీ వారు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జీతో చర్చలకు నిరాకరించిన సంగతి తెలిసిందే.

అది మోసం కాదు : హైకోర్టు

హైదరాబాద్ : రోడ్డుపై నడిపే వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా ఉంటే వాహనదారుడు మోసం చేసినట్టు అవ్వదని, మోటారు వాహనాల చట్ట నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తుందని హైకోర్టు తీర్పు చెప్పింది. నెంబర్ ప్లేట్ లేని వాహనదారుడిపై పోలీసులు 420 కింద కేసు నమోదు చేయడాన్ని రద్దు చేసింది. తన బైక్‌కు నెంబర్ ప్లేట్ లేదని చెప్పి చార్మినార్ పోలీసులు మోసం చేశా రంటూ కేసు నమోదు చేయడాన్ని హైద రాబాద్‌కు చెందిన వసుందర్ చారి హై కోర్టులో సవాలు చేశారు. నెంబర్‌ప్లేట్ లేని వాహనం నడిపితే మోసం చేసినట్లుకాదని జస్టిస్ కె.సుజన తీర్పు చెప్పారు. వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారని గుర్తు చేశారు. పిటిషనర్‌పై కేసును కొట్టేశారు.

41ఎ నోటీసులిచ్చి విచారణ చేయండి

సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌లోని వివిధ ఏరియాల్లోని చెరువుల ఆక్రమణలకు సహకరించారంటూ ఆరుగురు అధికారులపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఫిర్యాదు మేరకు నమోదైన కేసుల్లో నిందితులైన అధికారులకు సిఆర్‌పిసి లోని 41ఎ సెక్షన్ కింద నోటీసులు ఇచ్చాకే కేసు దర్యాప్తు చేయాలని పోలీసులకు హైకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు గతంలో జారీ చేసిన గైడ్‌లైన్స్ ప్రకారం 41ఎ నోటీసులు ఇచ్చాకే దర్యాప్తు చేయాలంది.










































Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangana Printers Private Limited, Printed At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot No. 8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Published At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot.8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2015/60815

తెలంగాణలో తామ్ర శాసనాలు వేయించిన రాజవంశం ఏది?

1. తెలంగాణకు సంబంధించినంత వరకు చారిత్రక యుగం ఎప్పటి నుండి ప్రారంభమైందని చెప్పవచ్చు?
   1. క్రీ.పూ.6వ శతాబ్దం 2. క్రీ.పూ.7వ శతాబ్దం
   3. క్రీ.పూ. 8వ శతాబ్దం 4. క్రీ.పూ.9వ శతాబ్దం

2. కింది వాటిలో దక్షిణాపథాన్ని మొదటిసారిగా నిర్దిష్ట భూభాగార్థంలో విస్తృతంగా ఉపయోగించనవి ఏవి?
   1. బోధాయన ధర్మ సూత్రాలు 2. బౌద్ధమత సుత్తనిపాతం
   3. వినయ పీఠకం 4. పైవన్నీ

3. క్రీ.శ.1వ శతాబ్దంలో తన రచనల్లో దక్కన్ గురించి స్పష్టంగా పేర్కొన్న విదేశీయుడు ఎవరు?
   1. ప్లీనీ 2. మార్కోపోలో
   3. న్యూనిజ్ 4. నికోలోకాంటి

4. 1వ శతాబ్దపు తెలుగుదేశాన్ని 'టెలింగాన్' అని పేర్కొన్న విదేశీ రచయిత ఎవరు?
   1. అరిస్టాటిల్ 2. కొపర్నికస్
   3. టాలమీ 4. కెప్లర్

5. కింది వాటిలో ఏది క్రీ.శ.6వ శతాబ్దంలో భారతదేశంలోని షోడశ(16) జనపదాలలో ఒకటిగా ఉండేది?
   1. అవంతి 2. గాంధార
   3. పాంచాల 4. పైవన్నీ

6. భారతదేశంలో 6వ శతాబ్దంలో షోడశ ఎజనపదాలుండేవని పేర్కొన్న గ్రంథం ఏది?
   1. మహాభారతం 2. రామాయణం
   3. అంగుత్తర నికాయ 4. అభిదమ్మ పీఠిక

7. సుత్తనిపాత వ్యాఖ్యానంలో గోదావరి నదికి ఉభయ పార్శ్వములలో అంధక రాష్ట్రములని చెప్పబడినవి క్రింటివాటిలో ఏవి?
   1. అశ్మక, అవంతి 2. అశ్మక, గాంధార
   3. అశ్మక, కాంభోజ 4. అశ్మక, ములక

8. వాయు పురాణంలో పేర్కొనబడిన అశ్మక రాజధాని పోదన్‌ను ప్రస్తుత తెలంగాణలోని ఏ పట్టణంగా చరిత్రకారులు భావిస్తున్నారు?
   1. నిర్మల్ 2. బోధన్
   3. పెద్దపల్లి 4. నల్లగొండ

9. బోధన్‌ను రాజధానిగా చేసుకొని పరిపాలించాడని జైన గ్రంథాలు తెలుపుతున్న ఋషభనాథుని కుమారుడు ఎవరు?
   1. వర్థమాన మహావీరుడు 2. విక్రమేంద్రుడు
   3. శీతలనాథుడు 4. బాహుబలి

10. కోసలరాజు. కుల గురువైన భావరి అనే బ్రాహ్మణాచార్యుడు అస్సక జనపదంలో స్థిరపడి ఆశ్రమం నిర్మించుకొని విద్యాబోధన చేసేవాడని ఏ గ్రంథంలో పేర్కొనబడి ఉంది?
   1. అంగుత్తరనికాయ 2. సుత్తనిపాత
   3. వినయపీఠిక 4. అభిదమ్మ పీఠిక

11. 19వ శతాబ్దంలో రాబర్ట్ బ్రూస్‌ఫుట్ బృహత్ శిలాయుగపు సమాధులు కనుగొన్న వలిగొండ ఏ జిల్లాలో ఉంది?
   1. ఖమ్మం 2. నల్గొండ
   3. సూర్యాపేట 4. యాదాద్రి

12. వాయు బ్రహ్మాండాది పురాణాల్లో ఆంధ్రులకు పొరుగువారిగా ప్రస్తావించబడిన పొరదులను దక్షిణాత్యులని ఎవరి శాసనాలు తర్వాత కాలంలో పేర్కొన్నాయి?
   1. అశోకుడు 2. కనిష్కుడు
   3. జయసింహ వల్లభుడు 4. అజాతశత్రువు

13. కిందివారిలో ఆంధ్రులు ఆర్య దండయాత్రల వల్ల మధ్య ఆసియా నుండి దక్షిణాపథానికి వచ్చేటప్పటికి ప్రస్తుత ఆంధ్రదేశంలో విస్తరించి ఉన్న జాతి?
   1. నాగులు 2. మహిషకులు
   3. అశ్మకులు 4. పైవారందరూ

14. కింది ఏ ప్రాంతాల్లో మహిషకులు ఉండినట్లు పురావస్తు ఆధారాల వల్ల తెలుస్తుంది?
   1. మెదక్ జిల్లా 2. నల్లగొండ జిల్లా
   3. ధార్వాడ్ జిల్లా (కర్ణాటక) 4. పైవన్నీ

15. కిందివాటిలో కళింగ పదానికి సరైన అర్థం ఏది?
   1. జలమయం 2. వరిధాన్యం తినేవారు
   3. తీర ప్రాంతంలో నివసించేవారు 4. పైవన్నీ

16. క్రీ.శ. 12వ శతాబ్దమునకు చెందిన ఏ శాసనంలో 'తెలుంగ' అనే పదం ఉన్నది?
   1. కుర్గోడు 2. మస్కీ
   3. రాజులమందగిరి 4. పైవన్నీ

17. గాంగ వంశస్థుడైన ఇంద్రవర్మ వేయించిన పుర్లి శాసనంలో లభ్యమైన పదం ఏది?
   1. టిలింగాన్ 2. తెలుంగ
   3. తెనుగు 4. తిలింగ

18. టాలమీ తన గ్రంథమైన 'జాగ్రఫీ'లో మధ్య కళింగను ఏమని వ్యవహరించి ఉంటాడని చరిత్రకారులు భావించారు?
   1. తెన్ కళింగ్ 2. మెడోకళింగ్
   3. లోకళింగ్ 4. పైవన్నీ

19. కింది ఏ వ్యాకరణ గ్రంథంలో 'తెలుంగం' అని భాషాపరంగా తెలుగు కనిపిస్తుంది?
   1. అష్టాధ్యాయి 2. తోల్‌కప్పియం
   3. శిలప్పాధికారం 4. అగత్తియం

20. కిందివాటిలో తెలుగు తామ్ర శాసనాలలో మొట్టమొదటిగా చరిత్రకారులు భావించిన శాసనం ఏది?
   1. విలస శాసనం 2. తిరుమల శాసనం
   3. అనుమకొండ శాసనం
   4. మద్రాస్ మ్యూజియం తామ్ర శాసనం

21. ఆంధ్రదేశంలో మొట్టమొదటి తెలుగు శాసనంగా పరిగణించ బడుతున్న కళ్లమళ్ల శాసనం వేయించినవారు ఎవరు?
   1. ధనుంజయుడు 2. జయసింహ వల్లభుడు
   3. కుబ్జ విష్ణువర్ధనుడు
   4. బల్లియచోళుడు

22. కింది ఏ శాసనంలో సగం తెలుగు, సగం సంస్కృత పదాలున్నాయి?
   1. కళ్లమళ్ల శాసనం 2. విప్పర్ల శాసనం
   3. ఎర్రరుడిపాడు శాసనం 4. చేజర్ల శాసనం

23. కిందివాటిలో శ్రీకృష్ణదేవరాయలు వేయించిన ఏ శాసనంలో 'తెలుంగాణ' శబ్దం కనిపిస్తుంది?
   1. చిన్నకంచి శాసనం (తమిళనాడు)
   2. తిరుమల శాసనం (చిత్తూరు జిల్లా)
   3. పైరెండూ 4. పైవేవీకావు

24. కిందివాటిలో ఇటీవల సంగారెడ్డి జిల్లాలోని ఏ ప్రాంతంలో బయల్పడిన క్రీ.శ. 1417 నాటి శాసనంలో 'తెలుంగణ' పదం పేర్కొనబడింది?
   1. లింగంపల్లి 2. తుఫ్రాన్
   3. వర్గల్ 4. తెల్లాపూర్

25. గోదావరికి ఇరువైపులా అళక (అశ్మక) ములక (నాందేడ్, ఔరంగాబాద్ జిల్లాలు) రాజ్యాలున్నాయని అవి అందకరార్థలుగా పేర్కొన్నది?
   1. భావరి వృత్తాంతం 2. అంగుత్తరనికాయ
   2. ఇండికా 4. మాళవికాగ్నిమిత్ర

తెలంగాణ చరిత్ర - సంస్కృతి



26. మౌర్యుల్లో చివరివాడైన బృహద్రుడిని అతని సేనాని పుష్యమిత్రశుంగుడు హత్యచేసి క్రీపూ.187లో అధికారంలోకి వచ్చాడని ఈ కుట్రను వ్యతిరేకించి ఆంధ్రులు తిరుగుబాటు చేయగా వారిని శంగులు ఓడించారని తెల్పుతున్న నాటకం ఏది?
   1. ధర్మామృతం 2. సుత్తనిపాదం
   3. మాళవికాగ్నిమిత్రం 4. క్రీడాభిరామం

27. అశోకుడు ఎన్నవ శాసనంలో తన రాజ్యానికి దక్షిణంగా కళింగ, ఆంధ్ర, భోజక, రఠిక రాజ్యాలున్నట్లు వారు ధర్మాన్ని పాటిస్తున్నట్లు పేర్కొన్నాడు?
   1. 4వ శిలాశాసనం 2. 8వ శిలాశాసనం
   3. 13వ శిలాశాసనం 4. 10వ శిలాశాసనం

28. శాతవాహనులకు పూర్వం క్రీపూ. 1, 2 శతాబ్దాల్లో స్థానిక రాజులు చిన్న చిన్న రాజ్యాలను పాలించారు కాగా వడ్డెమాను శాసనంలో పేర్కొన్న రాజులు ఎవరు?
   1. కుభీరకుడు 2. సోమకుడు
   3. సరిసద 4. నారన

29. ఈ కింది వానిలో సరికాని జతను గుర్తించండి?
   1. వడ్డెమాను శాసనం-రాజు సోమకుడు, జంటుపల్లిల ప్రస్తావన
   2. వేల్పూరు శాసనం - సరిసద, అశోక సదల ప్రస్తావన
   3. కోటిలింగాల- గోపద, సమగోప, కంవాయసిరిల నాణేల లభ్యం
   4. వీరాపురం-నిగమసభ, గోష్టిల ప్రస్తావన

30. శివమహస్తిన్, శివస్కందహస్తిన్ అనే శాతవాహన పూర్వరాజుల నాణేలు లభించిన ప్రాంతం ఏది?
   1. వడ్డెమాను కొండ 2. వెల్పూరు
   3. కోటిలింగాల 4. వీరాపురం

31. తెలంగాణలో తామ్ర శాసనాలు వేయించిన రాజవంశం ఏది?
   1. శాతవాహనులు 2. ఇక్ష్వాకులు
   3. విష్ణుకుండినులు 4. కాకతీయులు

32. కిందివాటిలో కాకతీయుల పుట్టుపూర్వోత్తరాలను గూర్చి వివరించే మొదటి శాసనం ఏది?
   1. మాగల్లు శాసనం 2. చందుపట్ల శాసనం
   3. ఖండవల్లి శాసనం 4.హనుమకొండ శాసనం

33. కిందివాటిలో ప్రోలయ శాసనం ఏది? నాయకుని ఘనకార్యాలను తెలిపే శాసనం ఏది?
   1. ద్రాక్షారామ శాసనం 2. కలువచేరు శాసనం
   3. కురవగట్టు శాసనం 4. విలాస తామ్ర శాసనం

34. కింది ఎవరి కాలంలో తెలుగు రాజభాషగా, శాసన భాషగా అధికార ప్రతిపత్తి పొందింది?
   1. రాష్ట్రకూటులు 2. రేనాటి చోళులు
   3. కాకతీయులు 4. ఇక్ష్వాకులు

35. కిందివాటిలో విష్ణుకుండినులకు సంబంధించిన శాసనం ఏది?
   1. గోరంట్ల తామ్ర శాసనం 2. పాలమూరు శాసనం
   3. తుమ్మలగూడెం శాసనం 4. పైవన్నీ

36. కింది వాటిలో శాతవాహనుల కాలంనాటి నాణేలు లభ్యమైన ప్రదేశం?
   1. కోటిలింగాల 2. కొండాపురం
   3. పెద్దబంకూరు 4. పైవన్నీ

37. తెలంగాణ ప్రాంతాన్ని పాలించిన ఏ రాజవంశ ప్రాకృత శాసనం హైదరాబాద్‌లోని చైతన్యపురిలో మూసీనది తీరంలో లభించింది?
   1. శాతవాహనులు 2. ఇక్ష్వాకులు
   3. విష్ణుకుండినులు 4. కాకతీయులు

38. తెలంగాణలో తొలి తెలుగు గద్య శాసనంగా ప్రసిద్ధి చెందిన కొరవి శాసనం కింది ఏ రాజవంశానికి చెందినది?
   1. బాదామి చాళుక్యులు 2. కళ్యాణి చాళుక్యులు
   3. వేములవాడ చాళుక్యులు 4. రాష్ట్రకూటులు

39. కిందివాటిలో తెలంగాణలో లభించిన ఏ సంస్కృత శాసనంలో తెలుగు పదాలున్నట్లు గుర్తించారు?
   1. గద్వాల శాసనం 2. పాలంపేట శాసనం
   3. పానగల్లు శాసనం 4. కలువచేరు శాసనం

40. ప్రాచీన స్థానిక చరిత్రలగు కైఫీయత్తులను ప్రప్రథమంగా సేకరించిన వారు ఎవరు?
   1. కల్నల్ మెకంజీ 2. లార్డ్ రిప్పన్
   3. లార్డ్ మేయో 4. సి.పి.బ్రౌన్

41. కిందివాటిలో కాకతీయ యుగాన్ని గూర్చి తెలుసు కోవడానికి ఉపయోగపడు వాఙ్మయం?
   1. క్రీడాభిరామం 2. ప్రతాపరుద్ర యశోభూషణం
   3. నిర్వచనోత్తర రామాయణం 4. పైవన్నీ

42. కిందివాటిలో గణపతిదేవుడు సముద్ర వ్యాపారానికి రక్షణ కల్పిస్తూ వేసిన అభయ శాసనం ఏది?
   1. బయ్యారం శాసనం 2. పిల్లలమర్రి శాసనం
   3. చందుపట్ల శాసనం 4. మోటుపల్లి శాసనం

43. కిందివాటిలో వేములవాడ చాళుక్యుల శాసనం ఏది?
   1. పర్భని శాసనం 2. కుర్క్యాల శాసనం
   3. చెన్నూరి శాసనం 4. పైవన్నీ

44. కిందివాటిలో రేచర్ల పద్మనాయకుల శాసనం ఏది?
   1. వాడపల్లి శాసనం 2. సోమవరం శాసనం
   3. పిల్లలమర్రి శాసనం 4. పైవన్నీ

45. కిందివాటిలో అల్లా ఉద్దీన్ ఖిల్జీ కాకతీయ రాజ్యంపై చేసిన దండయాత్రలను గూర్చి వివరించే గ్రంథం ఏది?
   1. తారిఖ్-ఇ-ఖిల్జీ 2. తారిఖ్-ఇ-అహ్మద్
   3. తారిఖ్-ఇ-ఆలమ్ 4. తారిఖ్-ఇ-బాబరీ

46. కిందివాటిలో తెలంగాణలో లభించిన శాసనాల్లో అచ్చ తెలుగు భాష కనిపించు శాసనం ఏది?
   1. ఆగామోత్కూరు శాసనం 2. ఫణిగిరి శాసనం
   3. పాలంపేట శాసనం 4. విలాస శాసనం

47. తెలంగాణలో లభించిన మొగల్ చెరువు శాసనం కింది ఏ వంశ పాలన గూర్చి తెలుపుతుంది?
   1. వేములవాడ చాళుక్యులు 2. కళ్యాణి చాళుక్యులు
   3. బాదామి చాళుక్యులు 4. ముదిగొండ చాళుక్యులు

48. కిందివాటిలో శాతవాహనుల సంస్కృతిని తెలుసుకోవడానికి ఉపయోగపడు వాఙ్మయం ఏది?
   1. బృహత్కథ 2. గాథాసప్తశతి
   3. వాత్స్యాయన కామసూత్రాలు 4. పైవన్నీ

49. కాకతీయుల సామంతులుగా శాసనాలు ఎవరిని పేర్కొంటున్నాయి?
   1. గోన వంశం 2. నతవాడి వంశం
   3. రేచర్ల పద్మనాయకులు 4. పైవారందరూ

50. తెలుగులో రాయించిన మొట్టమొదటి తామ్ర శాసనం అయిన మద్రాసు మ్యూజియం తామ్ర పట్టిక ఎవరికి చెందినదిగా భావిస్తున్నారు?
   1. బల్లయ చోడుడు 2. ఉదయన చోళుడు
   3. కరికాల చోళుడు 4. కుళోత్తుంగ చోళుడు

సమాధానాలు

1.1	2.4	3.1	4.3	5.4
6.3	7.4	8.2	9.4	10.2
11.4	12.1	13.4	14.4	15.4
16.1	17.4	18.2	19.4	20.4
21.1	22.4	23.3	24.4	25.1
26.3	27.3	28.2	29.4	30.4
31.3	32.1	33.4	34.2	35.4
36.4	37.3	38.4	39.1	40.1
41.4	42.4	43.4	44.4	45.3
46.1	47.4	48.4	49.4	50.1

1948లో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ రెండో సమావేశంలో తెలంగాణ రైతాంగ పోరాటాన్ని ఒక విప్లవ పోరాటంగా కొనసాగించాలని తీర్మానించారు.రైతులందరినీ సైన్యంగా ఏర్పర్చి గెరిల్లా పోరాటం చేశారు.నిజాం ప్రభుత్వం ఎదుర్కొంటున్న కల్లోల పరిస్థితులను,ప్రజల భయాందోళనలను గుర్తించిన భారత ప్రభుత్వం 1948, సెప్టెంబర్ 13న భారత సైన్యాన్ని హైదరాబాద్‌కు పంపించింది. తెలంగాణ ప్రాంతంలో రజాకార్లు కాశీం రజ్వీ సృష్టించిన అరాచకం,దారుణ, మారుణకాండలకు అడ్డుకట్ట వేయడానికి,శాంతి భద్రతలను కాపాడటానికిగాను పోలీస్ చర్యను జరిపి హైదరాబాద్ సంస్థానాన్ని భారత్‌లో విలీనం చేసారు.

భూమి,భుక్తి,వెట్టిచాకిరి విముక్తికోసం...



నాదెండ్ల శ్రీనివాస్
9676407140

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం.పోరాడితే పోయేదేమీ లేదన్న తెగింపుతో భూమి, భుక్తి,వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం రైతుకూలీ జనం తిరగబడిన అపూర్వ ఘట్టం. చరిత్రలో రక్తాక్షరాలతో లిఖించిన అద్భుత సందర్భం. ఉక్కు సంకల్పంతో ప్రాణాలను తృణప్రాయంగా భావించి పోరాడిన వీరులు,వీరవనితలెందరో.రాజ్య వ్యవస్థ పట్ల సమాజంలో అసంతృప్తి రగిలినప్పుడు జరిగేవే సామాజిక ఉద్యమాలు. తమ సాంఘిక వ్యవస్థలో ఇతరుల జోక్యం,సంస్కృతిపై ఆధిపత్యం,ఆర్థిక దోపిడీ పెచ్చుమీరిపోయినప్పుడు ప్రజల్లో తిరుగుబాటు వస్తుంది.ఆ తిరుగుబాటే మహా ఉద్యమానికి దారితీస్తుంది.ఇటువంటి పరిస్థితుల్లో జరిగినదే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం.

రెండో ప్రపంచ యుద్ధానంతరం భారతదేశంలో చెలరేగిన రైతు ఉద్యమాల్లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చాలా పేరెన్నికగలది.అంతే కాకుండా ఇది యావత్ తెలంగాణ సమాజాన్ని కదిపిన సామాజిక ఉద్యమం కూడా. ఈ ఉద్యమం ఫలితంగా భూసంస్కరణలకు సంబంధించిన చట్టాలు రూపొందించడమే కాకుండా తెలంగాణ ప్రాంతపు సామాజిక,వ్యవసాయిక రంగాల్లో స్పష్టమైన మార్పులు జరిగాయి. తెలంగాణ జిల్లాల్లోని రైతాంగం భూస్వామ్య దోపిడీ విధానానికి అధికంగా గురైంది.ఈ భూస్వామ్య వ్యవస్థలో జాగీర్‌దార్లు, దేశముఖ్‌లే అధిక శాతం భూమిని తమ ఆధీనంలో ఉంచుకునేవారు. బలవంతులు,శక్తిమంతులైన జాగీర్‌దార్లు, దేశ్‌ముఖ్‌లు, పటేల్, పట్వారీల పెత్తనం ఎక్కువగా ఉండేది.వీరినే దొర లేదా ఆసామిగా వ్యవహరించేవారు.ఈ దొరలే భూస్వాములుగా, రుణదాతలుగా, గ్రామాధికారిగా చెలామణి అవుతూ సంప్రదాయిక ప్రత్యేక హక్కులను,సేవలను పొందేవారు.భూస్వాముల దౌర్జన్యానికి,దోపిడీకి వెట్టిచాకిరీ వ్యవస్థ ఒక ప్రతీకగా కనపడేది.వెట్టి చాకిరీలో అధిక సంఖ్యాకులు సమాజంలో అట్టడుగు వర్గాలకు చెందినవారు.అంటరాని కులాలవారు ఉండేవారు.

1927లో రాష్ట్ర అధికారులకు,గ్రామాధికారులకు వెట్టిచాకిరీ చేయడానికిగాను నాటి నిజాం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని బట్టి నాటి నిరంకుశపాలనను అంచనా వేయవచ్చు. కాలక్రమంలో ఈ దోపిడీ విధానమే పరోక్షంగా చట్టబద్ద వ్యవస్థగా చెలామణి అయ్యింది.పేద ప్రజలను పీడించడం అనేది ఈ బడా భూస్వాములు తమ జన్మహక్కుగా పరిగణించారు. వెట్టిచాకిరీ నిజాం పరిపాలనా ప్రాంతమంతటా విస్తరించి ఉండేది.పెద్ద భూస్వాములు తమ ఆధీనంలో ఉన్న పేద రైతుకుటుంబాలను తమ భూములను సాగుచేయడానికి,మిగతా కుటుంబ సభ్యులను వివిధ రకాల పనులు చేయడానికి వినియోగించడం తప్పనిసరి చేశారు. తెలంగాణలో నాగు అనే వడ్డీ వ్యాపారం రైతులను కూలీలుగా మార్చింది. ఇన్ని ప్రజా వ్యతిరేక విధానాలను సహించలేని ప్రజలు నిజాం నిరంకుశ పాలనను,భూస్వామ్య వ్యవస్థను అంతం చేయడం,పన్నుల నిరాకరణ,మద్యపాన నిషేధం,వడ్డీ వ్యాపారాన్ని నిర్మూలించాలంటూ సాగించిన ఈ రైతాంగ సాయుధ పోరాటం భారతదేశ రైతాంగ పోరాటాల్లో ఒక మహత్తర విముక్తి



పోరాటం. చైనాలో తప్ప ఆసియాలో ఇంత పెద్ద రైతాంగ పోరాటం ఎక్కడా జరగలేదు.

1936 నుంచి భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ ప్రాంతంలో తన కార్యక్రమాలను ప్రారంభించి కాలక్రమంలో తెలంగాణ రైతు ఉద్యమానికి నాయకత్వం వహించింది. 1944-46 మధ్యకాలంలో తెలంగాణ అంతటా కమూనిస్టు పార్టీ కార్యక్రమాలు విస్తరించి ఆంధ్రమహాసభ తీర్మానాలను చేజిక్కించుకొని పెద్ద ఎత్తున రైతు ఉద్యమం ప్రారంభం కావడానికి అనువైన వాతావరణాన్ని ఏర్పర్చారు. 1946 జూలై 4న లాఠీలు,కొడవళ్లు పట్టుకొని వేలాదిమంది రైతులు పెద్ద ఎత్తున ఊరేగింపుగా వెళ్లి దేశముఖ్‌ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అయితే దేశ్‌ముఖ్‌లు ఏర్పాటు చేసుకున్న కిరాయి గూండాలు జరిపిన కాల్పుల్లో దొడ్డి కొమరయ్య నేలకొరిగాడు. కొమరయ్య వీర మరణంతో ఉద్యమం ఉధృతమై సాయుధ పోరాటానికి నాంది పలికింది.

1948లో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ రెండో సమావేశంలో తెలంగాణ రైతాంగ పోరాటాన్ని ఒక విప్లవ పోరాటంగా కొనసాగించాలని తీర్మానించారు.రైతులందరినీ సైన్యంగా ఏర్పర్చి గెరిల్లా పోరాటం చేశారు.నిజాం ప్రభుత్వం ఎదుర్కొంటున్న కల్లోల పరిస్థితులను,ప్రజల భయాందోళనలను గుర్తించిన భారత ప్రభుత్వం 1948, సెప్టెంబర్ 13న భారత సైన్యాన్ని హైదరాబాద్‌కు పంపించింది. తెలంగాణ ప్రాంతంలో రజాకార్లు కాశీం రజ్వీ సృష్టించిన అరాచకం,దారుణ, మారుణకాండలకు అడ్డుకట్ట వేయడానికి,శాంతి భద్రతలను కాపాడటానికిగాను పోలీస్ చర్యను జరిపి హైదరాబాద్ సంస్థానాన్ని భారత్‌లో విలీనం చేసారు.ఈ చర్య అనంతరం కూడా భారత కమ్యూ నిస్టు పార్టీ సాయుధ రైతాంగ పోరాటాన్ని కొనసాగించాలని నిర్ణయించడం వివాదాస్పదంగా మారింది.నిజానికి పోలీస్ చర్య సర్వసమ్మతం కాకపోయినా అత్యావశ్యక చర్య అయ్యింది. రజాకార్లను అణిచివేసి నిజాం పాలనను అంతం చేసి సైనిక ప్రభుత్వాన్ని నెలకొల్పడంతో తెలంగాణ ప్రాంతంలో కొనసాగుతున్న రైతు ఉద్యమాన్ని అణిచివేయడంపై కేంద్రం దృష్టి కేంద్రీకరించింది.ఈ చర్యలో భాగంగా భారత సైన్యం కమ్యూనిస్టు దళాలను అణిచివేయడానికి సకల ప్రయత్నాలు చేసింది.

అంతిమంగా ఐదేండ్లపాటు కొనసాగిన ఈ వీరోచిత రైతాంగ పోరాటంలో వివిధ స్థాయిలకు చెందిన రైతులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు.ఈ ఉద్యమం మొట్టమొదటిసారిగా కౌలుదారు,భూమిలేని రైతు కూలీలను ఏకం చేసింది.పేద రైతులు బలం పుంజుకోగలిగారు.ముఖ్యంగా వెట్టిచాకిరికి గురవుతున్న గిరిజన రైతులు వెట్టి నుంచి విముక్తి పొందారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ప్రభావంతో సుమారు పదిలక్షల ఎకరాల భూమిని భూమిలేని నిరుపేదలకు పంచారు.తెలంగాణ రైతు ఉద్యమం కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేసింది.భూస్వామ్య వ్యవస్థ బలహీనపడి రైతాంగంలో ఐక్యత బలపడింది.రజాకార్లకు వ్యతిరేకంగా పుచ్చపల్లి సుందరయ్య,మాకినేని బసవపున్నయ్య,చండ్ర రాజేశ్వరరావు,దేవులపల్లి వెంకటేశ్వరరావు నాయకత్వంలో రైతాంగ పోరాటం తీవ్ర రూపం దాల్చింది.1947 సెప్టెంబర్ 11న నిజాంకు వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు.ఈ పోరాట కాలంలో గ్రామరక్షక దళాలు రక్షణ వ్యవస్థగా ఏర్పడ్డాయి.సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్‌లో జరుగుతున్న రైతాంగ పోరాటాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించారు.సుమారు నాలుగువేల గ్రామాలను కమ్యూనిస్టులు తమ ఆధీనంలోకి తెచ్చుకొని భూస్వాముల భూములను భూమిలేని పేదలకు రైతుకూలీలకు పంచారు.

ఎస్జీటీలపై వివక్ష ఇంకెన్నాళ్లు..?



అంకం నరేష్
6301650324

రాష్ట్రంలోని పాఠశాల విద్యావ్యవస్థలో అధిక సంఖ్యలో ఉన్న సెకండరీ గ్రేడ్ టీచర్స్‌పై అంతులేని వివక్ష కొనసాగుతున్నది. పాఠశాల విద్యా వ్యవస్థకు పునాది అయినా ప్రాథమిక పాఠశాలలను సంరక్షిస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయులకు అటు పదోన్నతుల్లో ఇటు వేతన స్థిరీ కరణలో తీవ్రఅన్యాయం జరుగుతున్నది. ఉపాధ్యాయ సంఘాలకు సభ్యత్వాలు ఇవ్వడంలో వివిధ ఉపాధ్యాయ సమస్యలపై పోరాటాలకు ముందు వరుసలో ఉండే వీరికి అటు ప్రభుత్వం ఇటు సంఘాలు పట్టించుకోకపోవడం వల్ల వారి సమస్యలు తీరక తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ప్రాథమిక పాఠశాలలో ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యా యులు ఉండాలి అనే అశాస్త్రీయమైన నిబంధన వల్ల ప్రాథమిక పాఠశాలలు నిర్వీర్యమవుతున్నాయి. రాష్ట్రంలోని సింహభాగం ప్రాథమిక పాఠశాలలో సగటున ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. విద్యార్థుల సంఖ్య తగ్గిందని ఉన్న రెండు పోస్టుల్లో ఒకటి తీసేస్తారు లేదా డిప్యూటేషన్ పంపిస్తారు. గ్రామంలోని తల్లిదండ్రులు ఒక్కరితో బడి ఎలా నడుస్తుందని వారి పిల్లలను ప్రయివేట్ బడులకు పంపిస్తున్నారు. చివరకు పిల్లల సంఖ్య జీరో అయిందని ఆ బడి మూసి వేసే పరిస్థితి వస్తున్నది.



ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు లేకపోవడం వల్ల ఎస్జీటీలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నది. మొదటగా ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న అందరు ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలి. అలాగే ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్‌ల వేతన వ్యత్యాసం తగ్గించి పీఆర్సీలో బేసిక్ జీతం పెంచాలి. పన్నెండు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న ప్రతి ఎస్జీటీ ఉపాధ్యాయుడికి స్కూల్ అసిస్టెంట్ హోదా ఇవ్వాలి. అలాగే 24 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఎస్జీటీకి జిహెచ్ఎం హోదా ఇవ్వాలి. విద్యాహక్కు చట్టం నిబంధనను సవరించి ప్రతి ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుని కేటాయించి ఎస్జీటీల పని భారాన్ని తగ్గించాలి.

రాష్ట్రంలో గత మూడేళ్లలో దాదాపుగా 1500 ప్రాథమిక పాఠశాలలను జీరో విద్యార్థుల నమోదు కారణం చేత మూసివేశారు. 317 జీవో వలన మరియు ఇటీవల జరిగిన బదిలీల వల్ల రాష్ట్రంలో 20శాతం పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మిగిలిపోయాయి. విద్యాహక్కు చట్టం నిబంధనలు సవరించి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని ఇచ్చి పని భారం తగ్గించాలని ఎస్ జి టి ఉపాధ్యాయులు వేడుకుంటున్నారు.

పదోన్నతుల్లోను అన్యాయమే

పాఠశాల విద్యా వ్యవస్థలో 65 వేల పైగా ఉన్న ఎస్జీటీలకు ఇటీవల జరిగిన పదోన్నతులలో తీవ్ర అన్యాయం జరిగినది. ఉద్యోగులకు సంబంధించి వివిధ క్యాడర్లలో రెండేళ్లకే పదోన్నతి వస్తే ఎస్జీటీ ఉపాధ్యాయులకు మాత్రం 20-25 ఏండ్లు గడిచిన పదోన్నతి అందని ద్రాక్షగా మారినది. ఉమ్మడి రాష్ట్రంలో గతంలో అదనపు విద్య అర్హతలకు అదనపు ఇంక్రిమెంట్లు ఇచ్చేవారు కానీ ఆ తర్వాత దాన్ని రద్దు చేయడం వల్ల ఉద్యోగ కాలంలో వచ్చే నాలుగు ఇంక్రిమెంట్లను ఎస్జీటీలు కోల్పోయినారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ఎస్జీటీలకు నెలకు రూ.125 అదనపు అలవెన్స్ ఇస్తున్నారు. ఇంత తక్కువ భత్యం ఇచ్చుట అత్యంత దారుణంగా అవమానించడమే అని ఎస్ జి టి లు వాపోతున్నారు. అలాగే ఇటీవల జరిగిన పండిత పీఈటీ అప్‌గ్రెడేషన్‌లో అన్ని అర్హతలు ఉన్న ఎస్జీటీలకు పదోన్నతులు దక్కకపోవడం వలన ఎస్జీటీలు తీవ్ర నిరాశలో ఉన్నారు.

ప్రతి పీఆర్సీలోనూ అంతే

రాష్ట్రంలో సింహభాగం ఉన్న ఎస్జీటీ ఉపాధ్యాయులకు ప్రతి వేతన సవరణలో తీవ్ర అన్యాయం జరుగుతున్నది. ఒకే విద్య అర్హతలు కలిగి పాఠశాల విద్యలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు ఎస్జీటీలకు వేతన వ్యత్యాసం అంతకంతకు పెరుగుతున్నది. 2010పీఆర్సీలో ఎస్జిటీలకు పే రూ.10900 ఉండగా స్కూల్ అసిస్టెంట్లకు రూ.14860 గా ఉంది. కానీ 2015 పీఆర్సీలో ఎస్జిటీలకు జీతం రూ.21230 ఉండగా స్కూల్ అసిస్టెంట్లకు రూ.28940 కి పెరిగినది. 2020 పీఆర్సీలో ఎస్జీటీల జీతం రరూ.31040 కి పెరగగా స్కూల్ అసిస్టెంట్ల జీతం రూ.42300 అయినది. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో ఇవ్వనున్న రెండో వేతన సవరణలో భాగంగా ఉపాధ్యాయ సంఘాలు ఎస్ఏ ల జీతం 77 వేలకు పైగా ప్రతిపాదించగా ఎస్జీటీల వేతనాన్ని కేవలం 62000 మాత్రమే ప్రతిపాదించాయి. ఇటు సంఘాలు అటు ప్రభుత్వం వేతన స్థిరకరణలో ఎస్జీటీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయి.

ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు లేకపోవడం వల్ల ఎస్జీటీలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నది. మొదటగా ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న అందరు ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలి. అలాగే ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్‌ల వేతన వ్యత్యాసం తగ్గించి పీఆర్సీలో బేసిక్ జీతం పెంచాలి. పన్నెండు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న ప్రతి ఎస్జీటీ ఉపాధ్యాయుడికి స్కూల్ అసిస్టెంట్ హోదా ఇవ్వాలి.

అలాగే 24 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఎస్జీటీకి జిహెచ్ఎం హోదా ఇవ్వాలి. విద్యాహక్కు చట్టం నిబంధనను సవరించి ప్రతి ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుని కేటాయించి ఎస్జీటీల పని భారాన్ని తగ్గించాలి. అలాగే ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుని నియమించాలి. ఎస్జీటీ ఉపాధ్యాయుడికి తీవ్ర ఒత్తిడిని కలిగిస్తున్న ఎఫ్ఎల్ఎన్, సిసిఈ కార్యక్రమాలను రద్దు చేయాలి. పాఠశాల విద్యలో పునాది అయిన ప్రాథమిక విద్యను సంరక్షిస్తే నేటి బాలలు రేపటి భావి భారత పౌరులుగా ఎదుగుతారు.